
ఆంధ్ర సచిత్ర వార పత్రిక




13-7-84
180 పైస


ప్రేమ్ సబ్బుతో స్నానం
రోజంతా ఉల్లాసం
మీ శరీరమునకు మృదుత్వమునిచ్చి సహజ
సౌందర్యమును పెంపొందించు సబ్బు ప్రేమ్.
దీని స్వచ్ఛమైన నురగ, పరిమళము
మీ మనసును పులకింపజేయును.
Prem
REFRESHING SOAP
PREM
గులాబి మరియు ఆకుపచ్చ
రంగులలో లభించును
జయలక్ష్మి
గుంటూరు వారి తయారీ

విజయ అండ్ కో,

మీ గృహజీవితాన్ని ఆనందమయం చేస్తుంది



విజయ అండ్ కో,

మెయిన్ రోడ్, గుంటూరు-522003 ఫోన్: 21956

విజయ అండ్ కో,

ఏలూర్ రోడ్, విజయవాడ-520 002 ఫోన్: 75153

TARA-344/84

తాజ్ మహల్

డా॥ రమేష్‌బాబుగారి "తాజ్‌మహల్ సౌందర్యం మాటున" వ్యాసంద్వారా తెలియని అనేక విషయాలు తెలుసుకున్నాం ఆలోచింపజేసే వ్యాసాన్ని అందించిన రచయితకు కృతజ్ఞతలు న్యూఢిల్లీలేఖ ద్వారా డా॥ జయదుబాషిగారు భారతీయ జనతాపార్టీ కుట్రలు గురించి చాలా చక్కగా వివరించారు అగ్నిదేవాలయం గురించి చాలా ఆసక్తిదాయక విషయాలు తెలుసుకున్నాము

యన్ మాధవరావు–మిత్రబృందం, విలస

* * *

"తాజ్‌మహల్ సౌందర్యంమాటున" అనే శీర్షిక కులాలకు, మతాలకు ప్రతీకగా ఉంది ఇలా ప్రచురించడము తగదు తాజమహల్ షాజహాన్ కట్టించాడని మన పురాతన శాస్త్రాలెన్నో చెపుతుంటాయి అందుకు నిదర్శనం ముంతాజ్ సమాధియే గుమ్మనూరు రమేష్ వ్రాసినవి తప్పు ప్రతీ ముస్లిం మసీద్‌కు నాలుగ్గ స్థంభాలు, అతిథిగృహాలు అనేకంగా ఉంటాయి పైగా మహమ్మదీయులు మన కళను, సంస్కృతిని గౌరవించేవారు వేపథ్యం ఉంటే ఉండవచ్చు కానీ అదే హిందువే కట్టిస్తే గౌరవం, నమ్మకం, గురి అని ఏదో వ్రాసారు ఒక భారతీయుడుగా ఒక క్రిస్టియన్, ముస్లిం గాని కట్టించినా మనము గౌరవించాల్సిందే ఈ విధముగా మీరు కులమత తత్వాలకు రెచ్చగొట్టే శీర్షికలు ఇకముందు ప్రచురించరాదు ఒక ఎడిటర్‌గా ప్రజల్లో నవశక్తి, మానవతా, గౌరవం, కొత్తవెలుగు యివ్వాలి అలాకాక కుల మత తత్వాలను రెచ్చగొట్టి ప్రజలలో చులకన కాకూడదు మనది పవిత్ర భారతదేశం, లౌకిక రాజ్యం కులమత తత్వాలకు తావు ఉండరాదు అది ఎవరు కట్టించినా భారతీయ కూలీల శ్రమ దానమే!

కోటేశ్వరరావు, ఖమ్మం

మనస్సులకు హత్తుకుంది

మన ఆంధ్ర సచిత్ర వారపత్రికలో కథలు చిన్నవిగాఉన్నా, వాటిలోని నీతి, పాత్రల చిత్రీకరణ, పాత్రల వైవిధ్యం మా మనస్సులకు



హత్తుకుంటుంది సీరియల్స్ బాగున్నాయి సీరియల్స్ చదువుతున్నంతసేపు కష్టంగా లేకుండా, నాజూగ్గా సాఫీగా, తేలిక పదజాలంతో చాలా బాగున్నాయి కార్టూన్స్ చాలా బాగుంటున్నాయి సైన్సు గురించి, అతీంద్రియశక్తులు గురించి పట్టాభిరామ్‌గారు బాగా తెలియచేస్తున్నారు

జి రాము, సుధ, నందిగామ

పొగమేడలు

"పొగమేడలు" కథ మా హృదయాన్ని కదిలించి వేసింది పేదవాళ్ల చదువులకు పరిస్థితులు, ఎంత ఆటంకం కలిగిస్తాయో, ఎ యం అయోధ్యారెడ్డిగారు అపూర్వంగా వ్రాసారు

గవర శంకరరావు, రాధికరాణి, భానుమతి, కిచ్చాడ

దగాకోరు పెద్దలు

దగాకోరు పెద్దలు కథ చాల బాగుంది రాజకీయంలో రహస్యము తెలియని జోగయ్య లాంటి అభాగ్యులు దగాకోరు పెద్దల నడుమ నలుగుతున్నారని విన్నాము కథ చదివితే చూసినట్లయింది

బండి సత్యనారాయణ, రావిగుంట చెరువు

ప్రతిరూపం

8–6–84 ఆంధ్ర సచిత్ర వారపత్రిక చదివాను చాలా బావుంది 50వ పేజీలో ప్రచురించబడ్డ '?' కోలపల్లి ఈశ్వరరావుగారి కవిత చాలా బావుంది ఆ కవిత నేటి పేదల దారిద్ర్యానికి ప్రతిరూపం అలాగే 'మనిషి మనసు' కథ నచ్చింది రచయితకు నా అభినందనలు ఉత్తరాల పేజీని తీసివెయ్యకండి

జైన శ్రీనివాస్, ముదిమాణిక్యం

నారాయణబాబు కథ

కీర్తిశేషుడు శ్రీరంగం నారాయణబాబ కథ "అచ్చిరాని చదువులు" (8–6–84 సంచికలో చదివాను

ఈ కథ తరువాత – అతడు మరణానికి కొద్ది వారాల ముందు "ఎర్రగళ్ళ చొక్కా" (?) అనే కథ ప్రచురించబడ్డాది దాన్ని కూడా దయచేసి పునర్ముద్రించండి

ఆనాటి మంచి రచనలు పునర్ముద్రించి మంచి సంప్రదాయాన్ని పాటిస్తున్నందుకు ఆంధ్రపత్రికకు కృతజ్ఞతలు

మానేపల్లి సత్యనారాయణ
విజయనగరం

స్వప్నభంగం

"స్వప్నభంగం" చాలాబాగుంది శ్రీనాధుడు మంగతాయారును అప్సర అనీ, నీలి కొలనులో తిరిగే రాజహంస అనీ పొగిడి, కవిత్వాన్ని తన ప్రాణప్రదంగా చూసినవాడు అదే డబ్బొచ్చిన తరువాత మంగతాయారు చివరగా కోరిన చిన్న కోరికను (అంటే తాయారు తన బిడ్డను అలంకారికంగా పొగడమన్నది) అసహ్యంతో చీదరించుకున్న తీరు డబ్బువస్తే మనుషులు ఎలా మారిపోతారనేది రచయిత ఈ సీరియల్ ద్వారా చాటిచెప్పారు

మెహరున్, శ్రీనివాస్, ఆసన్‌పురం

* * *

1–6–84 ఆంధ్ర సచిత్ర వారపత్రిక నటి అనూరాధ ముఖచిత్రంతో అందంగా ఉంది డా ముదిగొండ శివప్రసాద్‌గారి "స్వప్నభంగం" సీరియల్ అప్పుడే ముగించేస్తాం చాలా బాధగా అనిపించింది శ్రీనాధుడిని పూర్వపు శ్రీనాధుడిలా చేస్తే బాగుండేదేమో "దగాకోరు పెద్దలు" ఈనాటి సమాజానికి అద్దం పట్టేదిగా వుంది "స్వప్నభంగం"లాంటి సీరియల్స్ ఇంకా ప్రచురించాలని ఇంటిల్లపాదీ కోరుతున్నాం

యం నాగేందర్‌రెడ్డి, భీమవరము.

ఫాలాక్షుని డైరీ

1–6–84 తేదీ నర్తకి అనూరాధ ముఖచిత్రంతో వెలువడిన పత్రిక "ఫాలాక్షుని డైరీ"లో అసభ్య ప్రవర్తనకు నిరసనగా "కూర్మావతారం!" కాంగ్రెసు అభ్యర్థి వాషింగ్టన్‌లో విలేఖరుల సమావేశానికి పంది ముఖం వున్న తొడుగు వేసుకువచ్చినట్లు ప్రచురించేరు పంది ముఖం "వరాహావతారం"కు చెందునని నా అభిప్రాయం గాని కూర్మావతారమంటే తాబేలు కదా!

మరువాడ సూర్యప్రకాశం, కాశీబుగ్గ

* పొరపాటుకి చింతిస్తున్నాము — సం ★

ఆంధ్రసచిత్రవారపత్రిక
వ్యవస్థాపకులు
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938-1972)
శుక్రవారం 13-7 84
శ్రీ రక్తాక్షినామ సం ఆషాఢ బ పాడ్యమి
సంపుటము 76 · సంచిక 44
సంపాదకుడు
శివలెంక రాధాకృష్ణ

విడి ప్రతి వెల	రు	1-80
ఆరు మాసాల చందా	రు	46-80
పోస్టులో ఏడాది చందా	రు	101-40

ఆంధ్రపత్రిక కార్యాలయము,
గాంధీనగరం విజయవాడ-520 003

విషయానుక్రమణిక

ముఖచిత్రం

నటి సుమలత


(ఫొటో కాజాన్)

కథలు

సీరియల్ నవలలు ·

వ్యాసాలు, శీర్షికలు :

లోకం పోకడ-ఊమెన్





విదేశంలో దుబాషీ

మనమంతా ఒకటే!

రోమ్:

నేను పోయినసారి వెళ్ళినప్పటికీ ఇప్పటికీ యూరోపు బాగా మారిపోయింది. నిజానికి ఈ మార్పు రాజకీయాలలో వచ్చింది. అది అంత తేలికగా అర్థమయ్యే విషయంకాదు కూడా. రాజకీయ పరిణామాలు నిత్య జీవితంలోకి రావటానికి కొంతకాలం పడుతుంది. యూరోపు దక్షిణ భాగం అంతా ఇప్పుడు సోషలిస్టు ప్రభుత్వాలే ఉన్నాయి. ఒకప్పుడు ఇక్కడ నియంతలు ఉండేవారు. ఇటలీ ప్రధానమంత్రి ఒక సోషలిస్టు. రెండవ ప్రపంచ యుద్ధం అనంతరం ఇక్కడ ఒక సోషలిస్టు ప్రధానమంత్రి కావటం ఇదే మొదటిసారేమో! 40 సంవత్సరాల కింద మిత్రమండలి సేనలు రోమ్‌ని విడిపించాయి. ఈ సంఘటన యొక్క స్మృతి రోమ్ నగరవాసులను అంతగా ఉత్తేజపరిచినట్లు కనిపించదు. పోర్చుగల్‌లో నియంత సాలజార్ పోయి సోషలిస్టు సావారెస్ ప్రధానమంత్రిగా ఎన్నిక అయ్యాడు. స్పెయిన్‌లో ఫ్రాంకో నిష్క్రమణ అనంతరం గొన్ జాలెన్ అనే సోషలిస్టు ప్రధానమంత్రి అయ్యాడు. ఫ్రాన్సు అధ్యక్షుడు స్థానిక సోషలిస్టు పార్టీకి చెందినవాడే. గ్రీకులో మిలటరీ అధికారుల కూటమిపోయి ప్రజాస్వామ్యం అధికారంలోకి వచ్చింది.

యూరోపు ఉత్తర భాగంలో పరిస్థితులు వేరు. బ్రిటన్‌లో థాచర్, పశ్చిమ జర్మనీలో కోహ్‌ల్ ఉన్నారు. ప్రజాస్వామ్యం ఒక నాణెం వంటిది. దానికి ఒక వయిపు సోషలిస్టులూ, మరొక వయిపు సంప్రదాయాల మీద అభిమానం కలవారూ అనుకోవచ్చు. వీరిలో ఒకరు కాకపోతే మరొకరు అధికారంలో ఉంటూ ఉంటారు. మిట్టరాండ్ సోషలిస్టే కాని థాచర్‌ని మించి పోతూ ఉంటాడు, కొన్ని విషయాలలో అంటారు కొందరు. మిట్టరాండ్‌కి కమ్యూనిస్టులంటే ఇష్టం లేదు కాని ఆయన మంత్రివర్గంలో ఈ పార్టీకి చెందిన వ్యక్తులు ఉన్నారు.

ఈ లేఖ రాసిన కొన్ని రోజుల తరువాత లండన్‌లో కొందరు రాజకీయ నాయకులని కలుసుకుందామనుకుంటున్నాను. ఆ మహానగరంలో ఒక పాశ్చాత్యదేశాల అగ్రనాయకుల సమావేశం జరగబోతోంది. పాశ్చాత్యదేశాలు అన్నారు కాని జపాన్ ప్రధానమంత్రికూడా ఈసమావేశానికివస్తున్నారు. ఆయన దేశం ఒక క్రయిస్తవ దేశం కాదు. "అసలయిన పాశ్చాత్యుడు" కావాలనుకుంటే ముందు ఈ మతానికి చెందాలి కదా!

* * *

నేను దిగిన హోటలు సెయింట్ పీటర్స్ "బెసిలికా" నీడలో ఉందనవచ్చు. అక్కడినుంచి (క్రయిస్తవ మతాధిపతి) పోపు ఉండే చోటికి చాలా దగ్గిర. నా గదిలోనుంచి సెయింట్ పీటర్ చర్చి 'డోమ్' (గుమ్మటం అనవచ్చునా?) కనపడుతుంది. రోమ్‌లో ఉన్నప్పుడు రోమన్‌లు చేసిన పనే చెయ్యమంటారు. కాని రోమన్‌లు ఏమి చేస్తారు? అది తెలీకే నేను ఒకనాడు వేకువజామునే లేచి ఒక షయిరు వెళ్ళాను. వాటికన్ చూద్దామని నా సంకల్పం. వాటికన్ మధ్య చతురస్రాకారంలో ఉండే ఖాళీస్థలం ఉంటుంది. దానిలో ఒకడే ఒక పోలీసువాడు కనిపించాడు. "ఇంత పొద్దునే ఇతను ఏమిచేస్తున్నాడు?" అనుకున్నాడు కాబోలు నన్ను సంబోధించి మాటలాడాడు. "సెయింట్ పీటర్ వెదుకుతున్నాను, వీలయితే వాటికన్ మ్యూజియమ్ చూస్తాను" అన్నాను. సెయింట్ పీటర్స్ చాలా సందడిగా ఉంది. అంత సందడిలోనూ నాకు టూరిస్టులు ఇంకెవరూ ఇంచుమించు కనపడలేదు. ఈ చర్చి ప్రపంచంలో కెల్లా పెద్దది. ప్రధాన ద్వారంనుంచి "అల్టార్" లేదా ప్రార్థనా కేంద్రానికి 300 మెట్లు లెక్కపెట్టగలిగాను. ఈ ఆలయంలో 10,000 మంది హాజరయితేకూడా ఢిల్లీ స్టేషనులాగ రద్దీగా కనపడదు. పెద్ద చర్చిలో చిన్నవి ఎన్నో ఉంటాయి. వాటన్నిటిలోనూ ఏవో ప్రార్థనలు జరుగుతూనే ఉన్నాయి. ఎక్కువమంది అర్చకులు ముసలివాళ్ళగా కనిపించారు నాకు. ప్రార్థనలు లాటిన్ భాషలో జరుగుతున్నాయి. లాటిన్‌కీ సంస్కృతానికీ పోలికలు ఎక్కువ. కొంతసేపు పాటు ప్రార్థనలని వింటున్న నాకు ఒక హిందువుల దేవాలయంలోనే ఉన్నట్లు అనిపించింది. ఏ వారణాసిలోనో, తిరుపతిలోనో ఉన్నాననుకున్నాను. ఒక గంటసేపు "మాస్" జరిపి అర్చకులు ఒక వరుసలో బయటికి నడిచి వెళ్ళిపోయారు. వారి వెంట భక్తులు వెళ్ళారు.

ఆ ముందురోజు పోపు మేడమీద ఏర్పాటు చేసిన ఒక బాల్కనీమీదికి వచ్చి కింద నుంచుని ఉన్న జనాన్ని ఆశీర్వదించారు. నేను ఆయనని బయినాకులర్స్ ద్వారా పరిశీలించాను. పత్రికలలో పడే బొమ్మలలోకన్నా వృద్ధులుగా కనిపించారు ఆయన. అయితే, ఆయన దవడలో ఒక రకమయిన "గట్టిదనం" కనపడింది నా కంటికి! ఈయన ఒక బాక్సరా? అనుకున్నాను. తరువాత తెలుసుకున్నాను, ఆయన నిజంగానే బాక్సింగ్ లేదా ముష్టియుద్ధం చేసేవారని! ప్రస్తుతం ఆయన ఇంకొక మతాధిపతితో యుద్ధం చేస్తున్నారు. ఈ మతాధిపతి ఎవరని మీరు అడగవచ్చు. మతాధిపతి ఎవరో చెప్పటం కన్నా ఆయన మతం మార్క్స్, లెనిన్‌లు స్థాపించిన మతం అని సమాధానం చెప్పటం తేలికగా ఉంటుంది. [బెర్ట్రాండ్ రస్సెల్ ఒకసారి క్రయిస్తవ మత వ్యవస్థకీ, కమ్యూనిస్టు పార్టీ వ్యవస్థకీ ఉన్న పోలికలని గురించి చమత్కరిస్తూ "పవిత్రత్రయం" రెండింటికీ ఉన్నాయన్నారు. తండ్రీ, పవిత్రాత్మ, మానవుడూ క్రైస్తవులకి ఉన్నట్లే కమ్యూనిస్టులకి డయలెక్టికల్ మెటీరియలిజమ్, మార్క్స్, లెనిన్‌లు ఉన్నట్లు భావించవచ్చునని ఆయన చమత్కరించారు. మరికొందరేమో మాస్కోని రోమ్‌తోనూ, బెయిజింగ్‌ని బయిజెంటియమ్‌తోనూ పోల్చారు.] ఈ రెండు మతాల మధ్య యుద్ధం చివరికి ఎలాగ ముగుస్తుందోనని కుతూహలంగా ఎదురుచూసే వాళ్ళలో నేనొకడిని.

* * *


ఆ మధ్యాహ్నం నేను ఇటలీ విదేశాంగ మంత్రి కార్యాలయానికి వెళ్ళాను. ముసోలినీ కట్టిన ఒక గొప్ప భవనంలో ఉంటుంది అది. అందులో నేను దారితప్పి అరగంట ఇటూ అటూ తిరుగుతూ ఉండిపోయాను. చివరికి ఒక వృద్ధ వనితాధికారి నామీద జాలిపడి నన్ను విదేశాంగశాఖ సహాయమంత్రి వద్దకి తీసుకువెళ్ళింది. ఆయన ఇంతదాకా భారతదేశాన్ని సందర్శించలేదు. మన దేశాన్ని గురించి కూడా ఆయనకి ఎక్కువగా తెలీదు. కాని భారతదేశానికి శ్రీమతి గాంధీ ప్రధానమంత్రి అని తెలుసు, ఆమె ఆయుధాల పోటీని విమర్శిస్తూ ఒక ప్రకటన చేశారని కూడా తెలుసు. ఈ విమర్శ చాలా వరకు పాశ్చాత్య

దేశాలని ఉద్దేశించి చేసినదే ఇటలీ ఒక పాశ్చాత్య దేశం కదా? ఇదంతా ఆయన మాటలలో ప్రతిధ్వనించింది అంతకన్నా విశేషమేమీ ఈ ఇంటర్వ్యూలో నాకు కనిపించలేదు శ్రీమతి గాంధీ తటస్థ దేశాల సమావేశానికి అధ్యక్షులుగా ఉన్న సంగతి ఆయనకి అంత గొప్పగా తోచలేదను కుంటాను యూరోపులోవాళ్లు తమని గురించే తాము ఎక్కువగా ఆలోచించుకుంటున్నారు భారతదేశం పేరు వాళ్లకి అంతగా వినపడదు


రాజకీయ వర్గాలలో భారతదేశం అంటే ఔదాస్యం కనిపించవచ్చుకాని విద్యాలయాలలో, మేధావులలో ఆసక్తి గోచరిస్తుంది ఈ ఆసక్తి ఎక్కువగా సంస్కృతికి సంబంధించినదే ఇందులో ఆశ్చర్యం లేదు మొదటిలో ఇలాగే ఉంటుంది తరువాత అది ఇతర రంగాలకి విస్తరిస్తుంది ఒక విధంగా చూస్తే భారతదేశానికీ ఇటలీకి పోలికలు ఉన్నాయి ఆ మాటకి వస్తే భారత దేశానికీ యూరోపుకీ పోలికలు లేవూ? నాకు యూరోపు వెడితే సొంత దేశంలో ఉన్నట్లే ఉంటుంది ఇటలీ మరీను ఫ్రాన్సు కూడా అంతే ఆశ్చర్యం ఏమిటంటే నాకు ఫ్రాన్సు భాష అంతగా రాదు, ఇటలీ ఇంకా తక్కువ వచ్చు! ఈ రెండు సంస్కృతులూ ఒకదానిమీద ఒకటి తమ ప్రభావాలు చూపాయి ఎవరి ప్రభావం ఎవరిమీద ఎంత అన్న ప్రశ్నకి సమాధానం చెప్పటమూ కష్టమే వాళ్లు పాలించారు మనం పాలించబడ్డాము కాబట్టి పుచ్చుకున్నదంతా మనమే అనుకోవటం సరికాదు మనం "ఇండో – యూరోపు జాతి"కి చెందిన వాళ్లము చరిత్రలో మనం కొంత వేరుపడ్డాము అంతమాత్రాన మనం విడిపోలేదు యూరోపు వద్ద మనం విజ్ఞాన శాస్త్రాలు, హేతువాదమూ, తార్కిక సూక్ష్మ పద్ధతీ నేర్చుకున్నాము మన ద్వారా యూరోపువాసులు ఐహిక సుఖాలమీద మోజు మితిమీరరాదని తెలుసుకున్నారు మనం ఒకప్పుడు యూరోపు వాసుల సామ్రాజ్యాలలో భాగాలుగా ఉండేవాళ్లమే కాని ఇప్పుడు ఆ సంగతి మర్చిపోవచ్చు తూర్పు – పడమరల సంఘర్షణ చరిత్రలో ఒక భాగం అయిపోయింది దాడి చెయ్యటం, జయించటం, ఆక్రమించటంవంటి వాటిని గురించి మాత్రమే ఆలోచిస్తూ ఉండి పోకుండా సాంస్కృతిక విషయాలని గురించి అధికంగా ఆలోచించాలి శుద్ధ పాశ్చాత్యుడూ, శుద్ధ భారతీయుడూ ఎక్కడ ఉన్నారు? నేనూ ఒక ఫ్రాన్సు దేశస్థుడిలాగే, ఒక ఇంగ్లాండు దేశంవాడిలాగే పాశ్చాత్య నాగరికత ప్రభావాల మధ్య పెరిగినవాడిని అందుకనే నాకు సెయింట్ పీటర్ చర్చిలో కొత్త అనిపించలేదు! పోపుపాల్‌కి కూడా అలాగే వారణాసిలోని మహాదేవ మందిరంలో కొత్త అనిపించరాదు!

— డాక్టర్ జయ్‌దుబాషీ

వ్యక్తిగతం



వేదప్రకాష్‌ఖురానాకి ఇటీవలే మూత్ర పిండం ఆపరేషన్ చేశారు ఆయనకి కొత్త ఢిల్లీలో వంటసామాను అంగడి ఉంది శనివారం, 26 మే నాడు రాత్రి 8–40 కి అంగడి బయట నుంచుని తన సోదరితో మాటలాడుతూ ఉండగా ఒకతను అరుస్తూ పరిగెత్తడం చూసి తనూ పరిగెత్తుకు వెళ్లి అతన్ని పట్టుకున్నాడు ఆ వ్యక్తి [పేరు బాసుదేవ్] కత్తితో వేదప్రకాష్ ఖురానాని పొడవబోయాడు కత్తి దెబ్బ తగలటంతో వే ప్ర ఖురానా పట్టుతప్పింది కాని ఆయన గాయంతోనే బాసుదేవ్ వెంట పరిగెత్తాడు దారిలో ఒక చిన్న పిల్లవాడి వద్ద కర్ర ఒకటి ఉంటే దాన్ని తీసుకుని వెంటాడాడు చివరికి బాసుదేవ్ పట్టుబడ్డాడు అతను అంతక్రితమే ఒక గృహిణిని హత్య చేసి పారిపోతున్నాడుట వేదప్రకాష్ ఖురానా మధ్యవయస్కుడు ''మళ్లీ ఇలాంటి సాహసాలు నీ వయసుకి తగవు'' అని ఆయన భార్య ఆయనని మందలించిందట




పోప్ జాన్ పాల్ 28–9–1978 రాత్రి పడుకుని నిద్రలోనే చనిపోయారని అప్పటిలో వార్తలు తెలిపాయి ఆయన 33 రోజులుగా మాత్రమే కాథలిక్కుల మతగురువు పదవిలో ఉన్నారు

ఇంతకీ ఆయన మరణానికి కారణం ఏమిటి ?

''విషప్రయోగం'' అని డేవిడ్ యాల్లప్ అనే ఆయన అంటున్నారు !

''ఎవరు చేసి ఉంటారు ఈ విషప్రయోగాన్ని ?''

''ఎవరయినా కార్డినల్‌లు కావచ్చు లేదా వాటికన్‌తో సంబంధం ఉన్న ప్రముఖులు ఎవరయినా కావచ్చు'' అని యాల్లప్ అభిప్రాయం ఆయన తమ పుస్తకంలో అనుమానితుల జాబితా ఒకటి ఇచ్చారుట



13-7-1984 శుక్ర వారం మొదలు 19-7-1984 గురు వారం వరకు

మేషం గ్రహ గతిలో కొన్ని మార్పులు మీకు అనుకూలంగా వచ్చాయి కొన్ని గ్రహాలకు వక్ర నివృత్తి అయినది అందు చేత వ్యాపార వ్యవహారాలు బాగా అనుకూలంగా సాగుటకు అర్జనకు అప్పులు అందుటకు అనుకూలప్రదం స్త్రీలకు ఉద్యోగాబివృద్ధి చెప్పదగిన అంశం

వృషభం మీరు మాటల మ చితనాన ఇతరులకు ఉపకృతి చేయుట వలన పరులమన్ననలు అందుకోవటంగాక మీస్వకార్యం సానుకూలం చేసికోగలరు ఏమయినా ప్రయాణాలందు జాగురూకత అవసరం ప్రమాద సూచనగలదు వాహనం నడిపే వారు చాల జాగ్రత్తగా సంచరించాలి స్త్రీలకు సాద్యమైనంతలో ప్రయాణాలు ఆపుకోవటం మంచిది

మిదునం స్థిరాస్థి పెంపు చేసికోగలుగుతారు వ్యవసాయపు పనులు సుకరంగా నెరవేరగలవు నాలుగు విధాలా ఆదాయం అందుకోగలరు సాహితీ రంగాన మేలు చేకూరగలదు ప్రతిబ రాణించగలదు వాహనం కొనుగోలు చేయగలరు చుట్టు ప్రక్కల వారి గొడవ రాకుండా చూచుకోవాలి స్త్రీలకు ఉద్యోగమందు వృత్తియందు గృహ కార్యాచరణమందు పెంపు కనివిస్తుంది

కర్కాటకం నూతనాంశాలు గ్రహింపగలరు వాణిజ్యం పెపనందించుకోగలరు అమూల్య వస్తు నేకరణకు అవకాశం గలదు ఆదాయమున్నది కనీసం రావలసిన డబ్బు అయినా అందుతుంది అవసరాలు తీరుతాయి ప్రజారంగంలో మీకు పేరు పెంపునందునున్నదని గ్రహించగలరు స్త్రీలకు అమూల్య వస్తు నేకరణ శుబకార్యానుకూలతకు అవకాశం

సింహం నూతనాంశాలు గ్రహించి అమలునందుంచి లాబం పొందగలుగుతారు వ్యాపార విస్తరణయందు మీకు అనుకూలత చేకూరగలదు ప్రతిబ రాణించు సన్నివేశములుంటాయి చాలమందికి రాజకీయంగా మేలు చేకూరగలదు స్త్రీలకు వృత్తి ఉద్యోగాలందు పెంపు బంధు సహాయం చేకూరుటకు అనుమానం లేదు

కన్య బందు వర్గం వారి వలన మేలు చేకూరుతుంది గనులందు శ్రమించే వారికి రంగస్థల చలన చిత్రరంగానుబవం గల కార్మిక వర్గానికి రాజకీయంగా పరిభ్రమించే వారికి అనుకూలత చేకూరగల వారం సీలకు సాహితీ మార్గాన కళారంగాన సదవకాశాలు లబ్యం కాగలవని గ్రహించాలి

తుల విద్యార్జనయందు పెంపు కనివిస్తుంది చాల మందికి శ్రమానంతరం కళాశాల ప్రవేశం లబ్యం కాగలదు రాజకీయంగా తిరిగే వారికి చికాకులకు అవకాశం ఉన్నది కొందరకు విదేశప్రయాణం చెప్పదగిన అంశం స్త్రీలకు అన్ని రంగాలలో అనుకూలత శని గ్రహం మూలాన చేకూరుతుంది

వృశ్చికం మాటకు విలువ హెచ్చుతుంది బారీ వ్యాపారం బాగా కొనసాగుటలో ఆక్షేపణ లేదు మీ నీతి నిజాయితీలు సర్వే సర్వత్రా ప్రశంసింపబడుతుంది ఆదాయం సమకూడే వారం కళా రంగాన ప్రశంసలు లబించగలవు స్త్రీలకు నూతనాంశాలు గ్రహించగలరు చాల దినాలుగా అందని ద్రవ్యం అందే అవకాశమున్నది


ధనస్సు క్రయ విక్రయాలందు లాబం సాదించగలరు ఏమయినా వ్యాపార విషయంలో ఎంతో జాగరూకతి అవసరం చతుర సంబషణా విధానం మూలాన కొన్ని ముఖ్య విషయాలు సాదించుకో గలుగుతారు స్త్రీలకు సుఖశాంతులు ఆరోగ్యాబివృద్ధి కించిత్తు ఆదాయం చెప్పదగిన ముఖ్యాంశాలు

మకరం ప్రభుత్వ రంగాన్నుండి జరుగవలసిన పనులు సుకరంగా జరిగి పోతాయి చాల కాలంగా ఎదురు చూచే వాహన సౌకర్యం అమరుతందని గ్రహించాలి సాహితీ రంగాన మంచి పేరు ప్రతిష్ఠలు అమరుతాయి స్త్రీలకు నూతనోద్యోగ సంపాదనయందు నాట్య కళా ప్రదర్శన యందు రాణింపు చేకూరగలదు

కుంబం గ్రహించండి అన్ని విదాలా మేలైన వారం అన్ని రంగాల్లో మీకు పేరు ప్రతిష్ఠలు అబ్బగల అవకాశాలుండగలవు మీ సహకారం అర్థించే వారుంటారు సాయ పడండి ముందు ఉపయోగం చేకూరుతుంది అధికారుల ఆదరణ లబించగల వారం స్త్రీలకు కళా రంగాన ప్రసిద్ధి ఏర్పడుతుంది త్రాన్నురు కోరు కొంటున్నారుగా లభిస్తుంది

మీనం సుఖశాంతులుండగలవు వృత్తిలో పెంపు కనివిస్తుంది అదికార వర్గం మూలాన మేలు చేకూరగలవారం నాట్యంలోగాని సంగీతంలోగాని ప్రజ్ఞ గల వారికి సదవకాశాలు లబిస్తాయి నూతనాంశాలు గ్రహింపునకు రాగలవు స్త్రీలకు వాహన సదుపాయం విలువ గల వస్తు నేకరణకు అవకాశం ఉద్యోగ మందు ప్రగతికి అవకాశం గల వారంగా గ్రహించాలి

–విద్వాన్‌కోట సత్యరంగయ్య శాస్త్రి




మీ యింటికెవరైనా రాగానే గడపతొక్కి లోపలికి రాగానే, మీ అతిథులకి మీరు చేసే సత్కారం ఏమిటి? ఓ చిరునవ్వు ఓ కప్పు టీ—అవునా? మరి పరంపరాగతంగా వస్తూన్నదది—మీ సంప్రదాయం సంస్కృతి ఆదరణ-వీటి చక్కని పరిణామ స్వరూపం

మరి వాళ్లొచ్చేసరికల్లా మీ యింట్లో పాలు అయిపోయాయనుకోండి మీకెలాగో యిబ్బందిగా అనిపించదూ? ఇక అప్పటి కప్పుడు ఉన్న పళంగా పాలు రమ్మంటే ఎలా వస్తాయి గనక?
సాగర్ స్కిమ్ మిల్క్ పౌడర్ మరి మీ అమ్మగారి, అమ్మమ్మగారి నుంచీ తరతరాలుగా వస్తూన్న ఆ చక్కని సంప్రదాయాన్ని నిలబెడుతుందిక అది గూడా పొదుపుగా త్వరగా తేలికగా ఇక తీపి పదార్థాలూ పుడ్డింగులూ అవీ చేసుకోవడానికి యిదెంతో బాగుంటుంది

సాగర్
స్కిమ్ మిల్క్ పౌడర్

పాలలోని మంచిదనాన్నంతా యిస్తుంది, కొవ్వు పదార్థాలు లేకుండానే.



ASP/SMP/5/84

మార్కెట్ చేసేవారు
గుజరాత్ కోపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ లిమిటెడ్
పోస్ట్ బాక్స్ 10, ఆనంద్ 388 001 గుజరాత్

పాపం ఆంజనేయులు



తోలేటి జగన్మోహనరావు

ఏ రామాంజనేయ యుద్ధం నాటకవేనా వేస్తే మేకప్పు లేకుండా ఆంజనేయుని పోర్షనుకి స్టేజిమీదకు ఎక్కించెయ్యొచ్చు పెళ్ళికొడుకుని ఉద్యోగంకూడా అంతంత మాత్రమే నెలకు నాలుగయిదు వందలు వస్తుంది ఆస్థిపాస్తులూ లేవు ఏ విధంగా చూసినా గొప్ప సంబంధం కాదుకాని పాతికవేలు ఎలా అడుగుతున్నారో చలపతికి అర్ధంకావడం లేదు

వాళ్ళు అడిగితే అడిగారు, వాళ్ళడిగిన వెంటనే, ఆ కుటుంబ వ్యవహారాలన్నీ చూసిన తర్వాత బుచ్చిరాజు ఎందుకు లేచిపోవడంలేదో అసలు అర్థంకాలేదు

''విజయనగరం నుంచి ముప్పయివేలిస్తానని వచ్చారబ్బాయ్ కాని మాకాసైదు చేసుకునే ఉద్దేశంలేదు మనవాళ్ళు, మాతో కలిసి పోయేవాళ్ళు కావాలనుకుంటున్నాం, కొంచెం తక్కువైనా,'' అంది పెళ్ళికొడుకు తల్లి

''బాగా చెప్పారు అత్తయ్యగారూ! వెధవ డబ్బు ఇవాళ సంపాదిస్తాం, రేపు తగలబెడతాం! డబ్బు ముఖ్యమా ఏమిటి? సంప్రదాయాలు చూడాలి మంచిచెడ్డలు అన్నీ చూసుకోవాలి మా అమ్మాయి సుఖపడాలి మా సంబంధం చేసుకున్నందుకు మీరు సంతోషంగా ఉండాలి ''

పాతికవేలకి ఒప్పేసుకున్నట్టనుకుని పెళ్ళి కొడుకు అక్కగారు, పెద్ద ఆడపడుచు, రుసరుస లాడింది

''మొన్న ప్రకాశంగారి తమ్ముడికిచ్చారు పాతికవేలు మనవాడి కాలిగోటికి కూడా పోలడు పైగా కొత్త సైకిలు, వాచీకూడా ఇచ్చారు మొదటి పండక్కి తీసుకెళ్ళి,'' అంది

''దానికేముందమ్మా! సైకిలూ, వాచీ, అచ్చట ముచ్చట మేం తీర్చమా! నాకున్నది ఒకే ఒక చెల్లెలు అది సంతోషంగా ఉండడమే కావాలి,'' అన్నాడు బుచ్చిరాజు

'ఏం తీరుస్తావు నీ బొంద,' అని మనసులో అనుకుని, ''ఒరే బుచ్చీ! ఒకసారిలా వస్తావా'' అని స్నేహితుణ్ణి చెయ్యి పట్టుకుని లేపి బయటికి ఈడ్చుకెళ్ళాడు చలపతి

చలపతి కంగారు చూసి నవ్వొచ్చింది బుచ్చికి

''కంగారు పడకు గురూ ''

''ఏం కంగారు పడకు ? నువ్వు వాగుతున్న దేవిటో నీకు తెలుస్తోందా ? పాతికవేలు, సైకిలూ, వాచీ, గాడిదగుడ్డూ—ఎలా ఇస్తావు?''

''ఎవరిస్తారు ?''

''నువ్వంటున్నావుకదా.''

''అంటున్నానుకాని ఇవ్వను అసలు చస్తే ఇలాంటి కోతి సంబంధం చెయ్యను ''

''మరి ?'' చలపతి తెల్లబోయాడు చేసుకోనిదానికి ఈ బేరసారాలెందుకో చలపతికి అర్థం కాలేదు

''ఎందుకంటే వాళ్ళకొక గుణపాఠం నేర్పాలి ''

''ఎలా ?''

''ఎలాగంటే ''

చలపతి చెవిలో రహస్యంగా తన ప్లాను వివరించి చెప్పాడు బుచ్చిరాజు అంతా విని ''హారి పిడుగా! నీ బుర్రలో ఎన్ని ఆలోచనలురా! హడలి చచ్చాను,'' అని నవ్వాడు చలపతి బుచ్చి భుజంమీద ఓ చరుపు చరిచి

రహస్య సమాలోచనల తర్వాత నవ్వుతూ తిరిగి హాలులోకి వస్తున్న బుచ్చిరాజుని, చలపతిని చూసి పెళ్ళికొడుకు ఆంజనేయులు ఇంకొంచెం పైకెగిరాడు తోకఝాడించి

''నాకు వెధవ సైకిలు అక్కర్లేదు స్కూటరు కావాలి ''

''దానికేముందబ్బాయ్! నా స్కూటరు తీసుకో నేనెలాగూ దాన్ని నడపలేకపోతున్నాను''

''మావాడికి డొక్కు స్కూటరేం అక్కర్లేదు'' అంది రెండో ఆడపడుచు

''పోనీరా బుచ్చి కొత్త స్కూటరే కొను తప్పుతుందా బావగారు అడిగినప్పుడు'' అన్నాడు చలపతి బుచ్చికేసి తిరిగి

ఆ వరస కలిపేటప్పటికి సంబంధం నిశ్చయమైనట్టే అనిపించింది అందరికీ

''మావయ్యగారు ఏవీ మాట్లాడటంలేదు,'' అన్నాడు బుచ్చి పడక కుర్చీలో కూర్చుని సంభాషణ వింటున్న మావయ్యగారికేసి తిరిగి

మావయ్యగారికి అత్తయ్యగార్ని చేసుకున్నప్పట్నుంచీ వినే అలవాటేకాని మాట్లాడే అలవాటు తప్పిపోయింది

అంచేత ఇబ్బందిగా కుర్చీలో కదిలి, ''నాదేవుందీ ? అంతా ఆవిడిష్టం,'' అన్నారు.

''పెళ్ళి ఘనంగా జరిపించాలి ఏదో దరిద్రుల పెళ్ళి చేసినట్టు టుప్పటువ్వమనిపిస్తే కుదరదు ఆరుగురు ఆడబడుచులకి స్టీలు బిందెలు, లాంఛనాలూ ఇవ్వాలి,'' అంటూ అత్తగారు లిష్టు చదివింది

''అత్తయ్యగారూ! నాకున్నది ఒకే ఒక చెల్లెలు ఈ సంబంధం నాకు నచ్చింది నాకు నచ్చితే నా చెల్లెకి నచ్చినట్లే అది నా మాట కాదనదు నిజం చెప్పాలంటే అది ఈనాటి పిల్ల కాదు ''

''మా వాడూ అంతే ''

''చూస్తేనే తెలుస్తోంది అత్తయ్యగారూ! నేనదేవిటంటే ''

''ఒరే బుచ్చీ, ఆ పొలం సంగతి కూడా తేల్చేసై ''

''ఓర్నీ చూశావా, మర్చేపోయాను మరో మాట అత్తయ్యగారూ నాన్న పోయేముందు దానిపేర రెండెకరాలు రాశాడు ఇప్పుడు ఎకరం ఎంతలేదన్నా ఇరవైవరకు ఉండొచ్చు పొలం అమ్మి డబ్బు ఇవ్వమంటారా ? లేక పొలం అలా దానిపేరనే ఉంచమంటారా ? మీరెలా చెబితే అలాగే చేస్తాను,'' అన్నాడు బుచ్చి వినయంగా చేతులు కట్టుకుని

''డబ్బు, డబ్బు, డబ్బు,'' అంది అత్తయ్యగారు గాలిలో తేలిపోకుండా అతికష్టం మీద కాళ్ళు నేలకి తొక్కి ఉంచి

''అయితే అమ్మాయిని చూసుకోడానికి వచ్చేవారం రండి చూడడం అనేది లాంఛనమే అనుకోండి,'' అని చెప్పి అందరికీ వినయంగా నమస్కరించి, బావగారికి షేక్‌హాండిచ్చి బయటకు నడిచాడు బుచ్చి

నవ్వు ఆపుకుంటూ తలవంచుకుని బుచ్చి వెనకాలే నడిచాడు చలపతి

గుమ్మందాకా మాత్రమే వచ్చి వెనక్కి వెళ్ళిపోయారు మగపెళ్ళివారు

నాలుగైదు రోజుల తర్వాత ఓ సుదినాన ఆంజనేయులు అండ్ కంపెనీ పెళ్ళికూతుర్ని చూసుకోడానికి విచ్చేశారు బుచ్చిరాజు, చలపతి ఎదురువెళ్ళి సగౌరవంగా మందనంతా లోనికి తీసుకువచ్చారు

పెళ్ళికొడుకు స్టైలుగా కుర్చీలో కాలుమీద కాలు వేసుకు కూర్చున్నాడు, మూతి బిగించి కిటికీలోంచి జామచెట్టు కొమ్మలు చూస్తూ

కాఫీలు అయిన తర్వాత పెళ్ళికూతురుని తీసుకు వచ్చి కూర్చోబెట్టారు

బుచ్చిరాజు చెల్లెలు గొప్ప అందకత్తె వంచిన తల ఎత్తకుండా ఓరకంట చూసేసరికి ఆంజనేయులు జామచెట్టు మీదకు ఒక్క ఎగురు

ఎగిరి కొమ్మ మీంచి కొమ్మకు దూకుతూ కిచకిచ లాడబోతుండగా, కళ్ళతోనే కుర్చీలోకి దింపేసింది తల్లి అంజనీదేవి

తర్వాత చదువు సంధ్యలూ, వివరాలన్నీ అడిగారు అత్తగారూ, ఆడపడుచులు వాళ్ళకు సంగీతం రాకపోయినా ఓ పాట పాడించి పెళ్ళి కూతురి సంగీత పరిజ్ఞానాన్ని అంచనా వేశారు

అంతా అయిన తర్వాత, ''మేం వెళ్ళి ఉత్తరం రాస్తాం'' అంది అత్తగారు

''ఉత్తరం రాయడానికేముంది అత్తయ్యగారూ! అన్ని విషయాలూ ముందే నిక్కచ్చిగా మాట్లాడుకున్నాం గదా! అమ్మాయి నచ్చిందో లేదో ఓ మాట చెబితే మా ఏర్పాట్లు మేం మొదలు పెడతాం'' అన్నాడు బుచ్చిరాజు

''ఎంతైనా ఒకే ఒక చెల్లెలు గదా,'' అన్నాడు చలపతి

''కొంచెం టైముంటే కాని ఘనంగా చెయ్యడానికి వీలుండదు అత్తయ్యగారూ''

అత్తగారు బుచ్చిరాజుకేసి ఒకసారి చూసి, కొంచెం ఆలోచించి, కూతుళ్ళకేసి తిరిగి, వారితో కళ్ళతోనే సంప్రదించి, ''ఏరా నీకు నచ్చినట్టేనా,'' అని కొడుకు నడిగింది

''ఏదో ఫ ర వా లే దు లే'' అన్నాడు ఆంజనేయులు

''అయితే అంతా నిశ్చయమైనట్లేనా'' బుచ్చిరాజు చేతులు నలుపుకుంటూ అడిగాడు

''ఃశ్చయమైనట్లే ఉంది'' అంది అత్తగారు అస్పష్టంగా ఇంకా బెట్టు చేస్తూ

''ఒరే బుచ్చి, అమ్మ నగల సంగతి చెప్పవేంరా ?''

''ఆర్నీ మాశావా! అదీ మర్చేపోయాను''

''నీకంతా మతిమరుపురా! రేపు పెళ్ళినాటికి హఠాత్తుగా వాళ్ళు మార్పించమంటే ఒక రోజులో అవుతుందా ?''

అత్తగారికి బుచ్చిరాజు, చలపతి మాట్లాడుకునే దేవిటో సరిగా అర్థంకాక, కళ్ళజోడు సర్దుకుని నోరు సగం తెరిచి, ఎవరు మాట్లాడితే వాళ్ళకేసి తలతిప్పి చూస్తూ వింటోంది ఆవిడకి నగలు అనే మాట ఒక్కటే అర్థమయి అదే చెవిలో గింగురుమంటోంది

''ఏం లేదు అత్తయ్యగారూ! అమ్మ నగలు పాతిక కాసులున్నాయి అమ్మవి పాతకాలం నగలు కదా! ఫాషనుగా ఉండవు మీరు అనుమతిస్తే తిరిగి చేయిస్తాను అమ్మ నగలన్నీ దానివే కదా,'' అన్నాడు బుచ్చిరాజు

''ఎంతైనా ఒక్కతే చెల్లెలు కదా,'' వంతపాడేడు చలపతి

''కాదుమరీ'' అంది అత్తయ్యగారు ఆవిడ కూడా ఇంక బెట్టు చూపించలేకపోయింది

''ఈ కాలంలో ఇలాంటి అన్నగారినెక్కడా చూడలేదు,'' అని బుచ్చిరాజుకి ఓ సర్టిఫికేట్



ధర్మపథం

-బులుసు వెంకటరమణయ్య

పవిత్రస్థలాలు—



మన దేశంలో అనేకమైన పవిత్ర స్థలాలు— నదులు, క్షేత్రాలు, మొదలైనవి ఉన్నవి ఆ ప్రదేశాలు దర్శించినా, నదులలో స్నానాలు చేసినా పాపాలు నశిస్తాయని, పుణ్యం లభిస్తుందనీ మనవారి దృఢ విశ్వాసం ఎన్ని శ్రమలకోర్చి అయినా అక్కడికి వెళ్ళి, అచటి విధులు నిర్వర్తించుకుని కృతార్థులవుతారు ఈ విధంగానే భగవదవతారమూర్తులయిన శ్రీరాముడు, శ్రీకృష్ణుడు మున్నగువారు అవతరించిన స్థలాలు, వారు సంచరించిన ప్రదేశాలు పరమ పవిత్రాలుగా భావింపబడు తున్నాయి పురాణేతిహాసాలనుబట్టి దేశంలోని కొన్ని ప్రదేశాలు మాత్రమే వారికి సంబంధించి వున్నా పెక్కు ఇతర ప్రదేశాలతోకూడా వారికి సంబంధం కల్పించబడి, ఏవో స్థల పురాణాలు తయారయి, ఆయా స్థలాలకు ప్రాముఖ్యం చేకూర్చడం జరుగుతున్నది

శ్రీరాముడు వనవాసం కోసం అయోధ్యను విడిచి, గంగానదిని దాటి, చిత్రకూటంలో కొన్ని దినాలు ఉన్నాడు గదా' ఆ ప్రాంతాలు ఇప్పటి ఉత్తర ప్రదేశ్ కు చెందినవి ఆ తర్వాత అతడు దండకారణ్యం ప్రవేశించి పంచవటీ ప్రాంతంలో పర్ణశాలను నిర్మించుకుని,అక్కడనే నివసించాడు శూర్పణఖ ముక్కు చెవులు కోసిన స్థలమే అది! అది యిప్పుడు నాసికగా ప్రసిద్ధమయింది దండ కారణ్యం మధ్య ప్రదేశపు దక్షిణ ప్రాంతం నుండి మహారాష్ట్రంలో చాలా వరకూ వ్యాపించి ఉన్నది నిజమైన పర్ణశాల పంచవటీ ప్రాంతందే! ఇతర ప్రదేశాలలో ఉన్న పర్ణశాలలు మొదలైనవి, తమ పవిత్రత కోసం, రామునితో సంబంధం కల్పించుకున్నవే! ఈ విధంగానే భారత, భాగవతాలలో చెప్పబడిన ప్రదేశాలకు కొన్నిటికి దక్షిణదేశంలోని కొన్ని ప్రదేశాలతో సంబంధం కల్పించబడి ఉన్నది పాండవులు దక్షిణ ప్రాంతానికి వచ్చినట్లులేదు

ఇప్పటివారిలో కొందరు పై విషయా లనుబట్టి ఆయా ప్రాంతాల ఎట్ల నిరసన భావం చూపుతూ, అధిక్షేపించడం కానవస్తున్నది ఆయా ప్రాంతీయులు తమ తమ ప్రదేశాల ఆధిక్యాన్ని చూపడం కోసం స్థల పురాణాలను కల్పించి ఉండాలని గ్రహించాలేకాని, వాటిని నిరసించకూడదు సద్భావం కలవారికి ఆయా ప్రాంతాలు పవిత్రంగానే తోస్తాయి ★

మనస్ఫూర్తిగా ఇచ్చేసింది, నగల విషయం మాట్లాడి

"మళ్ళీ వారం తాంబూలాలు పుచ్చు కుందామా ?" అన్నాడు బుచ్చిరాజు చేతులు కట్టుకుని

"శుభస్య శీఘ్రం," అంది అత్తగారు

"మరో మాట అత్తయ్యగారూ "

ఇంకేమైనా బుచ్చిరాజు మర్చిపోయాడేమో నని ఆశగా కళ్ళజోడు సర్దుకుని చూసింది అత్తయ్యగారు

"నాకు కొంచెం జాతకాల పిచ్చి అబ్బాయి జాతకం ఒకసారి చూడాలనుంది అంతా నిశ్చయమైనట్లే కాని అదో ఫార్మాలిటీ" అన్నాడు బుచ్చిరాజు

"ఒరే బుచ్చీ, నీకేమైనా పిచ్చా ? ఈ కాలంలో కూడా ఈ జాతకాలూ గాడిదగుడ్డూ ఏవిటి ?" అని చలపతి బుచ్చిరాజుని మందలించ బోతుంటే అత్తగారు అడ్డుపడింది,

"అదేవిటబ్బాయ్! అతని సంతృప్తి అతనిది దానికేవుంది ? వెళ్ళగానే అబ్బాయి జాతకం పంపిస్తాను మరి ఆలస్యం చేసుకో వద్దు," అని దారితీసింది అత్తయ్యగారు

నాలుగు రోజుల్లో ప్రత్యేకంగా తయారు

పాపం ఆంజనేయులు

చేయించబడిన పెళ్ళికొడుకు మహారాజయోగ జాతకం బుచ్చిరాజుకు అందింది వెంటనే బుచ్చిరాజు అత్తయ్యగారికి జవాబు వ్రాసి, పోస్టుచేసి చలపతితో అన్నాడు నవ్వుతూ—

"ఒరే చలపతీ, మనమ్మాయిని ఎవరైనా కళ్ళకద్దుకు చేసుకుంటారు కాని మనం వాళ్ళకు బాగా ఎక్కించి వదిలాం కనుక వాళ్ళు ఆ రేటుకి దిగిరారు ఆ కోతిగాడికి అసలు పెళ్ళవు తుందా అని నా అనుమానం "

రెండురోజుల తర్వాత ఆ ఉత్తరం అందుకున్న అత్తయ్యగారు ఆత్రతగా కవరు చింపి చదివింది

పెద్దలందరికీ అనేక వందనాలు చేసి బుచ్చిరాజు వ్రాసేదేమిటంటే—

"మీతో సంబంధం కలుపుకుంటున్నందుకు అతులితానంద మనస్కులమవుతున్న మామీద అబ్బాయి జాతకం పిడుగులా పడింది అమ్మాయి జాతకం, అబ్బాయి జాతకం పరిశీలించిన సిద్ధాంతి గారు ఇద్దరి జాతకాలూ కలవటం లేదనీ, ఈ పెళ్ళి జరిగితే ఇరువురు సుఖంగా నూరేళ్ళు జీవించరనీ అభిప్రాయ పడ్డారు కనుక అన్ని విధాల అనుకూలమైన మీ సంబంధం విడిచి పెడుతున్నందుకు విచారిస్తున్నాం "

"ఎవడా సిద్ధాంతి? వాణ్ణి తగలెట్టా," అని బాంబులాపేలి గుండెలమీద చెయ్యివేసుకుని కుర్చీలో కూలిపోయారు అత్తయ్యగారు

పాతికవేల కట్నం, పాతిక కాసుల బంగారం, రెండెకరాల పొలం, స్కూటరు, అందినట్లే అంది, ఊరించి ఊరించి మాయమైపోయి నందుకు ఆ ఇంట్లో ఎవరూ తిండితినలేదు ఓ వారం రోజులు


తర్వాత ఆరునెలల్లోనే బుచ్చిరాజు చెల్లెలికి పెళ్ళి అయిపోయింది కాని అయిదేళ్లయినా ఆంజనేయులికి పెళ్ళి ఇంతవరకూ కాలేదు

ఏదైనా సంబంధం వస్తే వాళ్ళు అనే మొదటి మాటేమిటంటే—

"భీమవరం నుంచి బుచ్చిరాజు వాళ్ళూ పాతికవేలూ, రెండెకరాలూ, పాతికకాసుల బంగారం, స్కూటరు ఇస్తామని వచ్చారు కారణాంతరాల వల్ల ఆ పెళ్ళి జరగలేదనుకోండి మీరెంతిస్తారు ?" అని

వచ్చిన వాళ్ళు నవ్వుకుని తిరిగి వెళ్ళిపోతారు

పాపం! ఇంక ఆంజనేయులికి పెళ్ళవు తుందన్న ఆశ కూడాలేదు ★


బ్రూక్ బాండ్ సూపర్ డస్ట్
"మీ అభిమాన సినీ తారలను గుర్తించండి"
పోటీలో పాల్గొనండి
రూ.2 లక్షలు
కన్నా ఎక్కువ,
బహుమతుల
రూపంలో గెలవండి
మొదటి
బహుమతి
రూ 25 000 విలువ చేసే
బంగారు నెక్లెస్ లేదా
నగదు
840
వారపు బహుమతులు
ప్రతి వారం మాకు అందిన
మొదటి 105 చెల్లెడు
ప్రవేశములకు
100 రూపాయల చెక్కు
10
రెండవ బహుమతులు
రూ 8 200 విలువ చేసే
KSL BSA GT 50
మోటార్-సైకిల్ లేదా
రూ 3 000 నగదు
20
మూడవ బహుమతులు
రూ 865 విలువ చేసే
ప్రెస్టీజ్ ఎలెక్ట్రోమాటిక్
ప్రెషర్-కుకర్ లేదా
రూ 500 నగదు
మీకు దగ్గరనున్న డీలర్ వద్ద నుండి మీ
ప్రవేశ పత్రములను తీసుకోండి
త్వరపడండి!
పోటీ ముగింపు తేదీ :
జూలై 31,1984
బ్రూక్ బాండ్
సూపర్ డస్ట్
భారత దేశంలో అత్యధికంగా అమ్మబడు
చున్న ప్యాకెట్ టీ
Brooke Bond
Super
Dust
Tea
BBI 5493 1

సీరియల్

జీవనస్వరాలలో త్రయస్వరవళి

జి.హేమంత

"రతీ! నీ లెటర్ అందింది నువ్వు వ్రాసిన సమాచారం చూసి ఆశ్చర్యపోయాను నందిని యిలా అవుతుందని ఏనాడు అనుకో లేదు ఇది మీకెంత షాకో నాకు తెలుసు కానీ రతీ — ఈ రోజుల్లో అదేం పెద్ద తప్పుకాదు కాస్త డబ్బు, ఇన్‌ఫ్లూయిన్స్ ఉన్న పెద్దవాళ్ళే తమ పిల్లల్ని ప్రవేశపెడుతున్నారు మనం ఒకందుకు సంతోషించాలి, నందిని ఆ ఫీల్డ్‌లో నిలదొక్కుకున్నందుకు ఈ విషయం కాంత్‌కి తెలుసా? అసలు ఈ మధ్య వచ్చాడా? తన విషయం ఏమీ వ్రాయ లేదేం? అత్తయ్య, మామయ్య ఎలా ఉన్నారు? పోనీ యిలా మామూలుగానన్నా సాగిపోతే అంతే చాలు యింకే వర్రీల్లేకుండా! యింక నీ ఉద్యోగ ప్రయత్నం గూర్చి వ్రాసావు అవన్నీ మామూలే! అంతలోనే అప్‌సెట్ అయిపోతే ఎలా? నెమ్మదిగా దొరుకుతుందిలే! మా రిజల్ట్స్ వస్తేగాని నేనేం చెయ్యడానికీ అవదు విసుగ్గా ఉంది మా నాన్న ఏవో ప్రయత్నాలు చేస్తున్నారు, అన్నట్లు ఈ మధ్య మా వినతకో సంబంధం వచ్చింది షరా మామూలే! వాళ్ల చెల్లిని నేను చేసుకొంటే మా చెల్లిని అతడు చేసుకొంటాడట ఫ్రీగా! అతనో క్లర్క్ ఏదో కంపెనీలో వాళ్ల అయిడియా ఎట్లా ఉందో చూసావా? ఒక యింజినీర్‌ని తక్కువ రేటుకి అంటే — ఏం'పే' చెయ్యకుండా వాళ్లమ్మాయికి కొనేద్దామని మా అమ్మ తెలివైందికదా! "అదెలా కుదురుతుంది? మావాడు యింజినీరు మీరెంత తీసుకొంటే అంత తీసుకొని, మావాడికెంత యివ్వాలో — అంత యివ్వండి" అనేసింది దాంతో అది ఫెయిల్ అయిపోయింది ఈ విషయంలో చివరివరకు ప్రేక్షకుడిలా ఉండి పోయాను నా ప్రమేయం లేకుండానే తప్పిపోయింది యిదే విశేషం రతీ! యిక మన విషయ నికొద్దామా!

రతీ డియర్! టైమ్ విలువ తెలీకుండా నిర్లక్ష్యంగా, నిస్తేజంగా గడచిపోతున్న — ఈ కాలం నీ ప్రక్కనుంటే ఎంత సజీవంగా ఉంటుంది ఖాళీగాఉన్న ఈ సమయం నీ ఎడబాటుని మరింత ద్విగుణీకృతం చేస్తుంటే ఎలా భరించడం నీ కన్నులు చెప్పే కమ్మని కబుర్లులేని ఈ కాలం నా హృదయాన్ని స్తబ్దుగా చేస్తుంటే ఏ ఆలోచనలు రావడం లేదు రాణీ! రతీ నిన్ను చూడాలనే తపన అణువణువును వేగిర పెడుతుంటే స్వతంత్రించి రాలేని అసమర్థత నన్నీవిధంగా శిక్షిస్తోంది ఏమని వ్రాయను? ఎన్నని వ్రాయను? నా భావనకు భాష్యం చెప్పేంత భాష్యకారుణ్ణి కాను నీ ఊహలే ఊపిరిగా— నిను కలుసుకోబోయే ఆ క్షణం నీ కళ్లల్లో వెలిగే మతాబుల వెలుగులో పునీతుణ్ణి కావాలని అనుక్షణం వేగిపోతున్న

నీ

రాజా"

సుదీర్ఘమైన ఆ ఉత్తరం ఆరతికి వర్తమానం నుండి ఆశల పల్లకిపై భవిష్యత్తులోకి కొనిపోయింది 'ఓదార్పులు, సమస్యలు, వీటినుండి తమను రక్షించేది ఈ అనురాగ స్రవంతి ఒక్కటే!' అనుకొంది వీటి తరువాత చదువుకొంటే చివరిపేరా పదేపదే చదువు కొంది పెదవులపై విచ్చుకొన్న దరహాసరేఖలు, అరమోడ్పు కనులలో నుండి జాలువారుతున్న మాధురీఝరీ అక్కడలేని అతని ఉనికిని తెలుపక తెలుపుతున్నాయి ఆమె దృష్టిలో అతనెక్కడో లేడు ఎదురుగా కళ్ళల్లో, గుండెల్లో అంతటానిండి ఉన్నాడు అందుకే ఆ భావన తల్లి పిలుపుతో ఈ లోకంలో కొచ్చిన ఆరతి ఉత్తరాన్ని తనివిదీర హత్తుకొని తలగడ క్రింద దాచి నెమ్మదిగా నడచింది వంటింటివైపు

*　　　*　　　*

ఉదయార్కుని అరుణిమ తూరుపుదిక్కు నుండి అందుకొంటూ అంబరాన్ని కెంజాయగా చేస్తుంది

చెంప క్రింద చేయి చేర్చి ముడుచుకొన్ని పడుకొన్న ఆరతి చెంపను ముద్దాడుతున్న సూర్యకిరణాలు ప్రతిఫలిస్తున్నాయి కలల బరువుతో మూసుకుపోతున్న కనురెప్పల్ని టపటపలాడించి కళ్లు నులుముకొంటూ బద్ధకంగా లేచి కూర్చుంది ఆరతి ప్రక్క పోర్షన్ నుండి సుప్రభాతం వినిపిస్తోంది దానితోపాటు రాధమ్మగారి గొంతు కూడా మారుమోగి పోతోంది పిల్లలపై కేకలతో నవ్వుకొంటూ మంచం దిగింది ఆరతి

"రాధగారు అంతే ఎందుకు అరుస్తారో ఆవిడకీ తెలీదు చిత్రమైన మనిషి కొంచెం కూడా హెల్పింగ్ నేచర్ లేదు 'ఏం హెల్ప్ చేస్తే ఎక్కడ చుట్టుకొంటుందో!' నన్న భావం స్పష్టం చేస్తుంది ఎపుడూ అందుకే ఏ సహాయం కావాలన్నా ఎక్కడో ఉన్న లలిత దగ్గరకు వెళ్లవలసి వస్తోంది ఈ రోజు రమ్మన్నారు లలిత నాన్నగారు త్వరగా వెళ్లాలి ఏమవుతుందో ఎంత చిన్నదైనాసరే, ఒక ఆధారం దొరికితే చాలనిపిస్తోంది ఈ రకంగానన్నా ఆ భగవంతుడు సహాయం చేస్తే బాగుండును" ఆలోచనలతోనే దంతధావనం ముగించి తల్లి యిచ్చిన కాఫీ అందుకొంది ఆరతి

"అమ్మా! లలిత నాన్నగారు యివాళ ఎవరిదగ్గరకో తీసుకువెళ్తా నన్నారు త్వరగా వెళ్లి వచ్చేస్తాను"

"ఆర్తీ అలా అన్నయ్య గురించి వాకబు చేస్తావా! వాడెక్క డుంటున్నాడో తెలుసేమోకదూ! ఒక్కసారి రమ్మని చెప్పవూ" ఆ పిలుపులోనే ఆర్తినంతా మూటగట్టి పసిదానిలా 'ఒక్కసారి' అని బ్రతి

జరిగిన కథ — 5 : నందిని, ఆరతి, చంద్రకాంత్ భైరవి, మాధవరావు దంపతుల సంతానం ఆరతి, రాజాల స్నేహం చూస్తే నందినికి అసూయ మేనల్లుడు మోహన్‌కు స్నేహితుడు రాజాతో తమ బాధలని చెప్పుకొంటుంది భైరవి రాజాకు గతం గుర్తుకు వస్తుంది రెండు చేతులా సంపాదిస్తున్న మాధవరావుగారికి ఏక్సిడెంట్‌లో మతి చలిస్తుంది ఆ ఎరిస్థితులలో ఆరతికి ఆమె తల్లికి రాజా సహాయంగా ఉండడం కొండంత ధైర్యాన్ని ఇస్తుంది రాజా, ఆరతి ప్రేమించుకుంటారు రాజా ఆమె కోసం జీవితాంతం వేచివుంటానని మాటిస్తాడు చంద్రకాంత్ ఆరతితో గొడవపడి ఇల్లు విడిచి వెళ్లిపోతాడు దారి తప్పిన చంద్రకాంత్, నందిని ప్రవర్తనలకు కలత చెందుతుంది భైరవి తన ప్రేమికుడు రాజేష్‌తో నందిని వెళ్లిపోతుంది చంద్రకాంత్ ఆచూకీ తెలుసుకొని కలుసు కొన్న రాజాని అవమానించి, ఇక ఆ ఇంటికి తనకు సంబంధంలేదని చెపుతాడు కాలేజీలో తనవారిని గురించి చులకనగా మాట్లాడినవారి నోరు మూసేలా సమాధానం చెపుతుంది ఆరతి తనకి జాబ్ రాగానే తన వారికి తను చేయవలసిన సహాయం చేసి ఆరతిని వివాహం చేసుకొంటానని ధైర్యం చెప్పి వెళ్లిపోతాడు రాజా నందిని 'రాగిణి' పేరుతో సినిమాల్లో చేరుతుంది

మాలుతున్న తల్లిని చూస్తుంటే గుండె గొంతులో కొచ్చినట్లయింది.

"అలాగేమ్మా! దానికింతగా చెప్పాలా! నేనే వెళ్తాను. దగ్గరుండి తీసుకొస్తాను. సరేనా?" అనేసి తన కంటనీరు కనబడకుండా బాత్‌రూమ్‌కి వెళ్లిపోయింది.

'చీరలన్ని చిరిగిపోయాయి. ప్చ్. ఏదీ ఈ మధ్య కొంటే కదా! ఎన్ని బట్టలుండేవి ... యింకా నందిని వదిలేసిన చీరలు ఉండబట్టి యిన్నాళ్లు నెగ్గుకు రాగలిగాను. కొనుక్కోవాలి ..." అనుకొంటూ ఉన్నవాటిల్లో కాస్త శుభ్రంగా ఉన్న ఆరుద్రపురుగు రంగు వెంకటగిరి ప్రింట్ చీర తీసి అదే బ్లౌజ్ వేసుకొంది.'

"ఈ రంగు నందిని తెల్లని ఒంటిమీద బాగా నప్పేది" బొట్టు దిద్దుకొంటూ అనుకొని నిట్టూర్చింది.

"అమ్మా వెళ్లొస్తాను" అని చెప్తున్న కూతుర్ని కళ్లనిండా చూసింది భైరవి.

చామనఛాయగ ఉన్న ఆరతికా రంగు పవిత్రతని, హుందాతనాన్ని తెచ్చిపెట్టింది. పొడవైన బారెడు జడతో కదిలివెళ్తున్న కనకదుర్గలా అనిపించింది ఒక్కసారి నిశ్శబ్దత్వ ఆవరించినట్లయి అట్లాగే కూర్చుండి పోయింది భైరవి.

* * *

"లలితా! లలితా ..." ఆరతి గొంతువిని ...

"రామ్మా ... రా ... నీ కోసమే చూస్తున్నాను!" అంటూ లలిత నాన్నగారు తలుపు తీసారు

"హాయ్! ఆర్తీ! వచ్చావా? నాన్నగారు నీ కోసమే చూస్తున్నారు —నీకా పోస్టింగ్ వచ్చేసినట్లే. యింక బెంగ లేదు. యిపుడు నిన్ను తీసుకొని ఆ డి. యమ్. గారి దగ్గరకు వెళ్తానన్నారు."

"లలితా, థాంక్యూ వెరీమచ్... నీ సహాయం ఈ జన్మలో మరచి పోలేను" అంటుంటే ఆరతి కళ్లలో తడి మెరిసింది.


"ఛ దానికేమిటి? ఆ మాత్రం హెల్ప్ చెయ్యకపోతే యింక ఫ్రెండ్ అనేదేముంది? అయినా నీకు క్వాలిఫికేషన్ ఉంది. దానికో చిన్న 'రికమండేషన్!' అంతేకదా!" లలిత అంటుండగా శర్మగారు పైకి వచ్చారు ఫైల్ పట్టుకొని.

"వస్తా లలితా!" అంటూ ఆరతి లేచింది.

"మంచిది. బెస్ట్ఆఫ్‌లక్" గుమ్మంవరకూ వచ్చి చేయి ఊపింది లలిత.

"చూడమ్మా ... ఆయన నిన్నేమడిగినా గాభరాపడకుండా సమాధానం చెప్పు. చాలు. క్రింద వారికి అంతా సిద్ధం చేసాను. డబ్బు సంగతి తరువాత చూద్దాం. ఈ ఒక్క ఆటంకం తీరిపోతే మనం పడ్డ శ్రమ తీరినట్లే." త్రోవ పొడుగునా శర్మగారు చెప్తూనే ఉన్నారు. వణకుతున్న గుండెను, కాళ్లను అదుపులో పెట్టుకుంటూ ఆయన్ను అనుసరిస్తోంది ఆరతి.

"దేవీ కెమికల్స్" ఆఫీసురూమ్ ముందు ఖాళీగా ఉన్న బెంచి మీద కూలబడ్డాక మరింత ఆందోళన పెరిగిపోయింది ఆరతిలో. డివిజనల్ మానేజర్ రామగోపాల్ దగ్గర స్టెనో పెళ్లయి పోవడంతో రిజైన్ చేసేసి వెళ్లిపోయింది. యింకా ఎడ్వర్‌టైజ్‌మెంట్ చేద్దామనుకొన్నంతలో శర్మగారు కలసి విషయం చెప్పడంతో...ఇంటర్వ్యూల గోలపడలేక...



జీవన సరళిలో తీయని రవళి

ఆరతిని తీసుకురమ్మన్నారు అందుకే ఎవరూలేరు ప్యూన్ పిలవడంతో. బెదురుతూ లేచింది ఆరతి. 'ఫరవాలేదన్నట్లు' తలాడించి అక్కడే కూర్చున్నారు

విశాలమైన టేబిల్ ముందు ఫుల్ సూట్‌లో మధ్య వయస్కుడైన ఆ డి యమ్‌ను చూసేసరికి, ఆ ఎ సి రూమ్‌లో కూడా అరచేతులు చమట పట్టేశాయి. పేపర్లలో, కథల్లో, సినిమాల్లో . సంఘటనలు కళ్ల ముందు గిర్రున తిరిగి విష్ చేయాలన్న జ్ఞానాన్ని నశింపచేశాయి.

''రా అమ్మాయ్ నీ పేరేమిటి?'' అంటున్న అతని గొంతు స్టీరియోలో నుండి వెలువడ్డ వెస్టర్న్ మ్యూజిక్‌లా ఘాటుగా ఉంది

''నమ .స్తే ! నమస్తే!'' అంది ఆరతి

''ఊ! యిటురా! ఏవీ, నీ సర్టిఫికేట్స్ '' అంటూ అందుకొని చూసాడు


''గుడ్ ! ఏదీ ఈ మాటర్ అయిదు నిముషాల్లో టైపుచేసి పట్రా . . యిదిగో ఆ ప్రక్కనుంది టైపు మిషన్'' అంటూ చూపిస్తుంటే . ''యిదీ యిక్కడే తగలబడాలి !'' అనుకొంటూ కూర్చుంది యిచ్చిన మేటరు తప్పుల్లేకుండా పదినిముషాల్లో కొట్టి చూపించింది ఆ బెదురు, భయం అర్థం చేసుకొన్నట్లు తలపంకించాడు రామగోపాల్. షార్ట్‌హేండ్ రెండు లెటర్స్ డిక్టేట్ చేసాడు తరువాత తృప్తిగా తలాడించి .

''ఆరతీ ! ఈ ఉద్యోగం నీకు అంత అవసరమా ?'' సీరియస్‌గా అన్నాడు గతుక్కుమంది ఆరతి.

''రామాయణమంతా విని రాముడికి సీతేమవుతుంది అన్నాడట వెనకటికొకడు అలా అడిగావు నాయనా'' అనుకొంటూ మనసులోనే –

''చాలా అవసరం సార్ !'' అనేసింది పైకి

శ్రీ సీతారామ నాటక కళాపరిషత్ (మాడుగుల) నిర్వహించిన నాటక పోటీలలో ''పండగొచ్చింది'' నాటిక ప్రదర్శనలో ఉత్తమ నటి, ఉత్తమ హాస్య నటుడు బహుమతులందుకున్న నెల్లిమర్ల జూట్‌మిల్స్ స్టాఫ్ కల్చరల్ అసోసియేషన్ సభ్యులు, శ్రీయుతులు పి వి రమణ, ఎ వెంకట్రావు, వి ఆనందరెడ్డి, సి. ఎస్ ఆర్ క్రిష్ణాజి (దర్శకుడు), ఎమ్. అప్పారావు, శ్రీమతి నాగమణి, శ్రీ ఎమ్ రామలింగస్వామిలని చిత్రంలో చూడవచ్చు



''అయితే ఈ కాగితం తీసుకొని వెళ్లి జి యమ్.గారితో సంతకం పెట్టించుకొనిరా ! అదే ఆయన ఇంటర్వ్యూ !'' అనేసి బెల్‌కొట్టాడు ప్యూన్ వచ్చాక ..

''ఈ అమ్మాయిని జి యమ్ గారి దగ్గరకు తీసుకువెళ్లు ఆయన సంతకం అయిపోతే అపాయింట్‌మెంట్ ఆర్డరే యిచ్చేయవచ్చు చూడమ్మా నీతో వచ్చారు ఆయన అదే శర్మగారిని వెళ్లిపొమ్మను నువ్వీరోజే జాయిన్ అయినట్లు కాస్సేపు పని చూసుకొని వెళ్లిపోదువు గాని !'' అని చెప్తుంటే ఒక ప్రక్క ఆనందం, సంకోచం అన్నీ ఆరతి కళ్లల్లో ప్రతిఫలిస్తూ తేజస్విని చేసాయి

పైకివచ్చి శర్మగారికి చెప్పి ప్యూన్ వెనుక బయలుదేరింది యిపుడు యింతకుముందున్న అధైర్యం, బేలతనంపోయి ఆత్మవిశ్వాసం, ఆశ, కోర్కెలు కలిగించిన స్థయిర్యం, మనోఫలకంమీద రాజా రూపం కదులాడి కలిగించే ఊరడింపు యివ్వన్నీ కలసి ఆరతిని తిన్నగ, ధైర్యంగా నడిచేటట్లు చేసాయి అక్కడి ప్యూన్‌కి అప్పచెప్పేసి తన పనయిపోయి నట్లు వెళ్లిపోయాడా ప్యూన్. లోపలినుండి కబురు వచ్చాక లోపలికి వెళ్లింది ఆరతి మెత్తని కార్పెట్ పరచిన విశాలమైన ఆ ఎ సి గదిలో ఓ మూల బొమ్మని పెట్టినట్లు అలంకారప్రాయంగా ఉన్న జి. యమ్‌ను చూడగానే చిన్న నవ్వు వచ్చింది ఆరతికి

''గుడ్‌మార్నింగ్ సర్ !'' అన్న మాట విని తల పైకెత్తాడు జి యమ్

స్వింగ్‌డోర్ దగ్గర ఎర్రని చీరలో ఠీవిగా నిలబడ్డ ఆ అమ్మాయిని చూస్తూ రెండు నిముషాలు తనను తాను మరచిపోయాడు

''యస్ ! వాట్ !'' అన్నాడు

''మతిమరుపు కాబోలు చచ్చాం !'' అనుకొని

''డి యమ్ గారు ఇంటర్వ్యూ !''

''ఒకే ఒకే ! ఏదీ !'' అన్నాడు

''హమ్మయ్య !'' అనుకొంటూ దగ్గరకు వెళ్లి కాగితం యిచ్చింది

''ఆ కాగితం పుచ్చుకొందుకి కళ్లలోకి చూస్తూ చేతిని తాకాలి కాబోలు'' అనుకొంది విసుగ్గా ఆరతి


''ఆరతి! గుడ్‌నేమ్ .రతీ చాలా బాగుంది ఓకే ఒక్కవిషయం ఎర్రని పువ్వులన్నా ఎర్రటి బట్టలు వేసుకొన్న అమ్మాయిలన్నా ఓహూ ఐయామ్ క్రేజీ రతీ ''

''స్టుపిట్ ! ఐయామె నాట్ రతీ ఆరతి ఆరతి మిస్టర్ బిహేవ్ యువర్ సెల్ఫ్ ! నాకు జాబ్ అవసరమే కానీ నీలాంటి వాళ్ల దయతో యిచ్చింది మాత్రం కాదు నాకు క్వాలిఫికేషన్ ఉంది అది చాలకపోతే నన్ను పంపేయండి దట్సాల్ '' అవమానం, క్రోధం, అసహ్యం కళ్లల్లో పోటీపడుతూ ఎర్రబడిన మొహానికి వింత తేజస్సు నిస్తున్నాయి.

విలాసంగా నవ్వి కుర్చీలోంచి లేచాడు త్రివిక్రమరావు

''ఓ కె సరే బట్‌నాట్ నా'' అతను దగ్గరకు రావడం చూసి తనను తాను కంట్రోల్ చేసుకొంటూ నెమ్మదిగి అంది అనుకోని ఈ హఠాత్పరిమాణానికి కొంచెం తెల్లబోయాడు

''అవును సర్ ! ఎరుపు చూస్తే మీకు క్రేజ్ కదూ. నా లేమి నన్ని చీర కట్టుకోమని ప్రోత్సహించింది అదే మీకు బలి చేయబోతున్నదని తెలియక రక్తం కూడా ఎర్రగానే ఉంటుంది అదే మీకు యిష్టమే న ను కొం టా ను. ఓ గ్లాసుడు రక్తం యిస్తాను నన్ను వదిలిపెట్టేయండి మీకు బహుశా నాలాంటి కూతురు ఉండి ఉంటుంది నన్ను చూసినపుడైనా మీ అమ్మాయి మీకు గుర్తు రాకపోవడం ... మీ కెంత అభిమానం ఉందో తెలుస్తూనే ఉంది. సర్! ఈ ఒక్కసారి నా శీలం దోచుకొన్నంత మాత్రాన నాకేం బాధలేదు. జీవితంలో ఎన్నో ఎదురు దెబ్బలుతిని విధితో ఎదురు సయ్యాటలాడుతున్న దాన్ని శీలం మనసుకి ఉండాలిగాని శరీరానికెందుకు సార్ బురదలో



పడ్డాననుకోని శుభ్రంగా తలారా స్నానం చేసేస్తాను. నాకు ఎంగేజిమెంట్ అయిపోయింది సార్. అతనికి ఉద్యోగంలేక యింకా పెళ్ళి చేసుకోలేదు. లేకుంటే మీలాంటి వాళ్ళ ఎదురుగా నిలబడి మాట్లాడే అవసరం నాకుండేది కాదు. మీ శరీరం మనసు ఎంత మకిలి పట్టాయో ఒక్కసారి చూసుకొని మనసు శుభ్రం చేసుకొని రండిసార్. నా ఈ శరీరం మీకు తప్పక ఉపయోగపడుతుంది. వెధవ శరీరం మీది మమకారంతో జాబ్ వదులుకొంటే మా అమ్మా, నాన్న యిద్దరు రోగిష్టి వాళ్ళు చచ్చి పోతారు. ఐ వాంట్ ఎ జాబ్. నాకు కావల్సింది నేను న్యాయంగా అడుగుతున్నాను. మీకు అనవసరమైంది అడిగేంత హక్కు మీకు వదవియిచ్చింది. ఎక్కడికి రమ్మంటారు చెప్పండి సార్. మా అమ్మతో చెప్పివస్తాను. లేకపోతే బెంగతో గుండె ఆగిపోతుందామెకి!'' నిశ్చలంగా నిలబడ్డ ఆరతి నోటినుండి వెలువడిన మాటలు సౌండ్‌ప్రూఫ్ గదిలో నర్తించాయి.

కోరిక తీర్చడానికి సిద్ధమైపోతున్న ఆ స్థిర గంభీరమూర్తిని చూస్తుంటే నోట మాట రాలేదు. ఎన్నో ఆక్రందనలు. పైశాచికంగా బలైపోయిన ఎందరివో కన్నీళ్ళు ప్రవాహంలా తోసుకొచ్చి కుర్చీని కదిపేస్తూ గదంతా పొంగులెత్తుతున్న భావన. ఆ ప్రవాహంలో చెక్కు చెదరక నిలుచున్న ఆరతి పెదవులపై ధరహాసం. ఆధారం దొరక్క కొట్టుకపోతూన్న భావనలో ఆరతి కాళ్ళు దొరికాయి. చప్పున గట్టిగ పట్టుకొన్నాడు. అయినా ఎక్కడినుండో వికటాట్టహాసపు హోరు వెట్టేస్తున్నది.

''స్టాపిట్ ! ఐ సే స్టాప్. ప్లీజ్ స్టాప్!'' రెండు చేతులతోటే బల్లమీద గుద్దుతూ వెనక్కి వాలిపోయాడు. ధారగా చెమట కారిపోతుంది. స్పృహలేకుండా ఉన్న అతని దగ్గరకు వెళ్ళి వాటర్ కూలర్ నుండి చల్లని నీరు తీసి మొహంమీద చల్లి కర్చీఫ్‌తో మెల్లగా తుడిచింది ఆరతి. నోరు తెరిపించి కొద్దిగా నీరు పట్టింది. కాస్సేపటికి తేరుకొన్న త్రివిక్రమరావు ఆత్రంగా చూస్తున్న ఆరతి రెండు చేతులుపట్టుకొని...

''సారీ బేబీ ! వెరీ సారీ... ఎట్ ద సేమ్ టైమ్ థాంక్యూ వెరీమచ్...

యిట్సాల్ రైట్... నువ్వెళ్ళి జాయినింగ్ రిపోర్టు యిచ్చేసి యిపుడే జాయిన్ అయిపో...'' కాస్సేపు ఆగి నెమ్మదిగ ఒక్కొక్కమాట అప్పచెప్పినట్లు చెప్పి సంతకం చేసిన కాగితం యిచ్చాడు. ఆ పావుగంటకే పాతికేళ్ళు ఒక్కసారి పైబడినట్లు నీరశించి, అలసిపోయాడు త్రివిక్రమరావు.

''సర్ !'' ఆపైన గొంతు పెగల్లేదు ఆరతికి. రెండు చేతులు జోడించింది మనస్ఫూర్తిగ. సంతోషంతో, కృతజ్ఞతతో వెలిగిపోతున్న ఆమె మొహంలోకి చూస్తూ దీర్ఘంగా నిట్టూర్చాడు త్రివిక్రమరావు.

మెల్లగా వెనుదిరిగి అడుగులో అడుగు వేసుకొంటూ తలుపు తీసుకొని పైకి వచ్చిన ఆరతి వంక వెకిలిగా చూసాడు ప్యూన్. సీరియస్‌గా చూసేసరికి తలవంచుకొన్నాడు. మరల డి. యమ్. దగ్గరకు వెళ్ళి ఆర్డర్ యివ్వగానే అతను ఎగాదిగా చూసాడు. చెక్కుచెదరని ఆరతిని చూసి అయోమయంలో పడిపోయాడు.

''సర్ ! బాస్ ఏ లంచం లేకుండానే నాకీ ఉద్యోగం యిచ్చారు సర్ !'' నమ్రతగ అంటున్న ఆరతిని చూసి —

''ఓ ! బెస్ట్ ఆఫ్ లక్ ! వెరీగుడ్ !'' అంటూ మనస్ఫూర్తిగ అభినందించాడు. దగ్గరుండి సీటు చూపించి పని అప్పచెప్పాడు.

''రాజా ! దేవుడెంత దయామయుడో తెలుసా ? నీ కోసమే విరబూసిన ఈ పూవుని ఇలా మట్టిపాలు కాకుండా కాపాడాడు! రాజా...నాకు అంటే నీ రాణికి ఉద్యోగం దొరికింది. యింక మనకేది అడ్డు లేదు. రాజా ఈ వార్తవిని ఎంత త్వరగా వస్తావో ? ఏ బహుమానం తెస్తావో! థాంక్స్ సర్. త్రివిక్రమరావుగారూ... మీలో మానవత్వానికి జోహారు. నాలాంటి ఒక ఆడపిల్ల సురక్షితంగా బోనులోనుండి పైకొచ్చిందంటే.. గాడ్స్ గిఫ్ట్. కథల్లో చదివి, సినీమాలుచూసి భయపడినా, నావరకు వచ్చేసరికి అద్భుతంలా జరిగిపోయింది. లోకంలో మంచితనం, న్యాయం, ధర్మం యింకా ఉన్నాయని నిరూపించావ్ భగవాన్. కోటి దండాలు...'' గాల్లో తేలిపోతూ బస్‌స్టాఫ్ కొచ్చింది. ఎదురుగా స్వీట్ స్టాలు కనబడేసరికి స్వీట్స్, పూలుకొంది. త్రోవలో బస్ దిగి లలిత యింటికివెళ్ళి, కొన్ని స్వీట్స్ యిచ్చి కృతజ్ఞతలు తెలుపుకొని బయటపడేసరికి చీకటి పడింది.

''అమ్మా ! అమ్మా... !'' అంటూ వచ్చిన ఆరతిని చూసి ''అప్పుడనగా వెళ్ళిన దానివి రాకపోతివి ! మీ అమ్మ చూస్తే జబ్బు మనిషాయె. ఎట్లనుకున్నావ్ ! అది నీమీద బెంగతో స్పృహ లేకుండ పడున్నాది !'' అంటు రుసరుసలాడుతూ తనవాటావైపు వెళ్ళిపోతున్న రాధమ్మను చూసి నిశ్చేష్టిత అయిపోయింది ఆరతి ఆనందం ఆవిరికాగా, కాళ్ళీడ్చుకొంటూ తల్లి మంచం దగ్గరకు వెళ్ళింది.

'ఉద్యోగం సంపాదించా'నన్న ఆనందంకన్నా 'శీలం దక్కించుకొని వచ్చిన' ఆనందంతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న ఆరతికి సంఘటన నీళ్ళు చల్లినట్లయ్యింది. వెంటనే తేరుకొని రొటీన్‌లో పడిపోయింది ఆరతి.

* * *

జీవన సరళిలో తీయని రవళి

''రాజా! నాలోని జీవమా :

నీకే మంచివార్త చెప్తే నాకేమిస్తావ్? నువ్వివ్వాల్సింది ఏముంది నీ దగ్గర యింకా! అవునా ? రాజా...ఈ రాణీగారు ఉద్యోగిని అయ్యారు! 'దేవీ కెమికల్స్'లో టైపిస్టు పోస్టు. రాజా ఎంత ఎడ్వెంచరస్‌గా ఈ జాబ్ సంపాదించావో చెప్తే...వెంటనే నన్నేం చేసేస్తావోనని భయంగా ఉంది. రాజా...ఒక్కసారి రావూ! నిన్ను చూడాలని ఉంది! రాజా... యింక మనకష్టాలు గట్టెక్కాయి. యింక నీకు జాబ్ లేకపోయినా ఫరవాలేదు. ఏ అప్పోచేసి నీ బాధ్యత నెరవేర్చుకో. మనం కలసిఉండే ఆ శుభసమయం త్వరలోనే వచ్చేటట్టు అనుగ్రహించు. ఒక్కసారి వచ్చి నన్నానందింప చేస్తావని వేయికళ్లతో వేచి చూస్తున్న —

నీ

రాణి''

ఆ రాత్రంతా మేలుకొని వ్రాసుకున్న కాగితాలు ఖరాబుచేసి ముగించి సారాంశాన్ని తృప్తిగా చదువుకొని అంటించింది. ఉదయం వేగం లేవాలన్న ఆత్రుత వస్తున్న నిద్రను దూరం తరిమేసింది. కమ్మని కలలు కౌగలించుకొని భవితవ్యపు హర్మ్యానికి పునాదికడుతుంటే, మనసు మందాకినిలా ఉరకలు వేస్తుంటే...ఆ హాయి అనుభవైక్యమైనది.

ఉదయం లేచిన దగ్గరనుండి హడావిడి పడిపోతూ తల్లికి వంద జాగ్రత్తలు చెప్పి, టిఫిన్‌బాక్సులో కాస్త పెరుగన్నం పెట్టుకొని బస్ స్టాపుకి పరుగుతీసింది. అలా వెళ్తున్న కూతుర్ని చూస్తూ చమరించిన కళ్లు వత్తుకొంటూ వెనుదిరిగింది భైరవి.

* * *

ఆఫీసు నుండి సాయంత్రం వస్తూ చంద్రకాంత్ గది ఎడ్రస్ వెతుక్కొంటు వెళ్లింది ఆరతి, ఎపుడో రాజా చెప్పినది గుర్తుంచుకొని. పాత పోస్టాఫీసు ఏరియాలో మారుమూల ఉన్న ఆ గది గుర్తించడం కష్టమే అయ్యింది. ఎట్లాగో అవస్థపడి కనుక్కునేసరికి రూమ్‌లో ఉన్నతను...ఆరతి వంక చూస్తూ—

''రండి ... లోపలికి రండి !'' అంటూ అతిథి మర్యాదలు చేస్తుంటే—

'ఆడపిల్లనని' అనుక్షణం గుర్తుంచుకొనే ఆరతి, సున్నితంగా తిరస్కరించి రోడ్డు మీద నుండే అడిగింది.

''కాంత్ వెళ్లిపోయి మూడు నెలలయ్యిందండి. మీరు వాడి గర్ల్ ఫ్రెండా ? పాపం మోసపోయినట్లుంది. వాడికేమండీ, మద్రాసులో సినిమా స్టారు చెల్లెలుంది. మీలాంటి వాళ్ల మోహాలు ఎక్స్‌ట్రాలే వాడికి. అక్కడైతే బోల్డుమంది నిలబడే మాట్లాడుతున్నారు. వాడంతటి వాడినే నేను... నా రూమ్ పావనం చేయరా ఒక్కసారి ! ''

''మిస్టర్ ! ''

''ఎస్. మిస్టర్. మణ్యం'' తీవిగా అన్నాడు ఉరఫ్ సుబ్రహ్మణ్యం.

''మిస్టర్ మణ్యం. మీరేమి అనుకోనంటే చిన్న సలహా. మీ ఆతిథ్యానికి థేంక్స్. లోపలికి వచ్చే ఓపిక లేదు. యిహపోతే, ఆడపిల్లను చూడగానే 'కేసే'మిటో తెలుసుకోలేనంత చచ్చు దద్దమ్మలా ఉన్నారు చూస్తుంటే. ఫర్ యువర్ కైండ్ ఇన్‌ఫర్మేషన్ నేను కాంత్ రెండో చెల్లెల్ని, మావాడి గురించి మీరిచ్చిన ఇన్‌ఫర్మేషన్‌కి మరోసారి థేంక్స్ ! వస్తా !'' అంటూ చరచరా వెళ్లిపోతున్న ఆ అమ్మాయిని చూసి వంద మిరపకాయ బజ్జీలు తిన్నవాడిలా గ్లాసుడు నీళ్లకోసం లోపలికి పరుగెత్తాడు సుబ్రహ్మణ్యం.

(ఇంకా వుంది)

అద్భుత శక్తులపై అపార విశ్వాసంగల నరహంతకుడు హిట్లర్

అద్భుత వ్యక్తులు

బి.వి. పట్టాభిరామ్
మెజీషియన్—హిప్నాటిస్ట్

రెండవ ప్రపంచ యుద్ధంలో ఎన్నో పట్టణాలను సమూలంగా నాశనం చేసి, మనుష్యుల్ని పశువుల్లా వధించి తన పేరు వింటేనే ప్రజలు గడగడ వణికిపోయేలా చేసుకున్న హిట్లర్, కేవలం ఒక నియంతగానూ, స్వార్థపరుడిగానూ, పదవీ వ్యామోహంతో పిచ్చిపట్టిన ఒక క్రూరుడిగానూ ప్రజలకు తెలుసు— కానీ హిట్లరు చక్కని ఆర్టిస్టు అనీ, రచయిత అనీ, మంచి పియానో వాయిద్యకారుడనీ, ముఖ్యంగా అతీంద్రియ శక్తులంటే అపారమైన విశ్వాసం గల ఒక సాధకుడని చాలామందికి తెలియక పోవచ్చు.

1889 సంవత్సరంలో ఆస్ట్రియాదేశంలో ఒక మధ్య తరగతి కుటుంబంలో జన్మించిన అడాల్ఫ్ హిట్లర్ చిన్నతనం నుంచి కళలన్నా, కళాకారులన్నా ఎంతో అభిమానం చూపేవాడు. తాను కొన్ని పెయింటింగ్‌లు చిత్రించి అవి అమ్ముకుని పాకెట్ మనీ సంపాదించుకునేవాడు. తరువాత ఆర్కిటెక్చర్ చదివి మంచి ఆర్కిటెక్ట్ అయ్యాడు. తీరిక సమాయాల్లో జర్మనీ దేశంలోని ముఖ్య నగరాలన్నీ సందర్శించి, అక్కడి భవనాలు పరిశీలించి, ఆ దేశాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో కొన్ని ప్లానులు గీసి తనవద్ద ఉంచుకునేవాడు.

తనదేశం కష్టకాలంలో పడినపుడు, ఎంతో దేశభక్తిగల హిట్లర్ సైన్యంలో చేరి, అంచెలంచెలుగా పై పదవులు అలంకరిస్తూ తన కర్తవ్యాన్ని నెరవేర్చాడు. మొదటి ప్రపంచ యుద్ధంలో పని చేసినపుడు తమ దేశం వారే తమ దేశానికి ద్రోహం తలబెట్టడం చూసి కడుపుమండి, జర్మనీ దేశపు ఖ్యాతి నిలబెట్టడానికి, దేశంలోని చీడపురుగుల్ని నాశనం చేయడానికి కంకణం కట్టుకున్నాడు. నేషనల్ సోషలిస్ట్ జర్మన్ వర్కర్స్ పార్టీ [నాజీ] ద్వారా ప్రజల్లో ఒక ముఖ్యవక్తిగా గుర్తింపబడిన తరువాత 1933లో చాన్స్‌లర్ పదవి అలంకరించాడు. 1934లో ప్రెసిడెంటు మరణించడంతో, హిట్లర్, ఆ పదవిని కూడా తానే తీసుకుని తనను తానే చక్రవర్తిగా చాటుకున్నాడు. హిట్లర్ తన జీవిత కాలంలో తనకు అడ్డం వచ్చిన ప్రతీ వ్యక్తినీ హతమార్చి తమ దేశాన్ని ద్వేషించే విదేశీయుల నగరాల్ని నేలమట్టం చేసి, తన కన్నుపడిన ప్రతీ దేశం పైన దండెత్తి



దారుణమైన మరణకాండ గావించాడు. తన యుద్ధాల్లో మొత్తం ఐదుకోట్ల మందిని చిత్రవధ గావించిన హిట్లర్ ప్రతీ యుద్ధంలోనూ శత్రువుల తలలు బంతుల్లాగా ఎగురుతూంటే చూసి ఎంతో ఆనందపడేవాడు.

జెకోస్లోవేకియాలోని లిడిస్ నగరంలోని ఒక యువకుడు హిట్లర్‌ను తీవ్రంగా విమర్శించినందుకు ఆ నగరంలోని; స్త్రీ పురుషులందరినీ, పిల్లలతో సహా ఒక్కర్ని కూడా వదలక దారుణంగా చంపించి, ఆ నగరంలోని ప్రతీ ఇల్లు బద్దలగొట్టి, ఇటుకలను పొడిచేసి నగరాన్ని శ్మశానవాటిక కన్నా అధ్వాన్నంగా చేయించాడు. ఆ రోజుల్లో హిట్లర్ పేరు చెప్తే శత్రువులకు, వెన్నెముకలో చలి పుట్టుకొచ్చేది. తమ దేశం మీద హిట్లర్ కన్నుపడుతూందేమో అని పెద్ద దేశాలవారు కూడా ఎంతో భయపడుతూ ఉండేవారు.

పరమ కిరాతకుడిగా భావింపబడిన హిట్లర్ అసలు స్వభావమూ, అలవాట్లు తెలిస్తే ఎంతో ఆశ్చర్యంగా ఉంటుంది. హిట్లర్ శాకాహారి. మద్య మాంసాదులను అసహ్యించుకునేవాడు. (రెండుసార్లు మాత్రం పార్టీలలో బలవంతంగా బీరు తాగాడు.) చిన్న పిల్లలంటే అపరిమితమైన ప్రేమ, చిన్న పిల్లలు ఎవరైనా అనారోగ్యంగా ఉంటే, వారికి చికిత్స చేయించి ఖర్చులను తాను భరించేవాడు. పశు పక్ష్యాదులంటే ఎంతో దయ. ఒకసారి అతని పెంపుడు కుక్కకు కాలు విరిగితే ఎంతో బాధపడి ఆ రోజంతా కుక్కతో గడిపాడు. బయట ప్రపంచం ఎంతో గందరగోళంగాఉన్న ఆ క్షణంలో అతనికి అవి పట్టలేదు. స్త్రీలను ఎంతో గౌరవించేవాడు. తన చుట్టూ యుక్తవయసులో ఉన్న అమ్మాయిలు తిరుగుతూ ఉండాలని కోరుకునేవాడు తప్ప, వారితో ఏనాడు లైంగిక కార్యాలు జరుపలేదు. కొంత మంది స్త్రీలు అతనిని ఎంతో ప్రేమించి, తిరస్కరింపబడి, హిట్లర్‌ను నపుంసకుడిగా ప్రచారం చేసారుకూడా. కానీ చివరి నిమిషం వరకు తన భార్యకు పూర్తిగా అంకితమయ్యాడు.

హిట్లర్‌కి చిన్నతనంనుంచి, టెలీపతీ, క్లయర్ వాయన్స్, ప్రీ కాగ్నిషన్, ప్రీమానిషన్ శక్తులపై ఎంతో విశ్వాసం ఉండేది. జరగబోయే సంఘటనలు తాను ముందుగా గ్రహించగలననీ, ఎదురుగా ఉన్న వ్యక్తుల మనసులో ఏముందో చెప్పగలననీ అతను భావించేవాడు. కొన్నిసార్లు నిరూపించి చూపాడు.

తనకు వీలు చిక్కినప్పుడల్లా అతీంద్రియ శక్తులున్న వ్యక్తులతో తన ఇంట్లో సమావేశాలు ఏర్పాటు చేసేవాడు. రూజ్ వెల్టు మరణం గురించి, హిట్లర్ కొన్ని రోజుల ముందుగా ఖచ్చితంగా చెప్పగలిగాడు. అంతేకాకుండా జరగబోయే ప్రమాదాలను ముందుగానే కలల్లో చూసి చెప్పగలిగేవాడు.

ఒకసారి తాను సైన్యంలో చిన్న అధికారిగా పనిచేస్తున్నపుడు, ఉదయమంతా దేశ పొలిమేరల్లో కాపలా కాసి రాత్రి నిద్రకుపక్రమించాడు. నిద్రలోకి పోయిన కొంతసేపటికి, తాను పడుకున్న ప్రదేశంలో పెద్ద పెద్ద మంటలు వచ్చినట్లుగా కలగన్నాడు. మరుక్షణం ఉలిక్కిపడి లేచి చుట్టూ చూసుకున్నాడు. అటువంటి

రచయితలకు మనవి

స్థానికంగా వున్న రచయితలు, కార్టూనిస్టులు కూడా మా కార్యాలయానికి వచ్చి వారి రచన లందజేస్తున్నప్పుడు వాటితోపాటు స్వంత చిరునామా గల స్టాంపులంటించిన కవరు పెట్టడం అవసరం. సం.

పరిస్థితి ఏమీ కనపడలేదు. తిరిగి ని(దపోదామంటే ని(ద రాలేదు. ఆ స్థలంలో ఒక్క క్షణం కూడా ఉండాలనిపించలేదు. వెంటనే అక్కడినుంచి లేచి దూరంగా వెళ్ళాడు. రెండు నిమిషాల అనంతరం శ(తువులు వేసిన బాంబు ఫలితంగా తాను అంతకుముందు పడుకుని ఉన్న (పదేశంలో భగ్గున మంటలు లేచాయి. అతని సహోద్యోగులు ముగ్గురు ఆ మంటల్లో కాలి బూడిదయ్యారు. హిట్లర్ నియంతగా మారిన తరువాత కూడా అతనిపై జరిగిన మూడు హత్యా(పయత్నాలను చి(తమైన పరిస్థితులలో తప్పించుకున్నాడు.

అమెరికాలోని (పజలు హిట్లర్‌కు కొన్ని అతీతశక్తులున్నాయనీ, హిమాలయాల్లో (పత్యేక శిక్షణ పొందిన కొందరు మేధావులవద్ద ఈ శక్తి పొందడానికి శిక్షణ పొందాడనీ, నాజీలందరికీ ఈ శక్తుల గురించి తప్పనిసరిగా శిక్షణ ఇప్పించేవాడని నమ్ముతారు.

యుద్ధరంగంలో శ(తువుల రక్తం సెలయేరులా (పవహిస్తూంటే, చూసి ఆనందపడే శాడిస్టు హిట్లర్‌ని ఒకసారి ఒక సినిమా నిర్మాత మీరింత దారుణంగా ఎందుకు (పవర్తిస్తున్నారు అని అడిగినపుడు "ఇదంతా లోక కళ్యాణార్థమే చేస్తున్నాను. నేను ఇలా (పవర్తించకపోతే ఇంకా ఇంకా మారణహోమం జరుగుతుంది. నేను అది తప్పించాను కాబట్టి నేను తప్పక స్వర్గానికి వెళ్తాను" అని ఎంతో విశ్వాసంతో చెప్పాడు.

పోలెండుకు చెందిన (పఖ్యాత టెలిపతీ సాధకుడు వోల్ఫ్ మెస్సింగ్, హిట్లర్ గురించి (పస్తావిస్తూ "హిట్లర్ సోవియట్ యూనియన్‌పై దండెత్తితే తప్పక మరణిస్తాడని" అన్నాడు. అది తెలుసుకున్న హిట్లర్ ఉ(గుడై మెస్సింగ్ చేత ఆ మాటను ఉపసంహరింప చేయాలనీ, లేదంటే అలా జరిగిపోతుందనీ భయపడి అతన్ని పట్టి ఇచ్చిన వారికి రెండులక్షల మార్కులు (సుమారు లక్షల రూపాయలు)ఇస్తానని (పకటించాడు. కానీ అతను అప్పటికే తప్పించుకున్నాడు.

చివరకు మెస్సింగ్ మాట (పకారమే అయింది. హిట్లర్ రష్యాపై దండెత్తి అవజయం రుచిచూసాడు. తనకు ముప్పు వస్తుందని తెలియడంతో, భార్యతో కలిసి ఏ(పిల్ 30, 1945 బెడ్‌రూమ్‌లోకి వెళ్ళి ఇద్దరూ ఆత్మహత్యలు చేసుకున్నారు. (పపంచ చరి(తలో ఎక్కడా ఇంత దారుణమైన నియంత పుట్టలేదు, పుట్టకూడదు. ★

పైవారం:

అతీం(దియశక్తిని అణుశక్తితో పోల్చిన డాక్టర్ వాసిలీవ్.

వర్షించని మేఘం



కె. శాంత

వేసవి కాలం కావడాన ఆకాశం స్వచ్ఛంగా వుంది. పగలంతా తన ప్రతాపం చూపిన సూర్యుడు అలసి సొలసి విశ్రాంతికని తన మంది రానికి చేరుకుంటున్నాడు. పక్షుల కిలకిల రావాలు జగతికి ఏదో సందేశాన్నిస్తున్నాయి. సముద్రంలో అలల్లా తీరంలో జనసందోహం కూడా ఉత్సాహంగా, ఉల్లాసంగా వుంది. పగలంతా ఉక్కతో చమటతో గడిపిన జనానికి సాయంత్రమయేసరికి ఆట విడుపులా అనిపిస్తుంది. హాయిగా స్నానం చేసి చల్లగాలిలో గడిపి రావాలన్న కోరికతో బయట పడతారు. ముఖ్యంగా సముద్రతీరం కోలాహలంగా పెళ్ళివారిల్లులా వుండేది, ఇప్పుడే!

పిల్లల ఆటపాటలు చూసి మురిసిపోతూ కబుర్లు చెప్పుకుంటున్న భార్యాభర్తలు. రెండు మూడు కుటుంబాల వాళ్ళు కలసి కూర్చుని ఏవో సేవిస్తూ సరదాగా కాలక్షేపం చేసేవారూ, జట్లు జట్లుగా ఆటలాడుతున్న పిల్లలూ, అంతా సందడిగా, కోలాహలంగా వుంది. ఇంచుమించు అన్ని కాలేజీలలోనూ, స్కూళ్ళలోనూ పరీక్షలై పోవడంతో నిన్న మొన్నటి దాకా ఎంత జనమున్నా ఏదో వెల్తిగా వున్న సముద్రతీరం కొత్త కొత్త అందాలలో నూతనోత్సాహంతో వెల్లివిరుస్తోంది.

"పరీక్షలై పోయేయంటే ఏదో దిగులుగా వుందే మనూ! ఇన్నాళ్ళూ హాయిగా చదువు కుంటూ, ఫ్రెండ్స్‌తో తిరుగుతూ చీకూ చింతా లేకుండా గడిపేము. ఇకముందు అన్నీ బంద్, ఇంట్లో ఏం చెయ్యాలో."

మంజుల దిగులు చూసి మనోరమ నవ్వింది. పరీక్ష లయిపోయినందుకు హాయిగా స్వేచ్ఛా విహంగంలా వూపిరి పీల్చుకోక దిగులెందుకూ. పైగా చీకూ చింతా లేకుండా గడిపేమా? మైగాడ్. ఆ లైఫ్ తల్చుకుంటేనే భయమేస్తోంది. ఇంతలేసి పుస్తకాలు, పరీక్షలు, చదువు. ఏమైనా ఇక ఆ టెన్షన్ వదిలినందుకు హాయిగా వుంది బాబూ!"

"నీ కలాగే వుంటుందిలే. ఎప్పుడెప్పుడు పరీక్షలయిపోతాయా. ఈ చదువు పీడ వదిలించుకుని బావగారి ఒడిలో వాలదామా అని ఎదురు చూస్తున్నావు!"

"ఓహో! అదా నీ బాధ. నేను మీ అమ్మ గారికి నీ గురించి రికమెండ్ చేస్తాలే. నా కంటే ముందు నువ్వే ఎవరి ఒడిలోనో వాలుదువుగాని." ఆట పట్టించింది మనోరమ.

మంజుల సున్నితంగా విసుక్కుంది. "ఛ! ఛ! నీకెంతసేపూ హాస్యమే. నా ఉద్దేశ్యం అది కాదు. ఇక కాలేజీకి వెళ్ళక్కరలేదు. పైగా నువ్వుకూడా వుండవు నేనేం చెయ్యాలి?"

"అదేం? ఎమ్.ఎ. చదువుతానన్నావుగా."

"అనుకున్నాను. కాని మా అమ్మ ససేమిరా వీల్లేదంటున్నాది. మా నాన్నగారు కూడా అమ్మ పక్షమే. ఇంకెందుకమ్మా చదువు? విజ్ఞానానికి అంతెక్కడ. అది నువ్వు నీ స్వయం కృషితో నైనా సంపాదించవచ్చు. మనిషికి కనీసం డిగ్రీ వుండాలని నా ఉద్దేశ్యం. అది నీకు రాబోతోంది. ఇక మనకి తగ్గట్టు ఒక మంచి వరుణ్ణి చూసి నిన్ను అతని చేతిలో పెడితే మాకు తృప్తి. నీ పెళ్ళైతేనే కదా అన్నయ్య పెళ్ళి అంటూన్నారు" అంది మంజుల దగ్గరలో ఒక చిన్నపాప కడుతున్న పిచ్చుక గూటిని దీక్షగా చూస్తూ.

చాలా దీక్షతో, కష్టపడి అందంగా కట్టిందా పాప. మానవుడి ఆశలకి — ఆశయాలకి ప్రతిబింబంలా వుందా పిచ్చుకగూడు. దానిమీద అతని ఆశలకి ప్రతిరూపాల్లా నత్తగుల్లలు అమర్చింది. చాలాసేపటి నించి ఆ పాప గూడు కడుతున్నట్టువుంది. ఇంకా శ్రద్ధగా ఏవో అలంకరణలు చేస్తోంది.

"ఓహో! అదన్నమాట సంగతి. అయితే

త్వరలోనే నువ్వుకూడా త్వరలోనే ఒక అబ్బాయి గారి ...''

మంజుల మనోరమ వాక్ప్రవాహానికి మధ్యలోనే ఆనకట్ట వేసింది. ''అబ్బబ్బ ! నీ కస్సి తమాషాలే మనూ ! నాకప్పుడే పెళ్ళి చేసుకోవాలని లేదు. హాయిగా చదువుకోవాలని వుంది.''

''ఊఁ చదువుకుని'' తల ఒక ప్రక్కకి వాల్చి కొంటెగా చూస్తూ సవాల్ చేసింది మనోరమ.

''చదువుకుని ఉద్యోగం చేస్తా. నా కాళ్ళమీద నేను నిలబడానికి ప్రయత్నిస్తాను ''

''ఇప్పుడు మాత్రం నీ కాళ్ళమీద కాక నా కాళ్ళమీద నిలబడ్డావా ?''

''మనూ ! డోంట్ బి సిల్లీ !'' తీక్షణంగా కసిరింది.

''మై గాడ్. నువ్వేదో పైత్యపు మాటలాడుతూ పైపెచ్చు నన్ను కసురుతున్నావు. వుద్యోగం చెయ్యడం నీ కాళ్ళమీద నువ్వు నిలబడడం అన్నీ హీరోయిన్‌లా బాగానే చెప్తావు గాని, బి ప్రాక్టికల్. పెళ్ళి అవసరం, జీవితానికి అదిచ్చే పరిపూర్ణత గురించి తెలీని అమాయకురాలివని నేననుకోను.'' మనోరమ కూడా ఘాటుగానే సమాధానమిచ్చింది.

''అది కాదు మనూ ! నా బాధ అర్థం చేసుకో. నీకేం ఎన్నైనా చెప్తావు. చిన్నప్పటి నుంచి తెలిసిన మనసులు కలిసిన వ్యక్తి నీ కాబోయే వరుడు. స్వయానా మేనత్త నీ అత్త గారు. అందుకే ఎప్పుడెప్పుడు పెళ్ళి అవుతుందా అని ఎదురు చూస్తున్నావు.''

''ఆఁ అదీ ! అలా రా దారికి ! అసలు భయం అదన్నమాట. నువ్వు కూడా ఒక మంచ బ్బాయిని చూసి మనసు కలుపుకుని మరీ పెళ్ళాడు ''

''నీకు ప్రతిదీ హాస్యమే'' అన్న మంజుల మాటలకి ''హాస్యం కాదు. సీరియస్‌గానే చెప్తున్నాను. నచ్చుకుని అన్నీవిచారించి కావాలంటే కాస్త టైమ్ తీసుకుని అన్నీ సంతృప్తిగా వున్నప్పుడే పెళ్ళి చేసుకో.''

''సరి సరిలే. ఇదేమైనా సినిమానా ? ఇంతకీ నీ పెళ్ళెప్పుడు '' అంది మంజుల. మనోరమ ధ్యాస మరోవైపు మళ్ళిస్తూ.

సడన్‌గా మనోరమ సీరియస్‌గా మారిపోయింది. ''నా పెళ్ళి వాయిదా పడింది.'' అంది కాస్త ఉదాసీనంగా.

''అదేం. ఈ సంవత్సరం నీ పెళ్ళయిపోతుందని మేమంతా అనుకుంటున్నామే. అంతలోనే ఏమయింది ?''

''ఏం లేదు. మా బావ చదువు ఆర్నెల్లు సాగించబడిందిట. అదయేక తనకి జాబ్ దొరకాలిట. ఇవన్నీ అయితే కాని తను పెళ్ళి చేసుకోడుట.'' అంది మనోరమ విష్ఫాహంగా, ఆ అమ్మాయికి చదువొక పెద్దబోరు. స్వంత బావే అయినా అతనిని ఒక ప్రియుడిగా ప్రేమిస్తుంది. అందుకే అంత ఆరాటం.

''ఏమిటో అనుకున్నానే! మరికొన్నాళ్ళు విరహ బాధ భరించాల్సి వస్తుందనుకో. కాని హాయిగా వడ్డించిన విస్తరిలా నీ ముందు జీవితం పెడదామని మీ బావ తలపు. చూడు ఎంత ముందు చూపో. సంతోషించక అలా బాధపడతావేం.'' అంది మంజుల.

ఇంతలో ఎక్కడినుంచో ఒక బంతి వచ్చి ఆ పాప కట్టిన పిచ్చుకగూటిని తన్నుకుని ముందుకు సాగి సముద్రంవైపు పరుగు తీసింది. బంతి దూరంనించి ఎక్కువ బలంగా రావడం వలన పిచ్చుకగూడు ఛిన్నా భిన్నమైంది పాప రెండు క్షణాలు అయోమయంగా చూస్తూ నించుంది. ఆ తరువాత ఇసుకలో చతికిలబడి ఏడుపు లంకించుకుంది. ఎందుకో మంజుల మనసు కలత బారింది. ''ఇక వెళ్దామా'' అంటూ మనోరమ లేవడంతో తనూ లేచి బట్టల కంటిన ఇసుక దులుపుకుని చెప్పులు వేసుకుంది.

* * *

ఎవరో పిలుస్తున్నట్టుగా అనిపించి ఉలిక్కిపడి లేచింది మంజుల. నిజంగానే మంచంకి కొంచెం దూరంలో నించుని తనని పిలుస్తున్నాడు నౌకరు రంగయ్య.

''ఏమిటి రంగయ్యా ! హాయిగా నిద్రపోతుంటే అలా లేపొద్దని ఎన్నిసార్లు చెప్పేను. ఎప్పటికప్పుడు కొత్తేనా'' అంది విసుక్కుంటూ.

''కాదండమ్మా ! మనోహరమ్మగారు ఫోనులో పిలుస్తుండారు'' అన్నాడు నెమ్మదిగా.

''ఇప్పుడంత అర్జెంటు పనేమీ లేవులే. పడుకున్నానని చెప్పకపోయేవా ?'' అంది మరో ప్రక్కకి ఒత్తిగిల్లుతూ.

''చెప్పేనమ్మా ! పనుంది లేపమన్నారు ''

ఇక మంజులకి తప్పలేదు. విసుక్కుంటు లేచింది. నిద్రలో లేపితే భలే కోపం వస్తుం ఆమెకి. ఫోను అందుకుని ''హల్లో'' అం విసురుగా నిద్రమత్తు వదలని కంఠంతో.

''ఏమిటోయ్ ! మిట్టమధ్యాహ్నం మ ఒకటే నిద్ర తీస్తున్నావ్.'' తాపీగా పలకరింపుల దిగింది మనోరమ.

''ఏం నిద్రలే. పరీక్షల బోర్ వదిలిం కదా. ఇవాళ హాయిగా కంటినిండా ని పోదామన్నా నీలాంటి నక్షత్రకులు వుంటారు కొంపలంటుకుపోయినట్లు లేపడానికి.'' అం కోపంగా.

''బాగుందమ్మా ! పోనీ ఏదో శుభవార్త చెపుదాం కదా అని లేపితే ఏమిటో మరీ ఎగరటం. పోనీలే వెళ్ళి పడుకో ఓకే.''

నిద్రమత్తు దిగిపోయింది మంజులకి.

''మనూ ! ప్లీజ్ ! అంత కోపం అయి ఎలాగోయ్. సారీవే. నీకు తెలుసుకదా. నేను నిద్ర వీరభద్రాన్ని, ప్లీజ్ ఏమీ అనుకోకే. ఇంతకీ ఏమిటే ఆ శుభవార్త ?'' సాధ్యమయినంత మెత్తగా గొంతు మార్చుకుని అడిగింది.

''పోనీలెద్దూ, ఏదయితేనేం, నిద్ర పాడవుతోంది. వెళ్ళి పడుకో.''

''మనూ ! సారీవే. నిద్రమత్తులో ఏదో అంటే, మరీ అంత పట్టించుకుంటావేమిటి బంగారుతల్లివి కాని తొందరగా ఆ శుభవార్త ఏమిటో చెప్పవే'' బతిమాలింది మంజుల.

''క్షమించేం పో ! రేపు మ్యూజిక్ ప్రోగ్రాం వుంది జనరల్ ఆడిటోరియంలో, వస్తావేమో అని.''

''ఛఛ ! ఇదా నీ శుభవార్త ! చాల్లే ఇక వుండు.'' అని తపీమని ఫోను పెట్టేయ

కళాప్రియ అకాడమి (నెల్లూరు) ప్రథమ వార్షికోత్సవ సందర్భంగా ప్రఖ్యాత వైణిక విద్వాంసులు శ్రీ చిట్టిబాబుగారిని శ్రీ దేవిరెడ్డి కోదండరామరెడ్డి సన్మానిస్తున్న దృశ్యం. ముఖ్య అతిథి పద్మభూషణ్ డాక్టరు శ్రీపాద పినాకపాణిగారినికూడా చిత్రంలో చూడవచ్చు.



పద విన్యాసం

విచ్చేన – అర్చన

చేరవలసిన ఎత్తుకు
చేరవలేననుకొన్నప్పుడు
నాస్తికుడు ఆశ్రయించేది–విచ్చేన !
ఆస్తికుడు ఆచరించేది–అర్చన !!

*

రైలు – జైలు

పట్టాల పట్టు తప్పకుండా
పరుగెత్తినపుడు రైలు !
చట్టాల పట్టు తప్పించుకొని
పరుగెత్తితే దిక్కు జైలు !!

*

బత్తె – గొత్తె

అస్తవ్యస్తానికి కారణాలు
ఆలోచించలేనపుడు
నీ మనసు ఒక బత్తె !
ఆలోచనా రహితంగా
వ్యక్తి ఆరాధనలో పడినపుడు
నిజంగా నీ వొక గొత్తె !!

*

బడి – గుడి

మనిషి మనిషికీ ఎన్నో
మంచి మాటలు నేర్పేది బడీ !
మనిషిని మాట్లాడనివ్వకుండా
నోరు నొక్కిపట్టేది గుడి !!

– పులికంటి కృష్ణారెడ్డి

బోయింది ఆమె తెచ్చిపెట్టుకున్న సహాసం అంతా క్షణంలో ఎగిరిపోయింది

''ఆగాగు ఏమిటా విసురు ? పూర్తిగా వినకుండానే ? ఇందాక చెప్పిన నీ సారీలన్నీ అంత తొందరగా మరచిపోయేవన్నమాట.''

''ఇంతకీ శుభవార్త ఏమిటో చెప్పమరి '' అంది మళ్ళీ సహానాన్ని తెచ్చిపెట్టుకుంటూ, ఎంతకీ చెప్పనందుకు మనసులోనే తిట్టుకుంటూ

''నాకు తెలుసులే మనసులోనే తిట్టుకుంటూ వుంటావు సరేలే రెండు చెవులూ తెరుచుకుని విను రేపు రాధాకృష్ణ గానకచేరీ మొన్నటి ఫ్లడ్స్‌లో నష్టపోయినవారి గురించి యూత్ డెవలప్‌మెంట్ ఫామ్‌వాళ్ళు ఒక చారిటీ షో ఏర్పాటు చేసారు అందులో రాధాకృష్ణగారి గాన కచ్చేరీ అనే అంశం ఒక్కటే వుంది నీకేమైనా ఇంటరెస్టు వుందేమో అని'' అంది తాపీగా

తను సరిగ్గా విన్నదా అన్న సందేహంతో ''ఎవరి కచేరీ వుంది'' అని అడిగింది మంజుల

''నువ్వు సరిగ్గానే విన్నావులే రాధాకృష్ణ గారిదే ''

''మనూ ! నిజమా ! మళ్ళీ వేళాకోళమా ?''

సగం సంతోషం సగం సందేహం ఆమెలో పోటీ పడుతున్నాయి

''అయ్యో ఖర్మ ! నీచేత ఇన్ని చీవాట్లు తిని అబద్దం చెప్పవలసిన అవసరం ఏముంది ?''

''థాంక్యూ మనూ డియర్ ! ప్రోగ్రాం ఎన్ని గంటలకి ?''

''రేపు ఆరు గంటలకి వారంనించి ఎడ్వాన్స్ బుకింగ్ జరుగుతోందిట పరీక్షల హడావుడిలో

వర్షించని మేఘం

మనకి తెలీలేదు మీ అన్నయ్యకి చెప్పు టిక్కెట్స్ గురించి ట్రై చెయ్యమని.''

నీరు కారిపోయింది మంజుల. ''అయ్యో టికెట్స్ వున్నాయనుకున్నాను. పోనీలే ఆగు మా అన్నయ్యకి చెప్తాను '' అని గబగబా అతని గదిలోకి పరిగెట్టింది. సంగతి విన్న రవీంద్ర బూటులేసు కట్టుకోవడం మానేసి తలెత్తి ఆశ్చర్యంగా చెల్లెలివైపు చూసాడు. ''మ్యూజిక్ అంటే ఇంత ఇంటరెస్టు ఎప్పటినించి'' అంటూ తమాషాగా కళ్ళెగరేశాడు అతనికి తెలుసు సంగీతానికి మంజులకి చుక్కెదురని.

ఉక్రోషం ముంచుకువచ్చింది మంజులకి అయినా తమాయించుకుంది. అవసరం తనది కదా మరి

''మనూ ఎలాగైనా చూడాలనుకుంటున్నాది.'' అంది అతని చూపులని తప్పించుకుందికి టేబుల్ పైన పుస్తకాలని తిరిగి సర్దుతూ

ఒక్కక్షణం చెల్లెలి మొహంలోకి చూసి ''అయితే నీకేం ఇంటరెస్ట్ లేదన్న మాట'' అన్నాడు తాపీగా టికెట్స్ లేకపోయినా ఫరవా లేదులే అన్న ధోరణి కనబరుస్తూ

''ఆహాఁ అదికాదు — ఇద్దరం వెళ్దామని అనుకుంటున్నాం'' అంది మంజుల గాభరాగా, నిజంగానే అతను టికెట్స్ తేడేమో అనిపించి

'సరేలే ట్రై చేస్తాను' అని టెన్నిస్ రాకెట్ వూపుకుంటూ వెళ్ళిపోయేడు.

రాత్రి వుత్త చేతులతో తిరిగి వచ్చిన రవీంద్రని చూసి చెప్పలేని, నిరాశ ఆవహించింది మంజులను వెంటనే ఆ ఎంగిలి ఫోన్ చేసి మనోరమకి చెప్పింది

''ఏం చేస్తాం బాడ్ లక్, ఈ సారెప్పుడేనా చూద్దాంలే'' అంది మనోరమ

కాని మంజుల అంత తేలికగా తీసుకోలేకపోయింది ఆ రాత్రి ఆమెకి సరిగ్గా నిద్ర పట్టలేదు కళ్ళముందు ఏవో దృశ్యాలు తిరగసాగాయి.

*   *   *

అరగంటై రేడియోపై తన చాతుర్యమంతా వినియోగిస్తున్న మంజుల విసిగిపోయింది కాని సిలోన్ తగల్లేదు. ఆమెకి బినాకా గీత్ మాలా అంటే చాలాఇష్టం అదేం ఖర్మో బుధవారం వచ్చేసరికి సిలోన్ సరిగ్గా పలకదు. ఆమె విసుగ్గా ఇంకా గట్టిగా బరాబరామని తిప్ప సాగింది

ఇంతలో సడన్‌గా ఏదో స్టేషన్ తగిలింది. ఏదో కమ్మనిస్వరం ఆమెని ఆకట్టుకుంది ఆమె అలాగే ఆగి వినసాగింది సినిమాపాట కాదు అది. భావగీతంలా వుంది పాడుతున్న ఆ గొంతులో శ్రోతలని కట్టిపడేసే వేదన, ఆర్ద్రత గుండెలని తాకుతోంది ఆ గీతం తనకి తెలీకుండానే కళ్ళలో నీళ్ళుతిరిగేయి. అబ్బ ఏం కంఠం ఆ కంఠంలో ఎంత మధురిమ అనుకుంది మంజుల

సంగీతం అంటే అసలు పడదు ఆమెకి రేడియో సిలోన్, వివిధభారతిలో హిందీపాటలు తెలుగులో కూడా సినిమా పాటలు తప్ప ఇంకేమీ వినని ఆమెతనకి తెలీకుండానే ఆ రోజు ఆ కార్యక్రమం పూర్తిగా కొసదాకా చాలాశ్రద్ధగా వింది

ఇప్పుడు మీరు రాధాకృష్ణగారు పాడిన కొన్ని భావగీతాలు విన్నారు ఇందులో 'వర్షించని మేఘమునే నేను ఓ చెలీ' అన్న గీతం ఆయన స్వయంగా రచించినది రూపకల్పన కూడా ఆయన చేసినదే— అన్న ఎనౌన్సర్ మాటలు విని ఈ లోకంలోకివచ్చింది ''వర్షించని మేఘమునే'' అన్న ఆ పాట నిజంగా హైలైట్ భాషని మించి బాణీ అంతకుమించి పాడిన గొంతులోని మార్దవం ఆ పాటకి ప్రాణం పోసాయి

''మళ్ళీ మీరు శ్రీ రాధాకృష్ణ గారి కార్యక్రమం వచ్చేనెల తొమ్మిదవ తేదీన వినగలరు '' అన్న ఎనౌన్స్‌మెంట్ విని రేడియో కట్టేసింది అలా ఆమెకి అతని పాటలు వినడం, అతని ప్రోగ్రాంస్ గురించి ఎదురు చూడడం అలవాటయింది. అతనివి నెలకి కనీసం ఒకటి రెండు ప్రోగ్రామ్స్ వుండేవి అతని పాట వింటుంటే ఆమెకి పూల సౌరభంలో స్నానమాడుతున్నట్టు, విరి తేనెల మాధుర్యం చవిచూస్తున్నట్లు వుండేది

రాధాకృష్ణ పాటలో పాడే తీరులో ఏదో ఆకర్షణ వుంది. అతని స్వరంలో ఏదో అనిర్వచనీయమైన మాధుర్యం, ఎలాంటి వాళ్ళనైనా కట్టి పడేసే లాలిత్యం వుంది ఏనాడూ రేడియోలో కార్యక్రమాలూ, ప్రత్యేకించి సంగీత కచేరీలూ విని ఎరుగని వారు కూడా ఒకసారి

అతని పాట వింటే మళ్ళీ మళ్ళీ వినాలని కోరు కునేట్టు చేసే అయస్కాంతశక్తి అతనిగొంతులో వుందంటే అతిశయోక్తి కాదు మంజుల కూడా అందుకే ఆ గొంతులోని మాధుర్యానికి పులకించి ఆకర్షితురాలైపోయింది అందుకే ఆమె క్రమం తప్పకుండా అతని ప్రోగ్రామ్స్ తప్పకుండావినేది వినటమే కాదు అందులో తాదాత్మ్యం చెంది పోయేది

రాధాకృష్ణ! ఎంత అందమైన పేరు పేరుకుతగ్గ అందమైన, మధురమైన స్వరం మనిషికూడా తప్పకుండా అంత అందంగానే వుంటాడు అధరం మధురం అని కూనిరాగాలు తీస్తూంటే పగలబడినవ్వే రమేష్‌ని ఉక్రోషంగా చూసేది అతనికి తెలుసు. చెల్లెలికి సంగీత మంటే ఎంత ఇంటరెస్టో. అలాంటిది ఈమధ్య శ్రద్ధగా వినడమే కాకుండా కూనిరాగాలు కూడా తీస్తోందంటే ఆశ్చర్యంగా వుంది అతనికి.

మంజులకి రాధాకృష్ణ పాటంటే ప్రాణమని అతని కార్యక్రమాలు వచ్చినప్పుడు రేడియోకి అతుక్కుపోతుందని మనోరమకే కాకుండా స్నేహితులందరికీ తెలిసిపోయింది

"మంజూ! అతని కంఠమైతే బాగుంది కాని మనిషి లావుగా అందవికారంగా వుంటా డేమోనే సాధారణంగా ఆర్టిస్టులు వాళ్ళ ఆర్టుకి విపరీతంగా వుంటారు" అని ఆట పట్టించే మనోరమతో —

"అతనెలా వుంటే నాకేం అతని పాట బాగుంటుంది కాబట్టి వేలాది శ్రోతలలో నేనూ ఒకర్తిని" అని దబాయిస్తుంది కాని అలాంటి రూపం కళ్ళ ముందు ప్రత్యక్ష మయేసరికి హడలి పోతుంది. అలా కాకూడదు అని ఏ మూలో బలమైన కోరిక. అతనిని ఎలాగైన చూడాలన్న కోరిక అలా అలా మహావృక్షంలా పెరిగిపోసాగింది కాని ఎలా? రెండు మూడుసార్లు ఏవో సందర్భాలలో అతని ప్రోగ్రామ్స్ ఏర్పాటు చేయబడ్డా ముందునించి తెలీకో మరే ఇతర కారణాల వలనో వెళ్ళడానికి వీలుపడలేదు.

ఈసారి కూడా ఆ అవకాశం చెయ్యి జారి పోయిందనుకోగానే ఆమెకి తెలీకుండానే ఆమె కనులు సజలమయేయి అలాగే ఆలోచనలలో పడి ఆమె ఎప్పటికో నిద్రలోకి జారుకుంది

ఉదయం లేచిన దగ్గరనించి ఆమెకి మన స్సంతా చికాకుగా వుండి ఏ పనిమీదా మనసు నిలవలేదు తల్లి కేకలు వెయ్యగా వెయ్యగా స్నానం చేసి భోజనం చేసింది మళ్ళీ తన గదిలోకి పోయి మంచంమీద పడిన కూతురిని చూసి ఆవిడ "ఏమిటే ఇవాళ అలా వున్నావు ఒంట్లో బాగులేదా?" అని నుదుటిమీద చెయ్యి వేసి చూసి "జ్వరం లేదే" అన్నారు

"ఏం లేదమ్మా! కాస్త తలనొప్పిగా వుంది కాస్త పడుకుంటాను" అంది ఇంకా తల్లి ఏం ప్రశ్నలు వేస్తుందో అని నిద్ర వస్తున్న దానిలా కళ్ళు మూసుకుని మరేం మాట్లాడకుండా ఆవిడ వెళ్ళిపోయింది కాసేపు అలా దొరలి మళ్ళీ లేచి ఏదో పుస్తకం పట్టుకుని పడుకుంది పుస్తకం చేతిలోవున్నా మనసు మాత్రం ఎక్కడో వుంది రవీంద్ర రేడియో వేసినట్టున్నాడు తెలుగు పాటలు వస్తున్నాయి అప్పుడే రెండున్నర దాటిందన్న మాట. ప్చ్ అనుకుంది పుస్తకం గుండెలమీద పెట్టుకుని కళ్ళు మూసుకుని పడుకుంది అలాగే పావుగంట అయేసరికి రవీంద్ర పిలుపు వినిపించింది. ఆమెకి లేవాలని లేదు అలాగే పడుకుంది — కాని ఈసారి పిలుపు ఇంకా గట్టిగా వినిపించడంతో లేచి బయటకి వచ్చింది మెట్ల మీద నించుని "ఏమిటి?" అంది "నీకు ఫోను మనోరమ పిలుస్తోంది"

"దానికి పనీపాటు లేదు" అని విసుక్కుంది అన్నగారిని ఏమీ అనలేక

ఫోను పట్టుకుంటే కాళ్ళు పీక్కుపోయినా, భోజనం సగంలో ఆపి వచ్చినా, చదువుకుంటూ లేచి వచ్చినా అలా ఫోనుకే అంటుకుపోయే చెల్లెనా అన్నట్టు విచిత్రంగా చూసేడు రవీంద్ర.

"హలో!"

"హలో! మంజూ గుడ్ న్యూస్ నేను అడక్కపోయినా నాకు చాకోబార్ అయిస్‌క్రీం ఇప్పిస్తావని తెలుసు టికట్లు దొరికేయి రెడీ అవు"

"మనూ! రియల్లీ!" ఆమె గొంతులో ఆశ్చర్యం, ఆనందం పోటీ పడుతున్నాయి చిరాకెటు ఎగిరిపోయిందో! "ఆఁ ఆఁ జాగ్రత్త అక్కడ కుర్చీమీద కూర్చో" అన్న మనోరమ మాటలకి కోపం తెచ్చుకోక "చాల్లే హాస్యం తొందరగా రెడీ అవు" అంది

"మైగాడ్ అప్పుడే రెడీ అవాలా టైవ్ ఎంతైందనుకుంటున్నావు? మూడుంపావు అయినా నేనెందుకు రెడీ అవడం నువ్వు ఇప్పుడే మొదలెడుతావు కాబోలు మేకప్పు వెళ్ళు కాని ఆ వేళకి తెమిలిపో నేను అయిదున్నరకి మీ ఇంటిదగ్గర వుంటాను"


"సరే! ఇంతకీ ఎలా దొరికేయి టికట్లు?"

"మన శ్యామల లేదూ! దానిది మ్యూజిక్ కాలేజీ వాళ్ళకి ఫ్రీ పాసు ఇచ్చేరు ఒకదానిమీద ఇద్దరు వెళ్ళొచ్చుట కాని తీరా అది వెళ్దామను కునేసరికి ఇవాళ అనుకోకుండా దానికి పెళ్ళి చూపులకి ఎవరో వస్తున్నారు ఎవరికేనా కావలిస్తే ఇచ్చెయ్యమని వాళ్ళ తమ్ముడిచేత పంపించింది"

"మనం అదృష్టవంతులమే మనూ! అనుకోకుండా టికెట్స్ దొరికేయి" ఆమె సంతోషంతో పొంగిపోతోంది అక్కడే వున్న రవీంద్ర వారి సంభాషణ కొంత విని మిగిలినది వూహిస్తూ వుండడంవలన "టికట్లు దొరికి నట్టున్నాయి" అన్నాడు అతను మామూలుగానే అన్నా మంజుల ఎందుకో తత్తరపడింది మామూలుగానే వుండడానికి ప్రయత్నిస్తూ "ఆఁ దొరికేయి శ్యామల పంపించిందిట" అంది

మంజులకి తన గదిలోకి వెళ్ళేక ఏం చెయ్యాలో తోచలేదు అయిదు నిముషాలు అలా





వర్షించని మేఘం

కూర్చుంది తరవాత లేచి బీరువా దగ్గరకి నడిచింది సాయంత్రం ఏ చీర కట్టుకోవాలి అనుకుంటూ తనకున్న చీరెలన్నీ తీసి చూడసాగింది ఆమెకి ఆ క్షణంలో తను ఏ చీర కట్టుకున్నా ఒకటేనని అంతమంది జనంలో ఎవరో తెలీని తనను అతను చూడడని గుర్తు రాలేదు

ఎంత నసుగుతూ తయారైనా చాలా తొందరగానే తయారైపోయింది మధ్యాహ్నం దాకా మన్ను తిన్న పాములా పడివున్న కూతురు సడన్‌గా లేచి బొంగరంలా తిరుగుతూ హుషారుగా తయారైపోతూ వుంటే పార్వతమ్మగారు ఆశ్చర్యంగా చూసేరు ఏమిటో ఈ కాలం పిల్లలు? ఏ క్షణం ఎలా వుంటారో చెప్పలేముకదా అనుకున్నారు

అయిదున్నర అవుతూ వుండగానే మనోరమ వచ్చినా ఎంతో ఆలస్యంగా వచ్చినట్టనిపించింది మంజులకి అయినా ఏమీ అనలేదు ఏమైనా అంటే మనోరమ తనని బ్రతకనివ్వదని

వాళ్ళు అక్కడికి చేరేసరికి హాలంతా జనంతో నిండిపోయి వుంది మ్యూజిక్ కాలేజీ వాళ్ళకి సాధారణంగా కాస్త ముందురే సీట్స్ ఇస్తారు అందువలన వీళ్ళకి పెద్ద ఇబ్బంది అవలేదు. నాటకాలు డాన్సులు లాంటి వాటికి తప్ప ఇలాంటి ప్రోగ్రామ్స్‌కి ఎక్కువ జనం రారనుకునే మంజుల ఆ జనం చూసి ఆశ్చర్యపోయింది మనోరమ పక్కనే తెలిసినమ్మాయి వుంటే ఏదో మాట్లాడుతోంది ఇంతలో ''ఇక్కడికి ఎంతో ఉత్సాహంతో విచ్చేసిన ప్రేక్షకులకి మా నమస్కారములు. మీరు కొన్నిక్షణాలు ఓపికపడితే మాకార్యక్రమంప్రారంభం చేయబోతున్నాము మీరంతా నిశ్శబ్దంగా వుండి తుది వరకు మా ప్రోగ్రాం విని ఆనందించి మమ్మల్ని కూడా ఆనందపరచవలసిందిగా కోరుతున్నాం'' అన్న అనౌన్స్‌మెంట్ వినిపించింది మంజుల సర్దుకుని కూర్చుంది ఆమె దృష్టి స్టేజిపైనే వుంది. నిజంగా రెండు క్షణాల్లోనే తెర లేచింది స్టేజిపైన మధ్యగా ఒక యువకుడు కూర్చుని వున్నాడు తెల్లని పైజామా లాల్చీలలో వున్న అతను స్ఫురద్రూపి అందమైన వాడూ అని చూడగానే చెప్పొచ్చు అతను కళ్ళకి రంగు కళ్ళద్దాలు ధరించేడు వొత్తైన నొక్కుల జుత్తు ఆ కూర్చోవడంలో కూడా ఒక ఠీవీ. తను వూహించిన దాని కంటే బాగున్నాడు అనుకుంటూ మనోరమ వైపు చూసింది మంజుల. ఆ చూపులో కించిత్ గర్వం చూసావా ఇప్పుడేమంటావు అన్న సవాల్ వుంది

''కంగ్రాచ్యులేషన్స్ మంజూ! నిజంగానే హీరోలా వున్నాడు మీ రాధాకృష్ణ'' అంది ఆమె చెయ్యి పట్టుకుని వూపేస్తూ మెల్లగా గుసగుసలాడుతూ మనోరమ

కార్యదర్శి మైకు దగ్గరకు వచ్చి పరిచయ వాక్యాలు పలికేడు ''ఇంతకుముందు చాలాసార్లు మీరంతా శ్రీ రాధాకృష్ణగారి స్వరమాధుర్యాన్ని ఆస్వాదించే వున్నారు. ఆయన గురించి ఏం చెప్పినా సూర్యునికి దివిటీ చూపించడం లాటి ప్రయత్నమే. ఇంత చిన్న వయసులో ఆయన గడించుకున్న పేరు ప్రఖ్యాతులు ముదావహం ఇక నేను ఎక్కువసేపు విసిగించటం భావ్యంకాదు మనమంతా గాన మాధుర్యంలో ఓలలాడుదాం'' అని అతను స్టేజి దిగిపోయేడు. రాధాకృష్ణకి పూలమాల వేసేరు అతను కూర్చుని సభకు నమస్కారం చేసి ''మీ అందరి ఆదరాభిమానాలే నన్ను ఇక్కడిదాకా తీసుకుని వచ్చేయి ఏ కళాకారుడైనా ముందుకి రావడానికి అతనికి అతని అభిమానుల ప్రోత్సాహం అండదండలులభించాలి. అసలు అతను ఒక గమ్యం చేరుకోవడానికి అవే కారణం అవి లేనినాడు ఏ కళాకారుడూ ఏమీ చెయ్యలేడు నన్ను ఇంతగా అభిమానించి ప్రోత్సహిస్తున్న మీ అందరికీ నా కృతజ్ఞతాభివందనలు'' అని వినయంగా నమస్కరించి గొంతు సవరించుకుని ఆలాపన మొదలుపెట్టేడు ప్రథమంగా గణపతి స్తుతి చేసి తరువాత కొన్ని కీర్తనలు అష్టపదులు పాడేడు ఆఖరున భావగీతాలు తను పాడదల్చుకున్నాననీ, మరికొన్ని ప్రేక్షకులు కోరినవీ పాడేడు అన్నీ ఒకదానిని మించి ఒకటి వున్నాయి ఏది గొప్పో చెప్పలేనంత గొప్పగా పాడేడు తమని తాము మరచిపోయి విన్నారు ప్రేక్షకులు ''ఆఖరున నేను మరొక పాట పాడి ఈనాటికి శలవు తీసుకుంటాను. ఇది నాకు చాలా ఇష్టమైన పాట మీకు కూడా నచ్చుతుందనే ఆశిస్తున్నాను'' అని ఒక క్షణం ఆగేడు

ఏం పాడతాడా అని ప్రేక్షకులతో పాటు మంజుల కూడా ఎదురు చూడసాగింది.

పి లు పు

ఇంధనం బండికి
సమకూర్చలేని వాడికి
ఎందుకు బండి?

పట్టెడన్నం ఆకలికి
సంపాదించలేని వాడికి
ఎందుకీ శరీరం?

శ్రమజలాల నోడ్చి
క్షేత్రాన్ని పండించమని
రక్తాన్ని చిందించియైనా
వ్యక్తిగా నిలువమని
పంచభూతాలు మనిషికి
పిలుపు నిస్తున్నాయి

— కాణిపాకం లింగన్న

అతను ''వర్షించని మేఘమునే నేను ఓ చెలీ'' అని ఎత్తుకోగానే కరతాళ ధ్వనులు మిన్నుముట్టాయి ''అబ్బ ఈ పాటని ఇష్టపడేవారు ఇంత మంది వున్నారన్నమాట,'' అనుకుంది మంజుల కుర్చీలో కాస్త ముందుకి వంగి శ్రద్ధగా వినసాగింది పాట ముగిసేసరికి ఎందుకో ఆమె కళ్ళనిండా నీరు ఆ గీతంలో ఏదో తపన, ఆవేదన వున్నాయి భావంలో ఆర్ద్రత గుండెల్ని తాకుతుంది అది అతని గుండెలోంచి వచ్చిందా అన్నంత సహజంగా వుంది ఇంచుమించు అక్కడవున్న వారంతా అదే పరిస్థితిలోవున్నారు

మనం వెళ్ళి అతన్ని అభినందించి వద్దామా అన్న మనోరమ మాటలకు మవునంగానే తలూపింది ఇంతలో స్టేజిమీదికి అధ్యక్షులు వచ్చేరు. ఆయన రాధాకృష్ణని కాసేపు పొగిడేరు ఆ తరువాత మ్యూజిక్ కాలేజీ ప్రిన్సిపాల్‌గారు స్టేజిపైకి వచ్చేరు అసలు ఈ ప్రోగ్రాం అరేంజ్ చేసింది మ్యూజిక్ కాలేజీవారే ఆయన మైక్ దగ్గరకి వచ్చి గొంతు సవరించుకున్నారు

''నేడు శ్రీ రాధాకృష్ణగారు ఇక్కడికి విచ్చేసి తన అపురూపమైన స్వరలహరిలో మనని ఓలలాడించి మనని ఆనందపుటంచులని తాకేట్టు చేయడం మన అదృష్టం ఆయన ఇంతకు ముందు చాలా ప్రోగ్రామ్స్ ఇచ్చి అఖండమైన పేరు ప్రఖ్యాతులు గడించేరు మన మ్యూజిక్ కాలేజీ వారిని సత్కరించాలని నిశ్చయించుకుని వారిని ఇక్కడికి ఆహ్వానించడం జరిగింది వారు మా అభ్యర్థనని త్రోసి పుచ్చకుండా వచ్చినందుకు మా కృతజ్ఞతలు చంద్రునికో నూలుపోగు అన్నట్టు మా చిన్న కానుకని వారు స్వీకరిస్తారని ఆశిస్తాను'' ఆయన ఏదో పాకెట్ కరతాళ ధ్వనుల సందట్లో అతని దగ్గరికి వెళ్ళి అందించేరు

అతను అది అందుకుని,ఆయనకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపి ప్రేక్షకులకికూడా నమస్కరించి తన చేతిలో పాకెట్‌ను తన ప్రక్కనే కూర్చున్నతని చేతిలోపెట్టేడు ప్రక్కనతను లేచి చేయి అందించగా తనుకూడా లేచి అతన్ని అనుసరించేడు మంజులకి మనోరమకి అంతా అయోమయంగా వుంది ఒకరి సహాయంతో నడవడం, నడకలో తడబాటు ఇవన్నీ ఏదో అపశృతిని సూచిస్తున్నాయి. ఇంతలో ఎవరో వెనక మెల్లగా అనుకుంటున్న మాటలు చెవిన పడ్డాయి

''భగవంతుడు ఎంత నిర్దయుడో చూడండి ఇంత అందమైన రూపం, ఇంత విద్య, కళాపిపాస అన్నీ ఇచ్చి బదులుగా ఆ దృష్టి లాగేసుకోవాలా? పాపం మొదటినించి గ్రుడ్డివాడు కాదట''

ఆ పై మాటలు ఇక మంజులకి వినిపించలేదు కళ్ళముందు ప్రపంచమంతా గిర్రున తిరుగుతున్నట్టనిపించింది ఆమె మనోరమ చేతిని గట్టిగా పట్టుకుంది ★

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

కె. ఏ. — మచిలీపట్నం

ఆశకీ కోరికకీ ఏమిటి తేడా ?

★ కోరికతీరే అవకాశం కలది. ఆశ అంతు లేనిదీను

కొన్ని ప్రశ్నలకి సమాధానాలివ్వడానికి ఆరుద్రగారితో సంప్రదిస్తారనుకుంటా ?

★ అలా అనుకోవడం చాలా పొరపాటు... అచ్చుకి ముందు నా రచనలెవరూ చదివే అలవాటు లేదు మా యింట. (పైగా నా కూతురైతే కథచ్చయిందానదు! డబ్బొచ్చిందా? అంటుంది!!)

మనిషి చేతులు కాలిన తరువాతనే ఎందుకు ఆకులు పట్టుకోడానికి ప్రయత్నం చేస్తాడు ?

★ ఎవరి అనుభవం వారికి గుణపాఠంగా తోస్తుంది కనుక —

తల్లితండ్రులు పిల్లలను ప్రేమించినంతగా, పిల్లలు వారిని ప్రేమించరెందుకు !

★ ప్రేమిస్తూనే వుంటారు కాని—పరిస్థితులా ప్రేమ అద్దం మీద దుమ్ము కొట్టిం చేస్తాయి. చూడాలంటే తుడిచి చూడవచ్చు— అదీ — తమకూ పిల్లలు కల్గాక !

తగులపెట్టేముందు శవంపై బట్టలు తీసేస్తారట — ఎందుకు ?

★ మనిషి వాటితో రాలేదుకద ! ఎలా భూమ్మీదకి వచ్చాడో — అలాగే పంపడం — ధర్మం దుస్తులెందుకు ? స్మశానంలో దొంగిలించడానికా ? !

ఎమ్. ఎస్. ఎమ్. — సికింద్రాబాదు

ఒక్క మగజాతిని విమర్శించడంలో తప్ప మీ సమాధానాలు మిగిలిన విషయాల్లో బాగుంటాయి. ఆడదాని కష్టాలకి మగవాడే కారణం అనడం ఏమీ బాగాలేదు.

★ కాదా ?! నేనలా అన్నానా !?

మీవాళ్ళు మీ పెళ్ళి కట్నం యిచ్చి చేశారని విన్నాను ?

★ ఎప్పుడు ? ఎవరు చెప్పారు? త్వరగా చెప్పండి—ఎంతిచ్చారో అంతకంతా రాబట్టాలి !! (ఈ రోజుల్లోలాగా అప్పుడు డబ్బే సర్వం అని అనుకోడం నేను వినలేదు !)

పూర్ణశ్రీ — ఆలూరు

మీ కుమార్తె లలితారుద్ర ఏం చదువుకుంది ? మీలాగా నవలలు ఏమైనా రాస్తూంటుందా ?

★ సైకాలజీలో బి ఏ. చేసింది నాలా కాకుండా తనలాగే నవలలూ, కవిత్వం కూడా రాస్తుంది కవికీ రచయిత్రికీ పుట్టింది కదా !

ఆర్ . ఎమ్. ఎన్. ఆర్. — అంబుసోలి

కలలు కళ్ళు కంటాయా ? మనసా ?

★ మనసే — నిద్రలోనే కదా కలలు కనేది ? . కొంపతీసి పగలే కలలు కంటున్నారా?

టి. ఎస్. — జబల్‌పూరు

చదువుకున్న స్త్రీ సోషల్‌గా వుండడం మంచిదా ? రిజర్వ్‌డుగా వుండడం మంచిదా ? (వివాహమైన స్త్రీ)

★ సోషల్‌గా వుంటే — చూశావా చదువుకున్నది ! అనీ లేకపోతే — చూశావా చదువుకున్నావనీ ! అని బుగ్గలు నొక్కుకుంటారు. అంచేత మనకి ఎలా తోస్తే అలా వుండడమే — సరైనది

టి.ఎ.వి.ఎల్. — ఎమ్మిగనూరు

నేటి యువతరానికి మీ సందేశం ?

★ యువతరానికి సందేశాలతో పనిలేదు

ఆర్ .ఆర్. — ఎమ్మిగనూరు

మీరు స్త్రీ పక్షపాతి అని చాలా మంది అంటారు కాని వాస్తవాలను నిష్పక్షపాతంగా విమర్శిస్తారని నా అభిప్రాయం.

★ థాంక్యూ మీరూ స్త్రీకనక సత్యాన్ని గ్రహించారు

వెంకట్ — ఉరవకొండ

నస్త్రీ స్వాతంత్ర్య మర్హతి అన్నాడు మనువు. ఎందుకూ ?

★ తన అధికారానికి దెబ్బ అని !

టి. ఎస్. ఆర్. — చాగల్లు

వరకట్నాన్ని వ్యతిరేకించే మీరు ఆరుద్ర గారిని ఏమీ కట్నం యివ్వకుండానే పెళ్ళాడారా మీ అమ్మాయిలకుగాని అబ్బాయిలకుగాని కట్నం లేకుండానే పెళ్ళి చేయికలరా— చేశారా ?

★ నా పెళ్ళికి నేను పట్టుమని ప రూపాయలు కర్చుపెట్టలేదు. మీరు నమ్మకపో నేను చేయకల్గిందేంలేదు. కట్నం లేకుం ఇద్దరమ్మాయిలకి పెళ్ళిళ్ళు చేశాం. ఒక పెంపు కొడుక్కి చేశాము. చాలా ? ఉట్టినే ఛాలెంజి పారేయిగానే సరికాదు

ఎ. ఎన్. ఆర్. — ఆదవాని

పదిమందికి పంచేకొద్దీ పెరిగేది ?

★ విజ్ఞానం (లేక అప్పు ?!)

సి. కె. ఎన్. — ఆదోని


మీకు జాతకాలపై నమ్మకంవుందా ?


★ లేదు.

కలలపై మీకు నమ్మకం ఏమిటి? కలల ఎందుకు వస్తాయి ?

★ కలలు నా కిష్టమే — అందులోనా నా కిష్టంలేనివారిని యిష్టమొచ్చినట్లు తిట్టు తున్నట్టు, హింసిస్తున్నట్టు వస్తే ఆహా అనుకుంటాను—ముఖంమీద ఎలాగా ఏం చేయిలే కనీసం కలలోనైనా—కోరిక తీరితే బాగుంటుం కద—అన్పిస్తుంది

ఎందుకు వస్తాయి? అంటే ఏం చెప్పాలి ? తీరని కోరికలపట్ల తీవ్రమైన ఆలోచనల వల నవాలా? అజీర్ణం వల్ల నవాలా అర్థంకాదం లేదు. ఇక ఫ్రాయిడ్ చెప్పే కబుర్లు వింట భయం వేస్తుందికూడా అందుకే—నాన్నమ్మలు చెప్పేదే నయం—అజీర్ణం వల్ల! రాత్రి లైట్‌గా తిని పడుకుంటే సరి ★





(గత సంచిక తరువాయి)

ఇద్దరూ అతని స్కూటర్ ఉన్న చోటుకి నడవసాగేరు

"ఇవాళ త్వరగా రమ్మని చెప్పింది అమ్మ మర్చేపోయాను"

"ఫరవాలేదులెండి! ఆలస్యమయినా ఈ రోజు ఎంతో గొప్పరోజు మనిద్దరికీ!"

ఆమె చేతిని తన చేతిలోకి తీసుకుని నడువ సాగాడతను

ఇద్దరూ స్కూటర్ దగ్గరకు చేరుకున్నారు

ఆమె చేతినలాగే పట్టుకుని ఆమెను దగ్గరకు లాక్కున్నాడతను

పూర్తిగా అతని కౌగిట్లో ఒదిగిపోయిందామె

అతని స్పర్శ వింతగా ఉంది శరీరమంతా ఇంతకు ముందెన్నడూ అనుభవించని అలజడి

కంపిస్తోన్న ఆమెను మరింత గాఢంగా గుండెలకు హత్తుకున్నాడతను

"సావిత్రీ!"

"ఊ!"

"ఎంత బాగుంది ఇలా"

ఆమెకు ఏదో తెలీని లోకాల్లో తేలిపోతున్నట్లుంది

దూరంగా ఓ కారు లైట్లు దగ్గరకొస్తూ కనిపించడంతో అతని కౌగిలి విడిపించుకుందామె

స్కూటర్‌మీద ఆమె ఇంటికి సమీపంలో డ్రాప్ చేశాడతను

"రేపు ఆదివారం కదా! మీ ప్రోగ్రాం ఏమిటి?"

"మీ గురించి ఆలోచిస్తూ కూర్చోవడమే!"

"అలా ఆలోచిస్తూ కూర్చునేబదులు నాతో గడపొచ్చుగా?" ఆమె నవ్వింది

"మీ ఇష్టం!"

"అయితే ఎన్ని గంటలకొస్తారు?"

"మధ్యాహ్నం — రెండింటికి"

"ఇంటి కొచ్చేస్తారు కదూ?"

"ఓ"

అతను వచ్చేశాడు

రూమ్‌లో ప్రసాద్ అతని కోసమే ఎదురు చూస్తున్నాడు అతని బట్టలన్నీ సూట్‌కేస్‌లో సర్ది రడీగా ఉంచాడు

"ఎక్కడికిరా ప్రయాణం?" ఆశ్చర్యంగా అడిగాడు కృష్ణ

"మా ఫాదర్ టెలిగ్రామిచ్చార్రా!"

"ఏమని?"

"అర్జంటుగా హైద్రాబాద్‌లో ఉద్యోగంలో జాయినవ్వమని"

"అదేమిటి? పరీక్షలవలేదుగా?"

"ముందు ఉద్యోగంలో జాయినయి తర్వాత పరీక్షలు రాయవచ్చని అనుకుని ఉంటారు"

కృష్ణ దిగాలుపడిపోయాడు

"ఊహు! ఇదేం బావుండలేదురా! ఇద్దరం కలసి ఒకేసారి వైజాగ్‌నుంచి మకాం ఎత్తేయవచ్చని అనుకున్నాను"

"ఏం చేస్తాం!"

"కానీ ఇంత హఠాత్తుగా నీకు ఉద్యోగం ఎందుకు వెదకాల్సివచ్చింది?"

"నాకో అనుమానం ఉంది అదేంటంటే మా అంకుల్‌ఒకాయన ఆమధ్య మన ఇంటి కొచ్చాడు మేమిద్దరం మాట్లాడుతోండగా మధ్యలో చంద్రకళ నీకోసం వచ్చింది బహుశా ఆ విషయం ఆయన మా ఫాదర్ దగ్గర వాగేసి ఉంటాడు మా ఫాదర్‌కి మనిద్దరం కంబైన్డ్‌గా పరీక్ష తప్పిన రోజునుంచీ అసలే అనుమానంగా ఉంది మన కారెక్టర్‌మీద కనుక రెండు రెళ్ళు నాలుగని లెక్క వేసుకుని తన ఫ్రెండ్స్ ఎవరి దగ్గరో ఉద్యోగం లాగించేసి ఉంటాడు"

కొద్దిసేపు సోఫాలో కూర్చుని ఆలోచనల్లో మునిగిపోయాడు కృష్ణ

"అయితే ప్రయాణం ఎప్పుడు?"

"రాత్రికి కోణార్క్‌లో వెళ్తున్నాను"

రాత్రి రైలు టైమయే వరకూ ఇద్దరూ కబుర్లు చెప్పుకుంటూనే గడిపేశారు ప్రసాద్‌తో పాటు తనూ స్టేషన్‌కి చేరుకున్నాడు కృష్ణ

"పరీక్షలవగానే నువ్వూ హైద్రాబాద్ వచ్చెయ్యకూడదురా?"

"ఏమిటి? ఈ స్వర్గం వదిలి ఆ నరకంలోకి రావాలా!" నవ్వుతూ అన్నాడు కృష్ణ

"నువ్వెక్కడుంటే అక్కడే స్వర్గం తయారు చేసుకుంటావుగా!"

"కొత్తది రడీ చేసుకోవాలంటే బోలెడు టైమ్ పడుతుందిరా నాయనా!"

ప్రసాద్ కూడా నవ్వేశాడు

ట్రైన్ వెళ్ళిపోయాక ఇంటికి తిరిగి వచ్చాడతను

అప్పటికే టైమ్ మూడున్నరయిపోయింది

మంచం మీద పడుకున్నాడు గానీ నిద్ర పట్టటం లేదు

వెంటనే ఫోన్ తీసుకుని ఎక్స్చేంజ్‌కి డయల్ చేశాడు

చంద్రకళే మాట్లాడింది

"హలో"

"ఎన్నిగంటల వరకూ డ్యూటీ?"

"మై గాడ్— మీరా?"

"నేను కాకుండా ఇంకెవరయినా ఫ్రెండ్స్ ఉన్నారా ఏమిటి గొడవ!" నవ్వుతూ అన్నాడతను

"ఛీ! అదికాదు!"

"మరెందుకంత ఆశ్చర్యం!"

"ఇంత రాత్రివేళ నేనెందుకు గుర్తు కొచ్చానా అని!"

"ఎందుకో గాని — నువ్వు అర్జంటుగా కావాలనిపిస్తోంది"

"నేనేం చాక్‌లెట్ అనుకున్నావా— తినాలని

జరిగిన కథ—4 : కృష్ణ, ప్రసాదు స్నేహితులు కృష్ణ తనో డాక్టరుగా ఆ హాస్పిటల్ సిస్టర్‌కు చెప్పి తన పేషంటు ఒకామెకు ఇంజక్షన్ చేయడానికి ఆమెను రమ్మని వేడుకుంటాడు. కృష్ణ అన్న సీతారామయ్య వస్తున్నట్లు టెలిగ్రాం ఇస్తాడు సిస్టర్ కృష్ణ ఇంటికి వస్తుంది కృష్ణ విచ్చలవిడి ప్రవర్తనకు ప్రసాద్ చికాకు చెందుతాడు తమ్ముడు అనుభవిస్తున్న ఆడంబరమైన జీవితాన్ని చూసి సీతారామయ్య ఆనందిస్తారు. ఎలాగయితేనేం తను వేస్తున్న వెధవ వేషాలేమీ తన అన్న కంటబడకుండా మేనేజ్‌చేసి అతన్ని బస్ ఎక్కించేస్తాడు కృష్ణ తనకు పెళ్లి కుదిరిందని, ఆ తర్వాత నీ దగ్గరకు రానని ఖచ్చితంగా చెప్పేస్తుంది, చంద్రకళ కృష్ణతో నిదానంగా మార్గరేట్‌ను తన సహజ వాక్చాతుర్యంతో తన దారిలోకి తెచ్చుకుంటాడు ఆ తర్వాత తన పాత స్నేహితురాలు రాజేశ్వరి వచ్చి తన దాహం తీర్చుకొంటుంది ఆమె వెళ్లిన తర్వాత సావిత్రి దర్శనం సావిత్రికి తన స్నేహితుడి ఇండస్ట్రీలో అతనిద్వారా తనే జీతం ఇచ్చే మాట మీద ఉద్యోగం ఇప్పిస్తాడు కృష్ణ కృష్ణ సావిత్రిని ప్రేమిస్తున్నానని చెపుతాడు అతని తత్వం తెలీని సావిత్రి తనూ అతనిని ప్రేమిస్తున్నట్లు చెపుతుంది

పించినప్పుడల్లా రక్కున నోటో వేసుకోడానికి!'' నవ్వుతూ అందామె

''ప్లీజ్ ! డ్యూటి అవగానే రాకూడదూ?''

''ఊహూ! అవగానే కుదరదు ఓసారి ఇంటికెళ్ళి తరువాత వస్తాను.''

''చంద్రా – ప్లీజ్ ''

ఆమె ఓ క్షణం మౌనంగా ఉండిపోయింది

''వస్తున్నావ్ కదూ! ఫోన్ పెట్టేస్తున్నాను.''

''సరే –''

''థాంక్యూ –''

''ఎందుకంత గాబరా పడ్డావ్ ?''

ఆమెను తన గుండెలకు హత్తుకున్నాడతను


''ఎంత సేపయింది వచ్చి ?''

''అయిదు నిమిషాలయింది ... ''

''మరి అప్పుడే నన్ను లేపలేదేం ?''

''పోనీలే పాపం నిద్రపోతున్నావని జాలి వేసింది. ఇంటికి వెళ్ళిపోదామని అనుకున్నాను గానీ మళ్ళీ మనసొప్పలేదు .. ''

ఆమెను అమాంతం తన చేతుల్లో ఎత్తుకుని పక్కగదిలోకి నడిచాడతను మరో రెండు గంటల తర్వాత ఆమె వెళ్ళిపోయింది



''ఎందుకనండీ ?''

''వాడు ఊరెళ్ళిపోయాడు–''

''ఎందుకనండీ ?''

''నోర్మూసుకుని పోరా! అవన్నీ నీకెందుకు–'' విసుక్కున్నాడు కృష్ణ వాడు వెళ్ళిపోయాడు

ఫోన్ పెట్టేసి మంచంమీదనుంచి లేచి కూర్చున్నాడతను.

గదిలో అటూ ఇటూ పచార్లు చేయ సాగాడు ఆమె రావడానికింకా చాలా టైముంది. టేప్ రికార్డర్ ఆన్ చేశాడతను

కుర్చీలో కూర్చుని పాటలు వింటూనే నిద్రలోకి జారిపోయాడు. మీద ఏదో బరువు పడ్డట్టయి ఉలిక్కిపడి కళ్ళు తెరచిచూశాడు తన వళ్ళో కూర్చుని కిలకిలా నవ్వుతోంది చంద్రకళ.

ఆ తరువాత నిద్రకు ఆగలేకపోయాడతను ఎంతసేపు నిద్రపోయాడో అతనికే తెలీదు.

కాలింగ్‌బెల్ వదలకుండా మోగటంవల్ల నిద్ర మెలకువ వచ్చింది లేచి వెళ్ళి తలుపు తీశాడు.

కుర్రాడు హోటల్నుంచి టిఫిన్ కారియర్ తెచ్చి లోపల పెట్టాడు.

''ఇవాళ్టినుంచీ ప్రసాద్‌కి భోజనం అవసరం లేదురా! నా కొక్కడికే తేవాలి! తెల్సిందా ?''

తలుపులు మూసేసి పడుకోబోతుండగా మళ్ళీ కాలింగ్ బెల్ మోగింది. తలుపులు తెరిచే సరికి సావిత్రి చిరునవ్వుతో లోపలికొచ్చింది

ఆమెను చూసేసరికి అతని నిద్రమత్తంతా వదిలిపోయింది ఆరోజు ఆమె అందం విద్యుం భించినట్లుంది అంతకు ముందెప్పుడూ చూడని అలంకరణ

''ఏమిటి ? పొద్దునుంచీ ఇంక నిద్ర లేవనే లేదా మీరు ?'' నవ్వుతూ అడిగిందామె



కొట్టాయం (కేరళ) నించి ప్రచురింపబడే మళయాళ వార పత్రిక 'మంగళం' వారు ఏర్పాటు చేసిన వరకట్నరహిత సామూహిక వివాహాలు ఇటీవల కొచ్చిన్‌లో కేరళ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ కె కె నరేంద్రన్ ఆధ్వర్యంలో నిరాడంబరంగా జరిగాయి నవవధూ వరులని చిత్రంలో చూడవచ్చు

అతను మాట్లాడకుండా తలుపులు మూసి ఆమె దగ్గరకొచ్చి ఆమెను కౌగిట్లోకి తీసుకున్నాడు

"వదలండి మీ ఫ్రెండ్ లేరా ఇంట్లో?" వదిలించుకోడానికి ప్రయత్నిస్తూ అందామె

"ఎవ్వరూ లేరు లెండి! మీరేం భయపడ నవసరం లేదు—" మరింత గాఢంగా ఆమెను కౌగలించుకుంటూ అన్నాడతను

ఆమె సిగ్గుపడిపోయింది

"సావిత్రీ! ఇవాళ ఎంత అందంగా ఉన్నారో మీకు తెలుసా? పిచ్చెక్కిపోతోంది నాకు"

"అందం రోజు రోజుకీ మారిపోతుందా ఏమిటి?"

"అందరి సంగతీ ఏమోగానీ మీ అందం మాత్రం పౌర్ణమిరోజు వెన్నెల లాగుంది"

"మీరు కవిత్వం కూడా మాట్లాడతారా?" నవ్వుతూ అందామె

"మీరు వద్దంటే మానేస్తానులెండి" ఆమె పెదాల మీద ముద్దు పెట్టుకుంటూ అన్నాడతను

అతని పెదాల స్పర్శ శరీరమంతా విద్యుత్ ప్రవహింప చేస్తున్నట్లయింది అతని గుండెలకు మరింత గాఢంగా హత్తుకు పోవాలనీ, అతనిలో ఐక్యం అయిపోవాలనీ కోరిక ఊగించి వేస్తోంది

అతని కౌగిలి బిగుసుకుపోతోంది శరీరం నిలువెల్లా దహించుకుపోతోంది

ఊపిరందటంలేదు

ఛటుక్కున అతని కౌగిలి నుంచి బలవంతంగా విడిపించుకుందామె

అతను ఆమె వేపు ఆశ్చర్యంగా చూశాడు

"ఎందుకలా దూరంగా వెళ్లిపోయారు?"

"నాకేమిటోగా ఉంది"

అతను నవ్వాడు

"అలా ఉండకూడదా?"

ఆమె సిగ్గుపడి చూపులు మరల్చేసుకుంది

అతనామెను సమీపించి అమాంతం చేతుల్లోకి తీసుకుని పక్కగదిలో కెళ్లాడు

జీవితం—సెంటిమెంట్

మంచం మీద అతని కౌగిట్లో స్పృహలేని దానిలా నలిగిపోసాగిందామె

ఆ ఆనందంలో ఎంతసేపు గడిచిపోయిందీ ఇరువురికీ తెలీదు

అతను తన దుస్తులు తొలగించబోతూంటే హఠాత్తుగా స్పృహలోకొచ్చిందామె

"వద్దండీ!" అంది కంగారుగా అతన్ని తన చేతో పట్టుకుంటూ

"ఎందుకని?" మత్తుగా అడిగాడతను

"ఇప్పుడే ఇలా వద్దు"

"ఏం?"

"నాకిష్టంలేదు"

"మనం ఈ ఆనందం అనుభవించకూడదా సావిత్రీ?"

"ఊహూ నా ఉద్దేశం అదికాదు"

"మరి?"

ఆమె మాట్లాడలేదు అతని పెదాలమీద సున్నితంగా మొద్దుపెట్టుకుని చిలిపిగా నవ్వింది

"చెప్పు సావిత్రీ! ఎందుకు వద్దంటున్నావ్?"

"దీనికో సమయం ఉందికదా?" నెమ్మదిగా అందామె

అతనికి అర్ధమయింది

ఆమె పెళ్ళి గురించి మాట్లాడుతోంది ఒక్కసారిగా చిరాకు కలిగిందతనికి పానకంలో పుడకలాగా ఇలాంటి సమయంలో పెళ్ళి ప్రసక్తి తేవడం చాలా విసుగు కలిగిస్తుంది

"ఏమిటా సమయం?" తనకేమీ అర్ధం కానట్లు అమాయకంగా అడిగాడతను

"మీకు తెలీదా?"

"ఊహూ — ఏమిటది?"

"అదే — మనం పెళ్ళిచేసుకున్నాక"

అతను కావాలని నవ్వాడు

"ఓస్ అదా!"

"అవునా, కాదా?" అడిగిందామె

"దానికీ, దీనికీ సంబంధం ఏమిటి సావిత్రీ!" ఆమె కళ్ళమీద ముద్దు పెట్టుకుంటూ అడిగాడతను

"నిజంగా చెప్పండి! ఈ రెండిటికీ సంబంధం లేదా?"

"అంటే మన ప్రేమ కేవలం పెళ్ళికోసం ఏర్పరుచుకున్నదా?"

ఆమెకేం చెప్పాలో తెలీలేదు

"అలా అని నేననలేదుగా!"

"మరి నీ మాటల అర్థం ఏమిటి?"

"నేనలా అనడం లేదు — మనం ఆవేశ పడడం మంచిది కాదంటున్నాను అంతే!"

"ఎందుకని?"

"పెళ్ళి కాకుండా" అని సిగ్గుపడి ఆగిపోయిందామె

"ప్రేమకూ పెళ్ళికీ తేడా ఉంది సావిత్రీ!"

"ఏమిటది?"

"ప్రేమ అనేది పెళ్ళికోసమని ఏర్పడదు! మన మధ్య ఏర్పడ్డ ప్రేమను పెళ్ళి శాశ్వతం చేయగలుగుతుంది అనుక్షణం ఒకరినొకరు అంటిపెట్టుకుని ఉండే అవకాశం కల్పిస్తుంది ఒకరంటే ఒకరికున్న ప్రేమను జీవితాంతం తెలియజేసుకునేందుకు మార్గం అది అంతేగాని అది ప్రేమకు అవరోధం కాకూడదు సావిత్రీ!"

"మీరన్నది నిజమే! కాని"

ఆమె మాటలు పూర్తి కానీకుండా ఆమె నోటిని తన పెదాలతో మూసి వేశాడతను

కొద్ది క్షణాలసేపు ఆ మైకంలోనే మునిగిపోయింది సావిత్రి

"సావిత్రీ! పెళ్ళి చేసుకోలేకపోయినంత మాత్రన మనం మనసులనూ, మన ప్రేమనూ, మన కోరికలనూ చంపుకోకూడదు ప్రేమ అనేది మనకు మనం కోరుకున్నంత ఆనందం కలుగజేయాలి గానీ మనకు అశాంతి, అసంతృప్తి కలుగజేయకూడదు అవునా, కాదా?"

"ఊ!"

"అందుకే ప్రేమకూ పెళ్ళికీ ముడిపెట్టకూడదంటాను సావిత్రీ! ఈ రెండూ ఒకదానికొకటి సంబంధంలేని విషయాలు చాలామంది

రెండింటినీ సమన్వయం చేయడానికి ప్రయత్నించి నానా బాధలూ పడుతూంటారు. పెళ్ళి జరగక పోయేసరికి పిచ్చోళ్ళవటం, ఆత్మహత్యలు చేసు కోవడం.. '

"ఏమో కృష్ణా ! మీరెన్ని చెప్పినా వివాహం గురించి ఆలోచించకుండా ఇలా చేయడం తప్పనే నా అభిప్రాయం !"

కృష్ణకు మళ్ళీ చిరాకు పుట్టుకొచ్చింది.

తను ఇంతగా నచ్చజెప్తున్నా ఇలా మూర్ఖత్వం చూపుతోంటే ఎవరేం చేయగలరు?

అలా అని ఆమెను వదిలేయడంకూడా జరగని విషయమే వ్యవహారం ఇంత దూరం వచ్చాక అనుకున్న విధంగా జరగడం కష్టమేమీ కాదు. కాకపోతే ఆమెకు మరింత నమ్మకం కలిగించాలి ! మరింత ఆసక్తి కలిగించాలి మరింత ఉద్రేకపరచాలి ! అందుకు మరికొంత టైమ్ పడుతుంది. ఇన్ని రోజులు, ఇంత డబ్బు ఆమె కోసం వృధాచేసి ఇప్పుడు చిరాకుపడితే ప్రయోజనం ఏముంది ?

ఆమెను తనమీదకు లాక్కుని ముద్దు పెట్టుకున్నాడతను

"చూడు సావిత్రీ ! నువ్వు నన్ను అర్థం చేసుకోవడంలేదు. నేను పెళ్ళికి వ్యతిరేకంగా మాట్లాడడంలేదు నిజానికి ప్రేమించుకున్న వాళ్ళకి పెళ్ళి జరిగితే అంతకంటె ఆనందం ఇంకేముంటుంది ?"

అతని మాటలు పరవశం కలిగించా యామెకి.

అతని గుండెలమీద తలవాల్చి పడుకుంది

"మనం అందుకు ప్రయత్నిస్తే సాధ్యపడదా కృష్ణా !"

"పెళ్ళి చేసుకోవాలనే ఏ ప్రేమికులయినా అనుకుంటారు సావిత్రీ ! కానీ ఒకోసారి ఏవేవో అడ్డంకులొస్తాయ్ ! అప్పుడు అనుకున్నట్లుగా వివాహం చేసుకోవడం సాధ్యం కాదునుకో ! అలాంటి పరిస్థితి వస్తే మనకెంత బాధ కలుగుతుంది ?" సావిత్రి మొఖంలో మెరుపు కనిపించింది.

"అదే కృష్ణా నేనూ చెప్పేది ! అది మానసికమయిన బాధే అయితే ఎలాగోలా భరించ వచ్చు జీవితాంతం మానసికంగా కోలుకోలేక పోవచ్చు కానీ శారీరకంగా ఒకటయాక, పెళ్ళి జరగకపోతే ఎంత దారుణమో మీరే ఆలోచించండి! అనుక్షణం చిత్రవధే ! ఒకవేళ అది మరోవిధంగా దారితీస్తే .. అప్పుడు తలెత్తుకుని నిలబడే ధైర్యంకూడా ఉండదు అందరి దృష్టిలో మలకన ! అవమానం ! అందుకే మనమూ తొందరపడకూడదు ! ఈ కొద్ది సేపటి సుఖం కోసం జీవితాంతం పశ్చాత్తాప పడే పరిస్థితి రాకూడదు .. "

కృష్ణకు ఆమె పట్టుదలా, తనను తాను దుపులో ఉంచుకోగల సామర్థ్యం అర్థమయి నాయ్. సావిత్రి సాధారణమయిన యువతికాదు ఆమె తనూహించిన దానికన్న ఎక్కువ ఆలోచనా శక్తి ఉన్న పిల్లే ! పరిశీలనాశక్తీ, తెలివితేటలూ— అన్నీ ఉన్నాయ్.

మిగతా అందరి అమ్మాయిలనూ లోబరచు కొన్నట్లు ఈమెను శారీరకంగా ఉద్రేకపరిచి లోబరచుకోవడం అంత తేలిక కాదు. బహుశా అసాధ్యమేమోకూడా !

చాలాసేపు ఇద్దరూ మౌనంగా ఉండి పోయారు.

గదంతా చీకటి అలుముకుపోయింది క్రమంగా.

"అమ్మో ! టైమెంతయింది ?" అతని కౌగిలినుంచి విడివడి లేచి నిలబడుతూ అందామె

అతను వాచి చూసి "ఎనిమిది !" అన్నాడు నవ్వుతూ.

"అబ్బ! అప్పుడే నేను వచ్చి ఆరుగంటలయి పోయిందా ?"

"అయితే ఏం ?"

"ఇంక ఇంటికెళ్ళిపోవాలి .."

"అప్పుడేనా !"

"అవును ! ఇంచుమించుగా రోజూ ఆలస్యంగా వెళ్తూంటే మా అమ్మ అనుమాన పడుతోంది.. "

"మీ నాన్నగారేమంటున్నారు ?"

"మా నాన్నగారు లేరుగా ! మా చిన్నప్పుడే పోయారు..."

"ఓ ! అలాగా ! మరి మీ మదర్ జాబ్ చేస్తారా ?"

"ఉహూ లేదు..."

"అయితే మీకు ఆధారం ఎవరు ?"

"ఎవరూ లేనట్లే ! మా మామయ్య ఒకాయన మాకు కొంత సహాయం చేస్తూంటారు..."

"ఎక్కడుంటారాయన ?"

"శ్రీకాకుళంలో ."

"మీ అమ్మకు మీరొక్కరేనా, ఇంకె. రయినా ఉన్నారా ?"

"నేనూ, మా చెల్లెలూ—అంతే ! అందు నేను చదువుమీద ఆశ పెట్టుకోకుండా ఉద్యోగ కోసం ప్రయత్నిస్తోంది మా మామయ్య క్కూడా పాపం పిల్లలున్నారు ఎంత కాలమ మాకు సహాయం చేస్తాడు ?"

"నిజమే !"

"సమయానికి మీరు సహాయం చేయబట్టి కొంతవరకూ సమస్య పరిష్కారమయింది గానీ ఏదొక పర్మనెంట్ జాబ్ దొరుకుతేగాని సెటిల్ అవడానికి అవకాశం దొరకదు—"

"దొరక్కుండా ఎక్కడకుపోతుంది లెండి ! యు ఆర్ యాన్ ఇంటెలిజెంట్ గాళ్—" ఆమె నవ్వి అద్దం ముందు నిలబడి డ్రస్ సరిజేను కుంది.

"వెళ్తున్నాను .."

అతనూ ఆమెతోపాటు బయటికొచ్చాడు.

"పదండి! స్కూటర్‌మీద డ్రాప్ చేస్తాను. మళ్ళీ ఎప్పుడు దర్శనం ?"

"రేపు సాయింత్రం. ."

"కానీ ఇలా రాగానే వెళ్ళిపోతాననకూడదు."

"రేపు ఎంత ఆలస్యంగా వెళ్ళినా ఫరవా లేదు. ఆఫీసులో లేటయిందని చెప్పవచ్చు."

నవ్వుతూ అందామె.

"అయితే రేపు బీచ్ కెళ్ళవచ్చుకదా "

"ఓ ! మీరెక్కడికి రమ్మన్నా రడీయే !"

స్కూటర్‌మీద ఆమె ఇంటిదగ్గర డ్రాప్ చేశాడతను.


"గుడ్‌నైట్.. "

"గుడ్‌నైట్..." ఇంట్లోకి వెళ్ళిపోయిం దామె.

అతను తిరిగి గదికొచ్చేశాడు

చాలాసేపు నిద్రపట్టలేదు.

ఇంకా సావిత్రి ఇంట్లో ఉన్నట్లే అనిపిస్తోంది.



ఎంత అద్భుతమయిన అందం ఆమెది ?

చూస్తున్నకొద్దీ చూడాలనిపిస్తుంది ఆమె ళ్లోకి

అందుకే ఆమె ఆకర్షణనుంచి బయటపడ పోతున్నాడు తను

ఆమె ఎంత మొండిగా ప్రవర్తిస్తున్నా సను బుజ్జగించడానికి ప్రయత్నిస్తున్నాడు

ఆమె ఇంకెన్నోరోజులు తనను ప్రతిఘటించ ు తనకు తెలుస్తూనే ఉందావిషయం

తన కౌగిట్లో తనను తను అదుపులో ్చుకోడానికి ఎంతో ప్రయత్నించడం తను పెడుతూనే ఉన్నాడు

మర్నాడు సాయంత్రం సరిగ్గా అయిదు టలకల్లా వచ్చేసింది సావిత్రి

"ఓ అరగంటముందే వచ్చేశారేమిటి ?" శ్చర్యంగా అడిగాడతను

"పనేమీ లేదుకదాని ముందేబయల్దేరాను"

అతను నవ్వుకున్నాడు

ఆమె ఇంచు మించుగా దారిలో కొచ్చినట్లే ఃరోజయినా తన కోరిక నెరవేర్చుకోడానికి యత్నించాలి

ఆమెను తన కౌగిట్లో బంధించి ముద్దు ట్టుకున్నాడతను

ఆమె బొమ్మలా అతని చేతుల్లో ఒదిగి ండిపోయింది

"సావిత్రీ! మనం పెళ్లి చేసుకుందామా ?" న ఆఖరి మంత్రం ప్రయోగిస్తూ అడిగాడతను

"ఈ ప్రశ్నకు నేను సమాధానం ప్పాలా ?"

అతనితోపాటు మంచం మీదకు వంగిపోతూ ందామె

"పోనీ ఈ ప్రశ్నకయినా సమాధానంచెప్పు ! ను నిన్ను ఎంతో గాఢంగా ప్రేమిస్తున్నానన్న మ్మకం నీకుందా ?"

"ఆ నమ్మకం లేకపోతె మీకింత దగ్గరవు ానా ?"

జీవితం — సెంటిమెంట్

ఆమెను తనలో ఐక్యం చేసుకోవాలన్నంత గాఢంగా తనకేసి హత్తుకున్నాడతను

"సావిత్రీ! మనం తప్పకుండా పెళ్లి చేసుకుందాం! ఎలాంటి అడ్డంకు లెదురొచ్చినా, ఎంత ఆలస్యమయినా మనం ఒకటవాలి! సరేనా ?"

ఆమె హృదయం ఆనందంతో పొంగి పోయింది

"నిజంగా అలా జరుగుతుందా ?" పరవ శంతో అడిగింది

"అంటే జరగదన్న అనుమానం ఉందా ?"

"నాకింకే అనుమానం లేదండీ! ఎలాంటి పరిస్థితిలోనయినా మన వివాహం జరుగుతుందని ప్రామిస్ చేయండి"

"నీ పెదాల మీదే ప్రామిస్ చేస్తాను !" అంటూ ముద్దు పెట్టుకుని "ప్రామిస్" అన్నాడతను

"నన్ను ఎప్పటికీ మీకు దూరం చేయరు కదూ ?"

"నేనంతటి కసాయి వాడిలాగా కనపడు తున్నానా సావిత్రీ ?"

"అది కాదండీ! నేను ఇంతకు ముందు నాకు తెలిసిన అమ్మాయికి జరిగిన ఓ సంఘటన చూశాను అప్పటి నుంచీ భయం!"

"ఏం జరిగింది ఆమెకి ?"

"ఇలాగే ఒకతనిని ప్రేమించింది అతనితో లేచిపోయి కొన్నాళ్ళు సంసారం చేశాక అతను ఆమెను వదిలి పారిపోయాడు ఆ తరువాత ఆమె పొందిన పరాభవం, అనుభవించిన నరకం, ఇవన్నీ చూస్తే నాకు వణుకు పట్టుకొచ్చింది నిజానికి వాళ్ళు పొందిన అవమానాల కంటే, సర్వస్వమని నమ్ముకున్న వ్యక్తి మోసం చేస్తే కలిగే బాధ భరించలేనిది — అందుకే నేను ఎప్పటికీ అలాంటి పరిస్థితికి రాకూడదను కున్నాను —"

కృష్ణ నవ్వాడు

"సావిత్రీ! మనుషులందరూ ఒకటిగా ఉంటారంటావా ?"

"అందరి సంగతీ ఏమోగానీ మీరు మాత్రం అందరిలాంటి వారు కాదండీ! ఎంతో మంచి వారు"

"మన ప్రేమమీద అంత నమ్మకం ఉన్నప్పుడు— మనం పూర్తి ఆనందాన్ని ఎందుకు అనుభవించకూడదు ?" ఆమె మెడమీద ముద్దు పెట్టుకుంటూ అన్నాడతను

ఆమె జవాబివ్వలేదు

అతని తలను తన గుండెలకు హత్తుకుంది

"సావిత్రీ !"

"ఊ !"

"ఇంక మనం మరోలోకంలోకి వెళ్దామా ?"

ఆమె అభ్యంతరం చెప్పలేదీసారి

రాత్రి పదిగంటల వరకూ మరోలోకంలోనే ఉండిపోయారిద్దరూ

"ఇంక వెళ్తాను కృష్ణా! మరీ ఇంత ఆలస్యంగా ఎప్పుడూ ఇంటికి వెళ్ళలేదు" ఆందో ళనగా అందామె

"భయమెందుకు ? రెండు నిముషాల్లో మీ ఇంటి దగ్గర డ్రాప్ చేస్తాను" అన్నాడతను చిరునవ్వుతో

ఇద్దరూ స్కూటర్‌మీద ఆమె ఇల్లు చేరుకున్నారు

"రేపు వస్తున్నారా ?" అడిగాడతను

"ఊహూ! రోజూ ఆలస్యమయితే అమ్మకు అనుమానం కలుగుతుంది"

"అయితే మళ్ళీ ఎప్పుడు ?"

"వచ్చే ఆదివారం —"

"ఊహూ! అన్ని రోజులా ? కుదరదు !"

"పోనీ ఎప్పుడు రమ్మంటారో మీరే చెప్పండి !"

"రేపు !"

"అయ్యో — ఇప్పుడేగా రేపు రానని చెప్పాను ?"

"ఏం ఫరవాలేదు ఓ పని చేద్దాం! నేను రేపు పొద్దున్న మీ బాస్‌కి ఫోన్ చేసి రేపు నీకు అర్జంటు పని ఉందనీ, కనుక ఆఫీస్‌క రావడం లేదనీ చెప్పేస్తాను. నువ్వు ఆఫీసుకని బయల్దేరి సరాసరి నా రూమ్‌ కొచ్చేసెయ్..."

"... ... ..."

"మాట్లాడవేం ?"

"మీ ఇష్టం ! ఉద్యోగానికేమీ గొడవ రాదు కదా ?"

"ఏమీ రాదని హామీ ఇస్తున్నాగా !"

"ఆయితే, సరే !"

అతను ఇంటికొచ్చేశాడు.

ఇటీవల హైదరాబాదులోని రవీంద్రభారతిలో సుప్రజా కళాక్షేత్రం వారు నిర్వహించిన రాష్ట్రస్థాయి పాటల పోటీలలో గెలుపొందిన గాయనీ గాయకులతో సంస్థ కార్యదర్శి శ్రీ చల్లా సుబ్రహ్మణ్యం, శ్రీమతులు యూస్సీరాణి, పద్మప్రియ, శ్రీ ప్రసాద్‌బాబు, న్యాయనిర్ణేతలు శ్రీ చిత్తరంజన్, శ్రీ నిర్మల్‌కుమార్‌లని కూడా చిత్రంలో చూడవచ్చు



మర్నాడు పది గంటలకల్లా అతనింటికి వచ్చేసింది సావిత్రి

సాయంత్రం వరకూ ఇంట్లోనే గడచి పోయింది

ఆ తరువాత కాసేపు బీచిలో గడిపి ఇంటికి వెళ్ళిపోయిందామె.

రోజులెలా గడుస్తున్నాయో తెలీకుండా రెండు నెలలు గడిచిపోయినయ్.

ఆ రోజు ఆఫీస్‌నుంచి అతనింటికి చేరుకునే సరికి ఇంటికి తాళం కనిపించిందామెకి

రెండు రోజుల క్రితం అతనితో గడిపి నప్పుడు ఈ రోజు సాయంత్రం వస్తున్నట్లు చెప్పింది తను

అయినా అతనెక్కడికెళ్ళాడో తెలీటంలేదు

కొద్దిసేపు అక్కడే నిలబడిందామె

కానీ అతని జాడలేకపోయేసరికి ఇంటికెళ్ళి పోయింది

ఒకవేళ ఏదయినా అర్జంటు పనివల్ల బయటికెళ్ళాడేమో ! లేక ఫ్రెండ్స్ ఎవరితో నయినా సినిమాకెళ్ళి ఉంటాడు

అయినా తను వస్తుందని తెలిసి అలా వెళ్ళి పోవడం నచ్చలేదామెకి

మర్నాడు ఆఫీసు నుంచి కొంచెం త్వరగా బయల్దేరి అతనింటికి చేరుకుంది.

అప్పుడే తలుపు తాళంవేసి ఎక్కడికో బయల్దేరుతున్నాడతను

''హల్లో డియర్ ! కమాన్ '' అంటూ మళ్ళీ తాళం తీసి ఆమెతోపాటు లోపలకు నడిచాడు

''సారీ ! అర్జంటు పని ఒకటి మీదపడింది అందుకని మా ఫ్రెండ్ ఒహతని దగ్గర కెళ్తున్నాను .. '' అన్నాడు ఆమెను దగ్గరకు తీసుకుని

''నిన్నకూడా వచ్చాను '' చిరుకోపంతో అందామె

''నాకు తెలుసు వస్తావని .''

''వస్తే రానీలే — కాసేపు చూసిపోతుంది అనుకుని వెళ్ళిపోయారు ! కదూ ?''

''ఛ ! అలాక్కాదు సావిత్రీ !''

''పోనీ ఇవాళయినా నేను వచ్చేవెరకూ ఉండి ఇలా అర్జంటు పనుందన్న విషయం నాతో చెప్పి వెళ్ళవచ్చుగా !''

''కానీ నేను అయిందింటికల్లా అక్కడ ఉండాల్సొచ్చింది. అందుకని . అయినా నువ్వు అర్థం చేసుకోగలవన్న ధైర్యంతోనే వెళ్తున్నాను ''

ఆమెకు ఆ మాటతో కోపం తగ్గిపోయింది

''ఇంక వెళ్ళిరానా ?'' అడిగాడతను.

సరేనన్నట్లు తలూపిందామె

ఇద్దరూ బయటికొచ్చారు

''మళ్ళీ ఎప్పుడు వస్తారు ?'' అని అతను అడుగుతాడేమోనని ఎదుర్చూసింది సావిత్రి.

కాని అతనేమీ మాట్లాడకుండా స్కూటర్ ఇంజన్ స్టార్ట్‌చేశాడు

ఇ'వేమన' పద్యాలు



నెయ్యి లేని కూడు వియ్యాన కసువది
కూర లేని తిండి కుక్క తిండి
ప్రియములేని కూడు పిండంపు కూడయా
విశ్వదాభిరామ వినుర వేమ.

''నేను మళ్ళీ ఎప్పుడు రా వచ్చు ?'' అసహనంగా అడిగిందామె

''ఈ నాలుగు రోజులూ నేను బిజీగానే ఉంటాను సావిత్రీ ! ఆ తరువాత నేనే నీకు ఫోన్‌చేస్తాను సరేనా ?''

''సరే ''

అతను వెళ్ళిపోయాడు

మొదటిసారిగా అతనిలో ఏదో మార్పు వచ్చినట్లు అనిపించిందామెకి

అక్కడినుంచి బస్‌స్టాప్‌కి చేరుకుని బస్ కోసం ఎదుర్చూడసాగింది

అతనిలో నిజంగా మార్పు వచ్చిందా ?

లేక అంతా తన భ్రమా ?

ఎటూ తేలటంలేదామెకి

ఒకవేళ అతనికి నిజంగానే అత్యవసరమయిన పని ఉందేమో !

ఉన్నాకూడా తనను ఇంతగా నిర్లక్ష్యం చేయడం తనకు అశాంతిగా ఉంది

రోజూ ఆఫీస్‌కెళ్ళి అతని ఫోన్ కోసమే ఎదుర్చూస్తూ గడపడం అలవాటయిపోయిందామెకి

(ఇంకా వుంది)



భానుమతి, సుహాసిని 'మంగమ్మగారి మనవడు'లో



సినిమా

కోడి రామకృష్ణ దర్శకత్వంలో ఎస్ గోపాల్‌రెడ్డి నిర్మించే భార్గవ్ ఆర్ట్ ప్రొడక్షన్స్ ''మంగమ్మగారి మనవడు'' చివరి షెడ్యూల్ జూన్ 10 నుంచి 22 వరకు రాజమండ్రి సమీపాన కడియం, ఉండ్రాజవరం గ్రామాల్లో జరిగింది గణేశ్‌పాత్రో మాటలు, సి నారాయణ రెడ్డి పాటలు, కె వి మహదేవన్ సంగీతం,

"మంగమ్మగారి మనవడు"లో మృదువైన మందలింపు

మల్లి (సుహాసిని)తో స్వప్న లోకంలో విహరిస్తున్న వీరన్న (బాలకృష్ణ) దబ్బున మంచం మీదనుండి కింద పడ్డాడు మరు నిమిషంలో మత్తు మాయమైంది అతను పడ్డ చప్పుడికి మంగమ్మ (భానుమతి) దగ్గరికివస్తూ, ''ఒరేయ్, వీరన్నా! మంచంమీదుండాల్సినవాడివి కిందున్నావేంట్రా?'' అంది నవ్వుతూ

''హా హు అవునూ నేను కింద కెలా వచ్చాను?'' తత్తరపాటును కప్పిపుచ్చుకోడానికి ప్రయత్నించాడు వీరన్న

''ఆఁ కిందా మీదా తెలిసే వయసు కాదురా! మంచమేదో! నేలేదో తెలియలేదన్న మాట! ఒరేయ్, నీకు కస్త తాత పోలిక వచ్చిందిరోయ్! హిహిహి వెనకటికీ — నాకు పెళ్ళికాక ముందులే — మీ తాత జాముచెట్టెక్కి, పిట్టగోడమీదనుంచి పెరట్లోకి దూకి వచ్చేవాడు పెళ్ళయిన తరువాతకూడా ఆ అలవాటు పోలేదు ఒకసారి దొంగనుకుని తన్ని బోయినారుకూడా కాని, ఆయన మగటనాన్ని మెచ్చుకునేవారు,'' అంది హుషారుగా, తన ప్రాయంలో జరిగిన ముచ్చట్లను నెమరువేసుకుంటూ

''మగతనం పిట్టగోడ హహహ!''

వంత పాడుతున్న మనవణ్ని కాస్త కిర్రెక్కించి, వెంటనే వెర్రివాణ్ని చేసింది మంగమ్మ ''ఒరేయ్! వట్టి! ఏం ప్రయోజనం? పిట్టగోడ దూకలేకపోయినా మంచం మీదనుండి కింద పడావ్! ఒరేయ్, అవస్త పడకుండా తాత మర్యాద నిలబెట్టు!''

మామ్మ మందలింపుకు మనవడు సిగ్గుతో మెలికలు తిరిగాడు.

''ఈయనకున్న జబ్బు ఏమిటంటే — సినిమా చూసొచ్చి కథ నాకు చెప్పకుండా పని మనిషికి చెపుతుంటారు డాక్టరుగారు!''



"మహా సంగ్రామం"లో



విశేషాలు

-జి. వి. జి.

కె ఎల్ ధర్ శిల్పం ప్రసాద్‌బాబు ఛాయ కె సత్యం కూర్పు ఆర్ ఎ దొరై ప్రొడక్షన్స్, సురేష్ కుమార్ సహ దర్శకత్వం నెఱపిన ఈ చిత్రంలో గొల్లపూడి మారుతీరావు, అనిత, ఏలేశ్వరం రంగా, దావి కొండలరావు, గోకిన రామారావు ఇతర పాత్రధారులు

కృష్ణ, జయప్రద





'రామాయణంలో భాగవతం'లో చంద్రమోహన్, భానుప్రియ

కృష్ణ, శోభన్‌బాబులు నటించే "మహా సంగ్రామం" తృతీయాధ్యాయం పూర్తి


''జూన్ 11 నుండి 25 వరకు మూడవ షెడ్యూల్ పూర్తి చేశాం,'' అన్నారు డాక్టర్ ఎం తిరుపతిరెడ్డి ఈయన ఎ కోదండ రామిరెడ్డి దర్శకత్వంలో కోటి రూపాయల వ్యయంతో సినిమా స్కోప్‌లో నిర్మించే సంయుక్త మూవీస్ ప్రెస్టేజియస్ చిత్రం ''మహా సంగ్రామం''కు మే 11 నుండి 20 వరకు కృష్ణ, శోభన్‌బాబు, జయప్రద, జయసుధలపై ఊటీలో వివిధ లొకేషన్స్‌లో నాలుగు పాటలను చిత్రీకరించారు ''పాటకో లక్ష చొప్పున ఖర్చయింది,'' అన్నారు సమర్పకులు పి శ్రీధర్ రెడ్డి తెలుగు తెర హేమాహేమీలెందరో పాల్గొనే ఈ చిత్రానికి పరుచూరి సోదరుల రచన, వేటూరి గీతాలు, చక్రవర్తి సంగీతం, వి ఎస్. ఆర్ స్వామి ఛాయ, భాస్కరరాజు శిల్పం, కె వెంకటేశ్వరరావు కూర్పు, కె ధనుంజయ రెడ్డి నిర్వహణ తెర వెనుక హంగులు

చిత్తూరి గణేశ్ దర్శకత్వంలో "మా సంసారం"

''ఆగస్ట్ నుంచి షూటింగ్ నిర్ణయించాం,'' అన్నారు జాగర్లమూడి రాధాకృష్ణమూర్తి. ఈయన కథ, నిర్వహణలో తయారయ్యే విష్ణుప్రియ ఆర్ట్స్ ''మా సంసారం' చిత్రానికి ''కయ్యాల అమ్మాయి–కలవారి అబ్బాయి'' చిత్రం ద్వారా డైరెక్టర్‌గా పరిచయమైన చిత్తూరి గణేశ్ దర్శకత్వం వహిస్తారు గొల్లపూడి సుబ్బారావు నిర్మాత

రాధ 'వసంత గీతం'





"దండయాత్ర"లో శోభన్‌బాబు, జయసుధ

'రా రా జు' లో సుమన్,. శారద, జగ్గయ్య



"రారాజు"లో టీ కప్పులో తుఫాన్

మేజిస్ట్రేట్ రవీంద్ర (జగ్గయ్య) ఇంటికి అతని కాబోయే అల్లుడు ఇన్‌స్పెక్టర్ వేణు (సుమన్) వచ్చారు

"ఏమోయ్! పెళ్ళి దగ్గర పడుతోంది కదా? ఒకవారం రోజులు సెలవుపెట్టి ఇంటి దగ్గర ఉండరాదూ?" అంటూ సలహా ప్రసాదించాడు రవీంద్ర పక్కనే ఉన్న ఆయన భార్య డాక్టర్ పార్వతి "రేపు పెళ్ళయ్యాక హనీమూన్ కోసం ఎలాగూ సెలవు పెట్టాలిగా? ఇప్పట్నుంచే లీవులు వేస్ట్ చేసుకోడం ఎందుకూ?" అంది ముసిముసి నవ్వుతో

వేణు సీరియస్‌గా ఒక కవర్‌ను అందిస్తూ, "ఒక్కసారి ఆర్డర్స్ చూడండి, సార్ రారాజు మీకు తెలుసు కదా? అతను మా డిపార్ట్‌మెంట్‌కు పెద్ద న్యూసెన్స్ అయిపోయాడు అన్యాయంగా మా మామయ్య మస్తాన్‌రావుగారి మీద ద్వేషంతో వాళ్ళ మనుషుల్ని హత్య చేయబోయాడు ప్రభుత్వం అతన్ని విప్లవకారునిగా ప్రకటించింది," అన్నాడు

సినిమా

పార్వతి ఆందోళనగా "ఏమిటి బాబూ అతను చేసిన నేరం ?" అంది.

"ఏదని చెప్పమంటారు ? అతను స్మగ్లర్. దుర్మార్గుడు నేరస్థుడు. పోలీస్ కష్టడీలోంచి తప్పించుకుని, పోలీసుల్ని ముప్పతిప్పలు పెడుతున్న ముద్దాయి," అన్నాడు వేణు.

రవీంద్ర ముఖం జేవురించింది. "అటువంటివాడ్ని షూట్ చేసినా తప్పలేదు."

"ఎగ్జాక్ట్లీ, సార్. ఆ కవర్లో ఉన్న ఆర్డర్స్ అవే రేపు మేము పోలీస్ ఫోర్స్తో అతని స్థావరాన్ని ఎటాక్ చేయడానికి వెడుతున్నాం. అతను తప్పనిసరిగా మమ్మల్ని ఎదుర్కొంటాడు. అవసరమైతే, అతన్ని షూట్ చెయ్యడానికి మీ అనుమతి తీసుకోమని ఐ.జి గారి దగ్గర్నుంచి ఆర్డర్స్ వచ్చాయి," అని వేణు అంటూండగా పార్వతి చెవుల్లో పిడుగులు పడ్డట్లు, పాదాల కింద భూమి కంపించినట్లు అయ్యాయి. ఆమె ముఖం పాలిపోయింది.

మన్య ప్రాంతంలో నిత్య దౌర్జన్యాలకు, అనునిత్యం దోపిడీలకు గురి [illegible] గిరిజనులకు రక్షగా నిలిచి, వారి చీకటి జీవితాల్లో వెలుగు నింపిన ధీరోదాత్తుడైన "రారాజు"గా కృష్ణంరాజు నటించిన విజయమాధవి పిక్చర్స్ "రారాజు" చిత్రాన్ని జి. రామ్మోహన్ దర్శకత్వంలో వడ్డే శోభనాద్రి నిర్మించారు. సత్యనారాయణ, గిరిబాబు, సుమన్, నూతన్ ప్రసాద్, శివకృష్ణ, శివప్రసాద్, శారద, విజయశాంతి, జయంతి, అరుణ, సిల్క్‌స్మిత్, శ్రీలక్ష్మి ఇతర పాత్రధారులు. పరుచూరి సోదరుల మాటలు, వేటూరి పాటలు, జె వి. రాఘవులు సంగీతం, ఎస్. వెంకటరత్నం ఛాయ, భాస్కరరాజు శిల్పం, జి.జి. కృష్ణారావు కూర్పు, వడ్డే రమేష్ నిర్వహణతో వడ్డే కిశోర్ సమర్పించే ఈ చిత్రం జూలై విడుదల

శ్రీ రంజిత్‌కుమార్ హఠాన్మరణం



ప్రముఖ చలనచిత్ర నిర్మాత శ్రీ కామారి రంజిత్‌కుమార్ హఠాత్తుగా గుండెపోటుతో జూన్ 11న హైదరాబాద్‌లో మరణించారు. ఆయన వయస్సు 47 సంవత్సరాలు. తండ్రి, భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు.

శ్రీ రంజిత్‌కుమార్ చక్కని అభిరుచి గల నిర్మాత, స్నేహశీలి. ఆయన చీకటి వెలుగులు, మా ఇద్దరి కథ, నాలాగా ఎందరో, తొలి కోడి కూసింది, చట్టానికి వేయి కళ్లు, లంకెబిందెలు మొదలైన చిత్రాలని నిర్మించారు. 'నాలాగా ఎందరో' చిత్రానికి బంగారు నంది, 'తొలి కోడి కూసింది' చిత్రానికి వెండి నంది అవార్డులు లభించాయి.

శ్రీ రంజిత్‌కుమార్ హఠాన్మరణం పట్ల పలువురు ప్రముఖులు, సహనిర్మాతలు, సినీ పరిశ్రమలోని పలువురు తమ సంతాప సానుభూతులని ప్రకటించారు.



జయసుధ, కృష్ణ "బంగారు కాపురం"

రామకృష్ణ, జయమాలిని, నవ నటి బేబీ ఇండియా లావణ్య తక్కిన ప్రధాన పాత్రలు నిర్వహిస్తున్నారు ఆత్రేయ రచన, రమేష్ నాయుడు సంగీతం, సెల్వరాజ్ ఛాయ, భాస్కర రాజు శిల్పం, పూర్ణప్రజ్ఞ సహదర్శకత్వంతో కృష్ణమూర్తిరాజు నిర్మాణ సారథి "రెండో షెడ్యూల్ మైసూరులో జూలై 1 నుంచి 10 వరకు, చివరి షెడ్యూల్ హైదరాబాద్‌లో ఆగస్టు 21 నుంచి 31 వరకు జరుగుతాయి," అని నిర్మాత డాక్టర్ కె శ్యామలమ్మ తెలిపారు

దాసరి దర్శకత్వంలో కుమార్జీ చిత్రం "మూడిళ్ళపూజారి"

"హీరోయిన్లు ముగ్గురుంటారు," అన్నారు దాసరి నారాయణరావు ఈయన కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, పాటలు సమకూర్చి, దర్శకత్వంతోపాటు నాయక పాత్రను నిర్వహించే పై హాస్యప్రధాన చిత్రం షూటింగ్ త్వరలో ప్రారంభమవుతుంది


భాస్కరరావు దర్శకత్వంలో మోహన్‌బాబు సమర్పించే "గృహలక్ష్మి"

"మోహన్‌బాబు సరసన రాధిక, భానుప్రియ నాయికలు," అన్నారు బి భాస్కరరావు ఈయన స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో ప్రముఖ పారిశ్రామికవేత్త బి అర్ రెడ్డి నిర్మించే బి ఆర్ మూవీస్ "గృహలక్ష్మి" చిత్రం షూటింగ్ మద్రాసు పరిసరాలలో జూలై నెల్లో పూర్తవుతుంది ఈ చిత్రంలో ఇంకా ప్రభాకర రెడ్డి, గిరిబాబు, నూతన్‌ప్రసాద్, రాళ్ళపల్లి కూడా పాల్గొన్నారు ఆత్రేయ రచన, సత్యం సంగీతం, ఆత్మ కూర్పు, పి ప్రకాష్ ప్రొడక్షన్ నిర్వహిస్తున్నారు సమర్పణ మోహన్‌బాబు

ఎ. ఎన్. ఆర్. "సంగీత సామ్రాట్"గా డాక్టర్ కె. శ్యామలమ్మ చిత్రం

"హైదరాబాద్‌లో జూన్ 1 నుంచి 15 వరకు ఫస్ట్ షెడ్యూల్ పూర్తిచేశాం. ఇందులో నాగేశ్వరరావుగారు, నరసింహరాజులమీద చిత్రీకరించిన 'సంగీతం సకల హృదయ సమ్మోహన సంకేతం' అనే ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం, పూర్ణచంద్ కలిసి పాడిన పాట హైలైట్," అన్నారు సింగీతం శ్రీనివాసరావు. ఈయన స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో ఎస్. వి. రెడ్డి సమర్పించే శ్యామలా ఫిలిమ్స్ "సంగీత సామ్రాట్" చిత్రంలో జయప్రద, గుమ్మడి,

'సంగీత సామ్రాట్'లో ఓ సన్నివేశం





రౌడీలకు సవాల్

తల్లి లాంటి వదిన పసుపు కుంకుమలు చెరిపిన హంతకులపై పగబట్టి, ప్రతీకారం తీర్చుకున్న మరది కథ

రజనీకాంత్, రాధ, సుజాత, సిల్క్‌స్మిత నటించిన యాక్షన్ కమ్ సెంటిమెంట్ మూవీ! కథా కథనంలో కొత్తదనం— యాక్షన్‌లో వూహాకందని వేగం సగటు ప్రేక్షకుడ్ని ఆకట్టుకునే అన్ని హంగులున్న చిత్రం ఎ వి సుధాకర్ సమర్పించు—రాఘవేంద్ర ఆర్ట్ మూవీస్ 'రౌడీలకు సవాల్' త్వరలో విడుదలవుతుంది

తుది మెరుగులు దిద్దుకుంటున్న "కిలాడి దొంగలు"

"పూర్తి వినోద చిత్రం రెండు రోజుల పాచ్‌వర్క్‌తో షూటింగంతా పూర్తయిపోతుంది. ఇటీవల మురళీమోహన్, ప్రభలపై ఒక డిస్కో డాన్సును పిక్చరైజ్ చేశాం," అన్నారు శొంఠి వెంకటేశ్వరరావు ఈయన్ని స్క్రీన్ ప్లే రచయిత, డైరెక్టర్‌గా పరిచయం చేసే ఎస్. ఎస్ మూవిటోన్‌వారి కిలాడి దొంగలు చిత్రంలో భానుచందర్ నూతన్‌ప్రసాద్ నాగేష్ పద్మనాభం సత్తిబాబు చిట్టిబాబు కాకరాల ప్రభ రూప్ని గిరిజారాణి రజని పాత్రధారులు కాశీ విశ్వనాథ్ సంభాషణలు రాజన్— నాగేంద్ర సంగీతం బి జనార్దన్ ఛాయ దిలీప్‌సింగ్ శిల్పం గోవిందస్వామి కూర్పుతో డి అప్పారావు నిర్మాత





'జనం–మనం'లో మాదాల రంగారావు, ప్రభ

నమోదు కాబడిన చిత్రాల పేర్లు


కమలా రమణా మూవీస్ ''అర్పిత'', ''త్యాగమిచ్చిన తీర్పు'', లక్ష్మీగణేశ్ మూవీస్ ''దాదా'', శిల్పా ఆర్ట్స్ ''అంకితం'', లక్ష్మీ భవానీ ఫిలిమ్స్ ''24 గంటలు'', వసంత ఆర్ట్ పిక్చర్స్ ''పల్లెటూరి బెబ్బులి'', ధర్మ విజయ

సినిమా

పిక్చర్స్ ''ఇల్లే స్వర్గసీమ'', శ్రీ చక్ర ప్రొడక్షన్స్ ''ఆంధ్ర కేసరి'', పల్లవిదేవి ప్రొడక్షన్స్ ''చట్టంతో చదరంగం'', శ్రీ సత్య చిత్ర ''మనసున్న మనిషి'', శ్రీ సారధి చిత్ర ''బారసాల'', నిర్మల్ పిక్చర్స్ ''భలే రాముడు'', శ్రీ వెంకట లక్ష్మి ఆర్ట్ మూవీస్ ''క్లిక్ క్లిక్ క్లిక్'', విజయలక్ష్మి ఆర్ట్ మూవీస్ ''దొంగ'', రవి కళామందిర్ ''కళింగ నాగు'', శ్రీ లక్ష్మి ప్రసన్న పిక్చర్స్ ''నేరస్థుడు'', స్నేహాలయా మూవీస్ ''ఖబడ్దార్ రాజా''

"ప్రేమ సంగమం"

''టీన్ ఏజ్ లవ్ స్టోరీ'' అన్నారు ఎన్ అంబికేశ్వరరావు ఈయన సమర్పించే విజయాంబికా మూవీస్‌వారి పై చిత్రంలో మురళి, జెమినీగణేశ్ కూతురు జిజీ నాయకా నాయికలు వసంతకుమార్ సంభాషణాలకర్త ఇళయరాజా స్వరకల్పనలో వేటూరి, వీటూరి, గోపి గీతాలు రాశారు తివారి ఛాయ, ఈదుప్పగంటి నాగేశ్వరరావు కూర్పులో సి హెచ్ మోహనరావు, జె వి రామారావు నిర్మించే ఈ చిత్రానికి శ్రీధర్ దర్శకుడు ★




మెచ్చిన ఉద్యోగం నచ్చిన మొగుడు !

బుడాపెస్ట్‌లో శాండర్ అనే వాహాయన తాను నడుపుతూన్న కెయిత్ మారిస్ హోటలులో పని చేయడానికి కేవలం స్త్రీలనే ఎన్నుకుంటూ డట. తనదగ్గర పనిచేయవచ్చిన అమ్మాయిలకు తానే మంచి మొగుణ్ణి చూసి, కట్నమిచ్చి (అక్కడా వుందా !) తానే పెళ్ళి చేస్తాడట. తాను చూసిన వాణ్ణే వొప్పుకోవాలనే నిబంధన వున్నా, నచ్చిన వరుణ్ణి తానే ఎంచి తెస్తాడట. ఖాతాదారులు యిచ్చే టిప్సను యీాయన వో నిధిగా పోగేసి కట్నాలకు ఖర్చు చేస్తాడట. ఈ వసతివల్ల ఆయన హోటల్లో వుద్యోగంకోసం అందమైన ఆడపిల్లలు కోకొల్లలుగా క్యూలో వుంటారట — కాదు మరి !

వ్యాయమైన కోరిక !

సౌత్ ఆఫ్రికాలో విలియమ్ విన్స్టన్ క్విన్ అనే వాహాయన తన భార్య ప్రతిసారి కామ క్రీడకూ తన వద్ద డబ్బు గుంజుతోందని కోర్టుకు ఎక్కితే జడ్జిగారు విచారించి భార్య భర్త వద్ద ఆతనికి తానర్పించిన సుఖానికి డబ్బు ఆడగడంలో తప్పేమీలేదని, మగడు పెళ్ళాన్ని తనకా సుఖం కావాలని అడిగినపుడు అతని కోర్కె చెల్లించ డానికి సిద్ధపడ్డ ఆమె కోర్కె చెల్లించి. డబ్బివ్వడం న్యాయమే అన్నారట. పైగా పురుషుడు సంపాదనపరుడు కనుక అతను యివ్వడం న్యాయమే అని కూడా నొక్కి వక్కాణించారట !



షాలొక్కని షేరి

ప్రేమసరాగాల అంతరాయానికి పసిబిడ్డ బలి !

మహారాష్ట్రకు చెందిన లోధేవాడె అనే గ్రామంలో భానుదాసే దత్తు జాదవ్ అనే అతను తన భార్య గోకులతో వంటింట్లో కూర్చుని ముచ్చటగా ముచ్చటిస్తుండగా ఆమె వొళ్ళోని ఆర్నెలల పసికందు వున్నన ఆమె వొళ్ళోనే మలవిసర్జన చేశాట్ట. దాంతో ఆ జాదవ్ ప్రేమ సరాగాలకు తక్కువంతరాయం కలిగి, దాంతో వచ్చిన ఆవేశంతో ఆ పసికందును ఎత్తి నేలకేసి కొట్టాడట. ఆ పాటుకా పసికందు తల పగిలి అక్కడికక్కడే చనిపోయాట్ట.

ప్రాణం తీసిన సినిమా మోజు !


రామనాథపురంకు చెందిన పెరియసామి గవుండరు కొడుకు 15 ఏళ్ళ ముత్తుకుమార్ తన స్నేహితులతో సినిమాకు వెళ్ళడానికి డబ్బు కావాలని తన తండ్రిని ఆడిగితే ఏడ్వావ్ పోరా అని ఆ తండ్రి కసిరాడట. 'ఎలాగయినా సినిమా చూడాలంటే యింట్లోని ఏ నగో ఎత్తుకొస్తే సరి' అని ఆతనికి స్నేహితులు హితవు చెప్పారట. దాంతో ఆ ముత్తుకుమార్ ఇంటినుంచి పదకొండు కాసుల గొలుసు ఎత్తుకొచ్చాడట. ఆది చూసిన అతన్ని నలుగురు స్నేహితులు ముందు రామేశ్వరం వెళ్దాము అని అతన్ని రామేశ్వరం తీసుకువెళ్ళి, సముద్ర స్నానం చేయించినట్టు అతన్ని సముద్రంలో ముంచి చంపేసి ఆ నగతో చక్కాపోయారట.

వివాహానికి విర్వచనం !

కాలిఫోర్నియా చట్టం వివాహాన్ని వో యిద్దరి సహజీవనంగా నిర్వచిస్తే అక్కడి పౌరులలో అతితెలివైన వారు దానికి పెడార్థం తీసి, ఆడా, ఆడా— మగా మగా కూడా వివాహం చేసుకోవచ్చునని, అంతపనీ చేసి హోమో సెక్స్ విచ్చలవిడిగా ఆరంభిస్తే గవర్నరు ఎడ్మండ్ జి. బ్రవునుగారిది విని, చూసి, యాక్కురారీ అని, అంతతో ఆగక ఏకలింగ మానవులు వివాహం చేసుకోరాదనీ, మగా మగా గానీ, ఆడా ఆడా గాని పెళ్ళి పేరుతో వెర్రి వెర్రి వేషాలేస్తే జైలు పాలవుతారనీ ప్రకటిస్తూ చట్టాన్ని మార్చి పారేశాడట. అహో వో బ్రవున్ — యూవర్ బ్రెయిన్ ...

బంగారు తొట్టిలో స్నానం !

టోక్యోలోని వో అయిదు నక్షత్రాల హోటలు వో వింత ప్రకటన చేసిందట. ''అయ్యలారా, అమ్మలారా ! బంగారు తొట్టిలో మీకు సాన్నం చేయాలనుంటే మా హోటలుకు రండి'' అని. రెండు వందల కిలోల బంగారంతో వో స్నానపు తొట్టెను నిర్మించి ఆ హోటలు వారు వో గదిలో పెట్టారట. ఈ బంగారు తొట్టెలో స్నానానికి జనం క్యూలో వువ్విళ్ళూరు తున్నారట.



అమెరికాలో అమ్మాయిల తల్లిదండ్రుల పాట్లు !

అమెరికాలో పదహారేళ్ళొచ్చిన ప్రతి ఆడపిల్లా కన్యగా మిగలదని, అసలు పసివయస్సులోనే ఆడపిల్లలకు సెక్సు విజ్ఞానపు చౌకబారు పుస్తకాలు, బూతుబొమ్మలు, బ్లూసినిమాలూ అన్నీ చేతికందుబాటులో వుండడం వల్ల పిల్లల మనస్సువాటిపైకి వెళ్ళి, వయస్సు రాగానే వారు ఆవురావురుమంటూ తమ శీలాన్ని సంతోషంగా ఏ స్నేహితునికో అర్పించేస్తున్నారనీ విజ్ఞులు గోలపెట్టున్నారుట. ఆ వయస్సు పిల్లలను ఇంటర్వ్యూల్లో ఏవమ్మడూ నీ శీలాన్ని అలా వో ఫ్రెండుకు ఇచ్చేస్తున్నావుకదా అంటే ... నాకు చాలా యిష్టమైనవాడికి నా దగ్గరున్న అపురూపమైన కానుక యివ్వడంలో తప్పేమి ! పైగా ఇదేం అరిగిపోయేదా, తరిగిపోయేదా అవి తేలిగ్గా అనేస్తున్నారట. ఆడపిల్లల్నికన్న ఆ దేశపు తలిదండ్రులు తమ మానసిక బాధలతో మగ్గిపోతున్నారట. ★

ఫూల్

'విపంచి'



ఎర్రటి పోస్ట్ డబ్బాకేసి ఎంతో ఆశగా, ఆసక్తిగా చూస్తున్నాడు వెంకట్.

అయిదు నిమిషాలనుండి ఆ పోస్ట్ డబ్బాకేసే చూస్తున్నాడతను.

రోడ్డుమీద పోతున్న జనాభా వెంకట్‌కేసి మధ్య మధ్యలో అనుమానపు మొగుళ్ళ చూపులు విసుర్తూ, అరక్షణమాగి వెళ్ళిపోతున్నారు.

ఆ పోస్ట్ బాక్స్ దగ్గర కనీసం మళయాళపు సినిమా పోస్టర్ కూడాలేదు. మరెందుకతను అచట నిలబడినాడు ?

వెంకట్ చేతివాచీకేసి చూసుకున్నాడు. నాలుగ్గంటల ఇరవై ఐదు నిమిషాలయ్యింది. ఇంకో అయిదు నిమిషాలలో పోస్ట్‌మేన్ వచ్చేస్తాడు. లెటర్స్ అన్నీ కలెక్టుచేసి... "తోకా, ఈకా లేని పిట్ట తొమ్మిది సందుల అవతలికెళ్తుంది."

వెచ్చటి నిట్టూర్పు గాఢంగా విడిచి, జనం మధ్యలో కలిసిపోయాడు వెంకట్.

చాలా మంది బోల్డు లెటర్స్ పోస్ట్ చేస్తారు. కొన్నింటికి మాత్రం 'రాయల్ ట్రీట్‌మెంట్స్' జరుగుతుంటాయి. రాయల్ ట్రీట్‌మెంట్స్ అంటే ఏమీ లేవు. సింపుల్‌గా మోచేతిని పోస్ట్ డబ్బాలోనికి పోనిచ్చి లెటర్‌ని జాగ్రత్తగా విడచి, సంతృప్తిపడి, మళ్ళీ మనసూరుకోక సదరు డబ్బామీద మొట్టికాయ వెయ్యటం లాంటివి.

ఇలాంటి మహత్తర కార్యక్రమాలనంతరం కూడా ఆ లెటర్ గమ్యాన్ని చేరుతుందా లేదా అని అనుమానపడటం సహజం.

ప్రస్తుతం వెంకట్ ఆలోచనలు దానికి పూర్తిగా విరుద్ధం. లెటర్ డబ్బాలో వెయ్యని క్షణం, అదెంత త్వరగా గమ్యం చేరితే అంత బాగుంటుందనుకున్నాడు. ఉత్తర మేసిన వుత్తర క్షణం అది పోస్టల్ డిపార్ట్‌మెంట్‌వారి ఇంద్రజాల మహేంద్రజాల చేతివాటానికి లోనయ్యి, చేరక పోతే బాగుణ్ణు అనుకుంటున్నాడు.

కాని అంతలోనే అతడి మనస్సు, ఆ ఆలోచనని పూర్తిగా కొట్టిపడేసింది. 'అమ్మో! ఆ లెటర్ తనెంత కష్టపడి, వ్రాసాడు! నిన్న రాత్రి 'జనరంజని' అంతా ఓపిగ్గా విని, వచ్చిన ఆత్రేయ పాటల్లోని ప్రేమ పదాలన్నింటిని నోట్‌చేసి, ఆ తర్వాత సెకండ్‌షోకి, 'ఏయన్నార్' రొమాంటిక్ సినిమాకిపోయి, ఆ డైలాగ్స్ అన్నీ బట్టీపట్టి... రాత్రంతా నిద్రపోకుండా, సిగరెట్లు తగలేసి, గంటన్నర కష్టపడి, ఈ ప్రేమ లేఖ తయారు చేసాడు. ఇది చేరక పోవటమే" అనుకున్నాడు వెంకట్.

ఆలోచనల నుండి బయటపడి, బజార్లోని జనంకేసి చూసాడు వెంకట్.

'అందాలన్నీ' తీరిగ్గా కబుర్లు చెప్పుకుంటూ, పూలు కొనుక్కుంటూ వెళ్ళిపోతున్నాయి. వారి వెనకే బుద్ధిమంతుల్లా అందాల్ని ఫాలో అవుతున్నారు 'డ్యూటీ' కానిస్టేబుళ్ళు.

కామెంట్ చేయటానికి ప్రయత్నించాడో కొంటె కుర్రాడు. "మేరా దిల్! నువ్వలా పూలు కొంటుంటే, నా 'దిల్' నేనే స్వయంగా పూలు కొనివ్వలేకపోతున్నందుకు నన్ను కోప్పడు తుంది" జేబు దగ్గర భద్రంగా చేతిని వుంచుతూ, డైలాగ్ చెప్పాడా కుర్రాడు. అతడి 'దిల్' కోప్పడటం సంగతేమో కాని, అతగాడి 'అందం' మటుకు నిజంగానే కోప్పడి, చీవాట్లు పెట్టింది.

"అందాలు నిర్దయులు", అది చూసి, అనుకున్నాడు వెంకట్.

"అందాలే కాదు, ఆ హర్నాథ్ కూడా హృదయం లేని వెధవ. ప్రేమ గూర్చి తెలియని ఫూల్."

ఆడవాళ్ళపై 'కామెంట్స్' చేయడమన్నది కుర్రాళ్ళ జన్మహక్కు. ఈ స్వతంత్ర భారత 'డ్యూటీ కానిస్టేబులు'గా తను, తన హక్కును వినియోగించుకుంటుంటే, కోప్పడుతాడా? పైగా 'క్లాసు' తీసుకుంటాడా? వాడేమన్నా బుద్ధుడా, శంకరాచార్యుడా! వాడి బోధ విని తను మారిపోవడానికి ?

వాడే కదూ తనిలా లెటర్ వ్రాయడానికి కారణం. కసిగా పళ్ళు కొరుక్కున్నాడు వెంకట్. "అసలే పోస్టల్ రేట్లు పెరిగిపోయి, ప్రేమికులందరూ ఏడుస్తుంటే, తన చేత డబ్బులు ఖర్చు పెట్టిస్తాడా? రేపీపాటికల్లా గురుడి మొహం అయ్యర్ హోటల్లో పెసరట్టులా మాడిపోతుంది" అనుకుని, నవ్వుకున్నాడు.

ఆటోమేటిగ్గా అతనికి గడియారపు ముళ్ళ క్రింద కరిగిపోయిన 'నిన్న' గుర్తుకొచ్చింది.

నిన్న ఇంచుమించు ఇదే వేళలో—

''హలో హర్నాథ్ ! బావున్నావా !''

ముఖానికి పౌడరద్దుకుంటున్న హర్నాథ్ ప్రక్కకి తిరిగాడు. స్టైయిల్‌గా సిగరెట్ కాలుస్తూ, నిలబడి వున్నాడు వెంకట్.

''హలో ! గుడ్ ఈవెనింగ్ ! ఏమిటీ సంగతులు ?''

''ఏమున్నాయి ! ఈవెనింగ్ కదా, అలా బీచ్ దగ్గరకి పోదామని'' చిద్విలాసంగా నవ్వేస్తూ, అన్నాడు వెంకట్.

''షికారుకా?! ఇవ్వాళే కదా మన ఎగ్జామ్స్ టైమ్‌టేబిల్ వచ్చింది. ఇంకో రెండు నెలలు కూడా లేవు శ్రద్ధగా చదవకపోతే పాసవటం కష్టం.''

''బాబోయ్ ! మహానుభావా ! బుద్ధి తక్కువై కదిలించాను. నాకు తెల్సు నువ్వొట్టి 'బూఢీ' మంటుడవని [వెంకట్ డిక్షనరీలో బాఢీమంతుడనగా ముసలి బుద్ధులున్న వాడని భాష్యం]ఏదోఅడిగాను కనుక ఈ ఒక్కసారికి రా!'' చేతులు జోడిస్తూ, అన్నాడు వెంకట్.

బయల్దేరక తప్పింది కాదు హర్నాథ్‌కి.

బీచ్‌వైపు నడవటం ప్రారంభించారిద్దరూ.

''ఆహా ! ఏ పూర్వజన్మ సుకృతమోగాని, యిలా సాయంకాలపు సౌందర్యాలని వీక్షించే అదృష్టం కలుగుతోంది'' చెప్పాడు వెంకట్.

''నిజమే వెంకట్ ! ఈ సాయం సంధ్య, సాయంకాలపు నీరెండని దూరంగా తరిమికొడ్తున్న నిశీధికాంత,గూళ్లకి చేరుకొంటున్న పక్షులు...''

''స్టాప్, స్టాప్ ! ఆ పక్షుల గొడవ వదిలేసెయ్. ఇలా నేలమీది 'బ్యూటీ బర్డ్స్'ని చూసి, తరించు తండ్రీ !''

''వెధవబుద్ధి, నువ్వునూ ! వాళ్లని చూసి, ఎందుకు మీరలా మారిపోతారో నాకర్థం కావటం లేదు.''

హర్నాథ్ మాటలకి కోపమొచ్చింది వెంకట్‌కి. ''ఇదిగో ! నువ్వెంత తెలుగు బి. ఏ. లయినా యిలా పెద్దన ప్రవరాఖ్యుడి ఫోజులు కొట్టమాకు.

అందాల్ని చూసి, ఆరాధించడానికి, కళాహృదయముండాలి. నువ్వొట్టి జడపదార్థానివి, మళ్లీ నీ జన్మలో ఎప్పడైనా చూడగలవా ఈ అందాల్ని ? ఇలా చూస్తూ పోతుంటే మన 'దిల్'కి ఎంత 'థ్రిల్'గా వుంటుందో ఆలోచించావా ?''

ఏదో అనబోయాడు హర్నాథ్. అతని మాటలకి అడ్డుతగిలాడు వెంకట్. ''నువ్వుండు కాసేపు ఇంద్రధనుస్సు కదిలి వస్తోంది.''

వెంకట్ మాటలకి ఆశ్చర్యపోయి, ఆకాశంలోకి అయోమయంగా చూడసాగాడు హర్నాథ్ ''ఏదీ, ఎక్కడా ఇంద్రధనుస్సు ?''

''ఆకాశంలోనే కాదు, భూమ్మీద కూడా ఇంద్రధనుస్సు లుంటాయి'' దూరంగా వేలితో చూపిస్తూ, చెప్పాడు వెంకట్.

ఫూల్

దూరంగా కొంతమంది అమ్మాయిలు రంగు రంగుల చీరెలు చుట్టుకుని ఏవేవో కబుర్లు చెప్పుకుంటూ కదలిపోతున్నారు.

వెంకట్ ఉద్దేశ్యంలో ఇంద్రధనుస్సు అనగా ఇంతులని భావం.

''ఇంద్రధనుస్సు ఉండేది క్షణకాలమేరా బ్రదర్, అలాంటిదే మీ ''అ. ఆ'' కూడా'' అన్నాడు హర్నాథ్.

''అ. ఆ. నా ?'' ఆశ్చర్యపోయాడు వెంకట్.

''అ. ఆ. అనగా అందాల ఆరాధన. ఇంకా స్పష్టంగా చెప్పాలంటే బీటు కాయటం.

ఎవరో ఒక అందమైన అమ్మాయిని చూసి, ఆ అమ్మాయి అందానికి ఆకర్షించబడి, ప్రేమించామనుకుంటారు. ఆ తర్వాత ఆ అమ్మాయి అంగరక్షకుడి డ్యూటీ చేబడతారు.

ఆ అమ్మాయి ఎక్కడికెళ్తే, అక్కడికెళ్తారు. అలా ఓ ఆరువారాలు గడిపి, తెగించి, లవ్ లెటర్ వ్రాస్తారు. ఆ లేఖ చిత్తుబుట్టకి టిఫెన్ కాబడుతుంది. అంతే, మీ ప్రేమతీగలు తెగిపోతాయన్నమాట. ఆపై దేవదాసు ఫోజు కొట్టి, సిగరెట్లు తెగ కాల్చేస్తారు. మళ్ళీ ఇంకో అమ్మాయికి ... మొదలెడతారు.

కాని ప్రేమన్నది ఒక అపురూప భావన. మీలాంటి వాళ్ళందరూ కలసి, దాన్ని ఖూనీ చేస్తున్నారు. నిజమైన ప్రేమని వెల్లడించడానికి ఎంతో గుండె ధైర్యం కావాలి. ప్రేమించబడటమనేది ఒక వరం'' హర్నాథ్ మాటలకి అదిరిపోయాడు వెంకట్. అంతే కాకుండా, అరికాలి మంట నెత్తికెక్కిందికూడా.

''అరి దుర్మార్గుడా ! నాకే 'ప్రోగ్రామ్' పెడతావా ! మా ప్రేమ గూర్చి నీతులు చెబుతావా ? సరే, కాస్కో'' అని కసిగా అనుకుని,

కాలోరగం..!

గతాన్ని జీర్ణించుకుని
నేటిని కబళిస్తూ—
రేపటికి ఆరులు
చాస్తూ—
సాగిపోతూంది
కాలోరగం—!
అనంత వేగంతో
ముందుకు.

—డి. సి. కేశవరావు

ఖద్యోత విద్యోత మానమండలంబువోలె మండిపడి, 'దుర్గ'కి లవ్ లెటర్ వ్రాయటం మొదలెట్టాడు.

కనకదుర్గ పేరుకి తగ్గట్లుగానే మహాంకాళి. పేరు కొద్దిగా అందంగా లేకపోయినా, మనిషి మాటుకు అందంగానే వుంటుంది. ఆమె అంటే అందరికీ భయమే.

అటువంటి చండీరాణికి, హర్నాథ్ పేరుతో తొావున్నర లవ్ లెటర్ వ్రాసి, పోస్ట్‌లో పడేసాడు ...

ఆ లేఖ రేపు మధ్యాహ్నం కల్లా అందుతుంది. అది అందుకోగానే కనకదుర్గ కళ్ళల్లో 'క్రోధరేఖ' కదలాడి, జలపాతం వలె కదలి, హర్నాథ్‌పై కరాళీ తాండవమాడేస్తుంది.'' కళ్ళల్లో నిప్పులు కురిపించి, హర్నాథ్‌ను ఆర్పేయటం తథ్యం.''

ఎన్నెన్నో వూహించుకొంటూ, ఆ రాత్రి హాయిగా పడుకున్నాడు వెంకట్.

* * *

వెంకట్ ఊహించిన 'రేపు' రానే వచ్చేసింది.

మార్నింగ్ షో ఒక పాత ఇంగ్లీష్ సినిమా చూసి, మధ్యాహ్నం మూడుగంటల ప్రాంతాన కాలేజికెళ్ళాడు వెంకట్.

క్లాస్ మామూలుగానే వుంది. సంచలనం ఏమీ కన్పించలేదు. కనకదుర్గ, హర్నాథ్‌ల కోసం ఆత్రంగా వెదికాయి వెంకట్ కళ్ళు.

వారిద్దరూ ఎక్కడా కన్పించలేదు. ''ఏమయ్యారబ్బా ! ఆఁ ! మనోడి జాతకం ప్రిన్సిపాల్ రాసేస్తున్నాడేమో'' అనుకుని, ప్రిన్సిపాల్ రూమ్ దగ్గరకెళ్ళాడు. అక్కడా ఏమీ సంచలనంలేదు.

ప్యూన్ కొండయ్యని పిల్చి, ''ఇవాళ ఎవర్నయినా డిబార్ చేసారా ?'' అనడిగాడు.

దానికి ప్యూన్ యిచ్చిన జవాబు పూర్తిగా వెంకట్‌ని నిరాశ పర్చింది.

అలాంటిదేమీ ఆరోజు జరగలేదు. మరైతే కనకదుర్గ తన అన్నయ్యతోనో, తమ్ముడితోనో, హర్నాథ్‌ని కొట్టించిందా ? ప్రశ్నించుకుని, ''అలాగే అయివుంటుంది'' అనుకుంటూ, బోటనీ లేబ్ మీదుగా వస్తుంటే, పకపకా నవ్వులు విన్పించాయి.

చటుక్కున తొంగి చూసాడు వెంకట్.

అంతే ! అతడి కళ్ళు బైర్లుకమ్మాయి.

హర్నాథ్, కనకదుర్గ ప్రక్కప్రక్కనే ... ఒకరి వళ్ళు మరొకరికి తగిలేంత దగ్గరిగా నిలబడి, కబుర్లు చెప్పుకుంటున్నారు.

కనకదుర్గ లోగొంతుకతో అంటుంది. ''మిమ్మల్నేనాటి నుండో ప్రేమిస్తున్నా. మీరన్నా, మీ ప్రవర్తన అన్నా నాకు మహా యిష్టం. కాని ఇన్నాళ్ళూ మీ వైపు నుండి ఏమీ చలనం లేదు.

దక్షిణాదిలో రెండవ రామేశ్వరము !



ప్రధాన ఆలయ గోపురం


కడప జిల్లాలో ప్రొద్దుటూరు పట్టణము నానుకొని పవిత్ర పెన్నానది ప్రవహిస్తున్నది ఒకనాడీ ప్రాంతము అరణ్యమయము ఈ ప్రాంతములోనే వెలిసిన అత్యంత పురాతన ఆలయమే "రెండవ రామేశ్వరం"గా ప్రసిద్ధి చెందినది ప్రకృతి శోభలకి ఆలవాలమై మర్రి, మద్ది, మారేడు, సరుగుడు చెట్లతో విశాలమైన ఇసుక మైదానములతోనున్న ఈ ప్రాంతములో, త్రేతాయుగములో శ్రీ రామచంద్రునిచే ప్రతిష్ఠింపబడినదీ శివాలయమునందలి 'శివ లింగము' ఇది ఇసుక లింగముగా ప్రసిద్ధి చెందినది


రావణ సంహారానంతరము శ్రీరాముడు సీతా, లక్ష్మణ, హనుమంతులతో పురోహితుడైన వశిష్టునితో కలిసి పెన్నానది ప్రాంతమున, నది వెంబడే పయనిస్తూ ప్రొద్దుటూరు ప్రాంతానికి చేరేసరికి సూర్యుడు ఉదయిస్తూవున్నాడట

అప్పుడొక మార్జాలము రాముని కాళ్లకడ్డము నడవడము గమనించిన పురోహితుడు దివ్య దృష్టితో తిలకించి, ఆ మార్జాలము రావణుని ప్రేతాత్మగా తెలుసుకుని దానిని సంహరింపుమని కోరగా శ్రీరాముడు బాణముతో ఆ మార్జాలమును సంహరించాడు

పిల్లిని చంపిన పాప పరిహారార్థము శివ లింగాన్ని ప్రతిష్ఠించడానికి శ్రీరాముడు హనుమంతుని కాశికి వెళ్లి శివలింగము తెమ్మని ఆజ్ఞాపించాడు ముహూర్తము దాటిపోతున్నా హనుమంతుడు రాకపోవుటచే ప్రక్కనున్న నదిలోని ఇసుకతో లింగమును చేసి, ప్రతిష్టచేసెను మరికొంతసేపటికి హనుమంతుడు కాశినుండి శివలింగముతో వచ్చి, ప్రతిష్ట జరిగినదని గ్రహించి, రామభద్రునిపై కినుకతో నొకమూల కూర్చొనెను శ్రీరాముడు హనుమంతుని శాంతింపజేసి, ఆయన తెచ్చిన లింగమునుకూడా దాని ప్రక్కనే ప్రతిష్ఠించి, మొదట హనుమంతునిచే తీసికొనిరాబడిన లింగమునకే పూజాదికములు జరుగుతాయని చెప్పగా

పల్లవ రాజులనాటి శిలాశాసనం





గాలిగోపురం

హనుమంతుడు సంతోషమున గంతులు వేసెనట త్రేతాయుగము గడిచి, ద్వాపరము దాటి, కలి యుగము వచ్చిన తరువాత, ఈ ఆలయము కొంచెమభివృద్ధిచెందింది పల్లవరాజులకాలములో ప్రాకారగోపురములు అభివృద్ధి చెందినట్లు శాసనాధారము కలదు కానీ శ్రీరామచంద్రునిచే ప్రతిష్ఠించబడిన మొదటిలింగము రామేశ్వరముగా ప్రసిద్ధిచెంది పూజలందుచుండగా, రెండవ లింగము ప్రొద్దుటూరులోని రామేశ్వరములో రెండవ రామేశ్వరముగా ప్రసిద్ధిచెంది, భక్తుల నాకర్షించుచున్నది

ప్రొద్దు పొడిచెడివేళ మార్జాలమును సంహరించిన ఈ ప్రదేశము ప్రొద్దుటూరుగా అభివృద్ధి చెందినదని స్థల పురాణము చెప్ప చున్నది భారతదేశములో శ్రీరామునిచే విజయ ప్రాప్తికై ప్రతిష్ఠింపబడిన మొదటి శివ లింగము తమిళనాడులోని రామేశ్వరముకాగా, ఆ మహాపురుషునిచే ప్రతిష్ఠింపబడిన రెండవ శివ లింగము ప్రొద్దుటూరు నందలి రెండవ రామేశ్వరముగా నిలిచిపోయినది

— వి. వీరారెడ్డి

ఇన్నాళ్ళకిలా ఆ లవ్ లెటర్ ద్వారా—" ఇంక ఆ తర్వాత మాటలు వినబుద్ధెయ్యలేదు వెంకట్‌కి

*　　*　　*

ఆ రోజు సాయంత్రం వెంకట్ ఒంటరిగా కూర్చుని వున్నప్పుడు, వచ్చాడు హర్నాథ్ "థ్యాంక్యూ బ్రదర్ ! ఎన్నాళ్ళనుండో నేను దుర్గని ప్రేమిస్తున్నాను కానీ చెప్పలేక పోయాను

ఇవాళ 'దుర్గ' తనకొచ్చిన లవ్‌లెటర్ని చూపించింది వ్రాతని బట్టి, నువ్వేనని తెలిసి

అంకితం

ఈ కథకి ఐడియా ఇచ్చిన మిత్రుడు గుర్నాథ్‌కి కృతజ్ఞతలతో — రచయిత

పోయింది ఆఖరకి నాకా పోస్టేజీ ఖర్చు కూడా లేదు ఏమైనా మమ్మల్నిద్దర్నీ ఇలా కలిపినందుకు నీకు నా శతకోటి కృతజ్ఞతలు " ఆ ముక్క చెప్పి, వెళ్ళిపోయాడు హర్నాథ్

కనుమరుగవుతున్న అతడికేసి చూస్తూ, "ఫూల్"ని కసిదీరా తనని తిట్టుకున్నాడు వెంకట్ ★

మంథా వెంకట రమణారావు సీరియల్

ఉదయసంధ్య

సుగుణ కెరటాలకేసి చూస్తోంది. గాలికి ముంగుర్లెగిరి కళ్లలో పడుతున్నాయి. గడ్డాన్ని మొణుకుల మీద ఆన్చింది. ఇసుకని పిడికిట్లోకి తీసుకొని గాలివాలుగా వదుల్తోంది. చీకటి పడింది. బీచంత లైట్లు వెలిగాయి. బీచిని సముద్రం మింగేస్తోంది. ఉన్న బీచి, జాగర్తగా చూసి కూర్చోకపోతే చురుకుతుంది. బహిర్ప్రదేశంగా వాడబడుతోంది. మినర్వాహోలు దగ్గరున్న ఇసక శుభ్రంగానే ఉంది. పడవలు, హార్బరులోకి వెళ్ళడానికని వేచి ఉన్నాయి. లైట్ హవుస్ దీపం తిరుగుతోంది. డాల్ఫిన్ గోస్ దగ్గర పైలట్ పడవ ఆగి ఉంది...ఎవరి పనులు వారివి. పడవలో ఉన్న వాళ్లకి సుగుణ పడవలని చూస్తోందని తెలీదు. వాళ్ల గురించి సుగుణకీ తెలీదు. ఎన్నో కోట్ల భాగాల కింద జీవుడు విభజించబడ్డాడు. ఒక భాగం గురించి మరొక భాగానికి తెలీదు. తెలుసుకొనే అవసరమూ లేదు...

"ఆలస్యం అయింది...క్షమించు!"

సుగుణ ఉలిక్కిపడి తలఎత్తింది...పాల్‌ని చూసి బరువు తగ్గినట్టు నిట్టూర్చింది.

"రావేమో అనుకున్నాను ఏమయింది?"

పాల్ ఆమె ప్రక్కనే కూర్చున్నాడు... "రేపు మీ అమ్మని తీసుకొని పొద్దున్న పదికి కె. జీ. హెచ్. కిరా. నేనుంటాను. బెడ్ దొరికింది టి. బీ. వార్డులో.."

ఆమె కళ్లలో నీళ్లు..."పాల్...నీ రుణం ఎలా తీర్చుకోను! దిక్కూ మొక్కూలేని నాకు..."

"అంతా దేవుడి దయ సుగుణా! క్రీస్తు ప్రభువు కరుణ!" మెడలోని క్రాస్‌ని ముట్టుకున్నాడు.

పాల్ చెయ్యి అందుకొని, కళ్లకద్దుకుంది సుగుణ...పాల్ చేతిని వెనక్కి తీసుకున్నాడు...

(గత సంచిక తరువాయి)

"అదేం పని? మీనాన్న ఇంటికొచ్చేరా?"

"లేదు...నాలుగు రోజులయింది."

"ఆ ఉంచుకున్న దాని ఇంట్లోనే ఉంటున్నారా?" పాల్ గొంతులో కోపం.

"తెలీదు..." సుగుణ చీరకొంగు విప్పి, మంగళ సూత్రాలు తీసి పాల్‌కిస్తూ అంది... "ఇవి అమ్మి ఎంతొస్తే అంత తీసుకరా... అమ్మని చేర్చడానికి డబ్బుండాలి. బ్రాహ్మణ జన్మ ఎత్తినందుకు శిక్ష..." సుగుణకి కన్నీళ్లు ఆగలేదు...వెక్కి వెక్కి ఏడ్చింది...

సుగుణ చెయ్యి తన చేతిలోకి తీసుకున్నాడు. "చిన్నప్పుడు ఇలాగే ఉండేదానివా సుగుణా? ఎంత చలాకీగా ఆడుతూ పాడుతూ పక్షిలా ఎగిరే దానివి? లిల్లీ నిన్ను చూసి ఎంత ఏడ్చుకొనేది... నువ్వు తెల్లగా ఉంటావనీ...దానికన్నా అందమైన దానివనీ, తెలివైన దానివనీ...కాలనీలో నీలాటి పిల్ల లేదనిపించేది...ఈ మంగళ సూత్రాలు మీ అమ్మగారివి. అవి అమ్మడానికి మనకి హక్కు లేదు. డబ్బు గురించి నేను చూసుకుంటాను. మీ తమ్ముళ్లు సరిగ్గా మాట వింటున్నారా?"

"చిన్నవాళ్లు...కష్టం, సుఖం వాళ్లకేం తెలుసు? నాన్న ఇలా అవుతారని ఎవరిమన్నా అనుకున్నామా...ఉద్యోగం పోయింది...తాగుడు వ్యసనం కింద మారింది, రెండో పెళ్లి చేసుకున్నారు...మమ్మల్ని చూడడం మానేసేరు... అమ్మకీ రోగం పట్టుకుంది..." ఏడుస్తూనే ఉంది సుగుణ.

"నీ చదువు యస్. యస్. యల్. సి. తో ఆగిపోయింది ... నమ్మకం ఉంచుకో సుగుణా దేవుడిలో...నా దేవుడే కాని...నీ దేవుడే కాని. వేదాలు చదివి...శాస్త్రాలు చదివి కూడా మీ నాన్న ఇలా అయ్యేడు...అతను చదివినది అతను నమ్మలేదు."

"అమ్మకి నయమౌతుందా పాల్? నాకెవ్వరూ ఇంక పెద్ద దిక్కు లేదు...తమ్ముళ్లని ఎవరు పెంచి పెద్ద చేస్తారు...ఆఖరి చెల్లెలికి ఎవరు పెళ్లి చేస్తారు? ఇదంతా నేను చెయ్యగలిగే దాన్నేనా?"

పాల్ జేబులోంచి పర్సుతీసి ఇరవై రూపాయలు సుగుణకిచ్చేడు... "ఇంటి ఖర్చుకి ఉంచు..."

"నీ దగ్గర మరి డబ్బు తీసుకోను...నీకు నేనెలా తీర్చగలను..."

"అంటే నా అవసరం లేదంటావ్?" నవ్వుతూ అన్నాడు...

"ఇంత దయకి నేను తగను పాల్ ... అమ్మని రేపు తీసుకొస్తాను. ఎడ్మిట్ చేసేక రోజూ వెళ్లడం రావడం మూడుసార్లు రోజుకి ఎలాగా అని ఆలోచిస్తున్నాను."

"నువ్వు ఇంక మీ తిండి పెట్టడానికి వీల్లేదు. డైట్ అంతా వాళ్లు చూసుకుంటారు. గుడ్లు తినకపోయినా, పాలు రొట్టెలూ, బలమైన ఆహారం పెడతారు. మడీ ఆచారం అని కూర్చుంటే అవదు. మా అంకుల్, అంటే మా అమ్మ వేపు మనిషి స్కిన్ స్పెషలిస్టు. మీ అమ్మని చూసే బాధ్యత మాది. ఎక్స్‌రే ఖర్చులూ అవీ మా మిసన్ భరిస్తుంది..." పాల్ అన్నాడు.

"అంటే ? వాళ్లెందుకు భరిస్తారు ?" అర్థం కానట్టు మొహం పెట్టింది.

"మీ అమ్మని మా నాన్నకి దగ్గరి చుట్టంగా ఎడ్‌మిట్ చేస్తాను ... ఉందిలే మాకెక్కడో అత్త ... ఏదయితేనేం మనకి పని జరగడం కావాలి. బెడ్ దొరకడం కూడా వాళ్ల పలుకుబడి మీదే జరిగింది. నీకేమన్నా అభ్యంతరమా ?" పాల్ అడిగేడు.

"నాకేం అభ్యంతరం లేదు. నీకే చెడ్డపేరు రాకూడదు. మా చుట్టాలున్నారు. మేనమామ ఉన్నారు. ఎన్ని ఉత్తరాలు రాసినా ఎవరూ పూటవరసకన్నా జవాబు రాయలేదు."

"నీ షార్ట్‌హేండ్ పరీక్ష రిజల్టొచ్చిందా?"

"వస్తే వెంటనే నీకు చెప్తాను... పాసవతానని నమ్మకం ఉంది ..."

"నీకు టెంపరరీగా పోస్ట్‌లో టైపిస్టు పని వేయిస్తే చేస్తావా? నెలకి వంద ఇస్తారు. అందాకా ఏదో సరిపోతుంది..."

"తప్పకుండా చేస్తాను. ఊరికే కూర్చోడం కన్న ఏం చేసినా నయమే... దగ్గరలో ఎక్కడన్నా దొరుకుతే బాగుణ్ణు."

"ముందు ఇందులో చేరు ... తరవాత చూద్దాం. ఇక్కడ రిఫైనరీ ఏదో ఒస్తుందని వింటున్నాను... కాల్టెక్స్ వాళ్లది ... స్టెనోగ్రాఫర్లు అవసరం ఉంటుంది. అందులో నీకు

జరిగిన కథ—10 : రామం వారాలు చేసుకుంటూ చదువుకుంటుంటాడు. పూర్ణమ్మ ఇంటిలోని వీధి కొట్టులో రామం నివాసం. రామం సెలక్షన్సులో మొదటివాడుగా సెలక్టయ్యాడు. రామం తను పుట్టి పెరిగిన అగ్రహారం వెళుతాడు. రామం కుటుంబ సభ్యులు రామం రాకతో సంతోషిస్తారు. కామయ్యతో రామం చెల్లెలు శారద వివాహం నిశ్చయమవుతుంది. పరీక్షలకు రామం విశాఖపట్నం వస్తాడు. లత రామం దగ్గర లెఖ్ఖలు చెప్పించుకొంటుంది. సుబ్బారావు లిల్లీతో స్నేహం చేస్తుంటాడు.

సులభంగా చూసిపెట్టగలను... నే మంగొస్తాను.. లిల్లీ పిక్చర్‌కి వచ్చింది, సుబ్బడితో కూర్చుంది.''

''ఎవరా అబ్బాయి ?''

''సీతారామయ్య అని ఈ ఊరు లీడింగ్ లాయరుగారి పెద్దకొడుకు. నీకు తెలుసు ...''

''తెలుసు... తెలుసు... వాళ్ల లత నాకు రెండేళ్లు జూనియరు. వాళ్లు మాకెక్కడో దూరం చుట్టాలు... కాని రాకపోకలు లేవు. ఆ పిల్లలకి ఎక్కడలేని గర్వమూనూ ... మాతో మాట్లాడరు.''

''మానవ స్వభావమే అంత. . పద రోడ్డు ఎక్కిస్తాను . '' పాల్ లేచేడు.

సుగుణ పాల్ వెంట వెళ్లింది. రైల్వే కాలనీలో పక్కపక్క ఇళ్లు. ఒకప్పుడు లిల్లీ, సుగుణా క్లాస్‌మేట్సు. తరచు రాకపోకలు వీళ్ల ఇళ్ల మధ్యనుండేవి. జకరయ్యకి పెద్ద ఉద్యోగం అయి పెద్ద క్వార్టర్‌కి వెళ్లిపోయేడు. సుగుణ తండ్రి రామశాస్త్రి రైల్వేలో టిక్కెట్ కలక్టరు. ఎంతో ఆనందంగా రోజులు గడిచిపోయేవి. నాన్న అమ్మని బాగా చూసేవారు. లైన్ నించి రాగానే ఏం కావలిసినా కొని తెచ్చేవారు... డబ్బు చేతిలో బాగా ఆడేది. అప్పుడు ఆరంభం అయింది ఒక నాటకాలవాడితో పరిచయం. నాటకాలలో పడ్డారు. తాగుడు, జూదం, రిహార్సిల్స్ పేర అడ్డమైన ఆడవాళ్ల వెంటా పరిగెత్తడం ... ఆఖరికినాలుగేళ్లయి ఒకపిల్లతో పరిచయం పెంచుకున్నారు. ఇద్దరికీ పదిహేనేళ్ల వ్యత్యాసం వయసు ... బ్రాహ్మణ పిల్లే ... ఇంటికొచ్చి చెప్పేరు దానికి పుస్తె కట్టేసినట్టు ... అమ్మ గోల ... ఏడుపు. ఇద్దరినీ చూసుకుంటానని నాన్న వాగ్దానాలు ... డబ్బు సర్దుబాటుకాక రైల్వే ప్రయాణికుల దగ్గర ఇంకా ఎక్కువగా డబ్బు తీసుకుందుకి ప్రయత్నం ...తక్కినవాళ్లకి వాళ్లవంతు ఇవ్వకుండా...వాళ్లే నాన్నని పట్టించేరు ... ఉద్యోగం పోయింది ఏడాదయి. ఆ రెండో పెళ్లాం ఏదో ఉద్యోగం చేస్తోంది...దాని డబ్బు మీద బతుకుతున్నారు. ఆ పిల్లకి ఇద్దరు సంతతి. ఇవన్నీ చాలనట్టు అమ్మకి టీ. బీ, ఇంటికి అద్దె, వెచ్చాలకి డబ్బులేదు.

పాల్ దేవుణ్ణి నమ్మమంటాడు ... ఎలా నమ్మడం ?

* * *

పాల్ తిరిగి వచ్చేసరికి అపుడే ఇంట్రవెల్ ఇచ్చేరు. లిల్లీ సుబ్బారావు బయటకొచ్చారు. సుబ్బారావు కళ్లు కలలు కంటున్నట్టు లిల్లీని చూస్తున్నాయి. ''కమాన్ లెటజ్ హేవ్



డ్రింక్స్!'' అన్నాడు పాల్ కోకోకోలా ముగ్గురూ తాగేరు

''ఐ ఎస్ అయిపోయాక ఏంచేస్తావ్?'' సుబ్బారావడిగేడు

''మెడిసిన్ చేస్తాను నువ్వూ సైన్స్ గ్రూప్ తీసుకోవలిసింది''

''మా నాన్న లాయరు, అందుకు నేను 'లా' చదవాలి నీ అంకులు డాక్టరు అందుకు నువ్వు డాక్టరు చెయ్యాలి'' సుబ్బారావు లిల్లీ కేసి చూస్తూ అన్నాడు

''నేను మెడిసిన్ పూర్తిచేసేక స్టేట్స్‌కి పోతాను'' పాల్ అన్నాడు

''సుగుణ వచ్చిందా?'' లిల్లీ అడిగింది

తల ఊపేడు ఔనన్నట్టు పాల్.

సుబ్బారావు ఆశ్చర్యపోయేడు ''సుగుణ అంటే హిందువుల పిల్లా?''

పాల్ నిర్లిప్తంగా నవ్వేడు ''బ్రాహ్మల పిల్ల, నీకు దూరపు చుట్టంట''

సుబ్బారావ్‌కి కోపం వొచ్చింది ''డోన్ట్ జోక్ పాల్!''

''జోక్ చెయ్యడం లేదయ్యా పంతులూ, నీకు శక్తుంటే సాయం చెయ్యడానికి ముందుకిరా నెల తిరక్కుండా వాళ్లమ్మ కన్ను మూస్తుంది. షి ఈజ్ సఫరింగ్ ఫ్రమ్ లంగ్ కేన్సర్ సుగుణకి చెప్పకు లిల్లీ! అంకుల్ ఎక్స్‌రేలు చూసి చెప్పేడు తరవాత సుగుణ ముగ్గురు తమ్ముళ్లు, ఒక చెల్లెలితో ఏం కావాలి? ఎవరు సాయపడతారు? మై గాడ్! ఒక్క మనిషికి సాధ్యంకాదు ఆ ఫేమిలీని రక్షించడం''

''తండ్రి చేసిన పాపాలకి పిల్లలు ఎందుకు శిక్ష అనుభవించాలి? నాకదే అర్థం కాదు!'' లిల్లీ అంది

''మనిషి చేసిన పాపాలకి ఏసుప్రభువు శిక్ష అనుభవించలేదా?'' పాల్ అడిగేడు

*　　*　　*

రామం ఇంటికి తిరిగి వచ్చేసరికి తండ్రి దగ్గరనించి ఒక ఉత్తరం వచ్చింది కవరు అందులో ఇలా ఉంది

''రామం ఈ ఉత్తరం అందగానే నేను ఇందులో రాసిన అడ్రస్‌కి వెళ్లు – వాళ్లు మనకి దూరపు బంధువులు రమణమ్మ నాకు వేలు విడిచిన పెదనాన్న కూతురు. అంటే మా నాన్న పెద్దమ్మ మనవరాలు అక్కడే రామశాస్త్రి అని రైల్వేలో ఉద్యోగం అతనికిచ్చి పెళ్లి జరిగింది ఇరవై ఏళ్ళ క్రిందట వాళ్ళ పరిస్థితులు ఏమీ బాగోలేవుట రమణమ్మ పెద్దకూతురు సుగుణ నాపేర ఉత్తరంరాసింది టి బీ ట వాళ్లఅమ్మకి తండ్రి చూడడంలేదుట రోజులుగడవటంలేదుట నేను ఏభై రూపాయలు మనియార్డరు చేసేను అందగానే అది తీసుకవెళ్లి సుగుణకియ్యి పరిస్థితులు కనుక్కో ఏం సహాయం కావాలో తెలుసుకో'' ఇంక తక్కినవన్నీ ఇంటి సంగతులు

ఎవరీ సుగుణ? ఎప్పుడు వినలేదే? అనుకొని పుస్తకాలు తీసేడు రామం


''పుస్తకాలు తరవాత ముందుగా భోజనం ప్లీజ్!'' అని విశాల వచ్చి ఆపింది

''నా భోజనం అక్కడయిపోయిందివాళ వాళ్ళు తింటేకాని వదల్లేదు''

12

వీధి మొదట్లో ఆగి చూసేడు రామం అక్కడినించి దూరంగా సముద్రం కనిపిస్తోంది ఆ వీధిలోంచి మరో రెండు చిన్న వీధులు ఉపనదులలా చీలికలౌతున్నాయి. ఇంటి నంబర్లు చూసుకుంటూ వెళ్లేడు ఒక పాత మేడ కనిపించింది అనుమానం వచ్చింది ఇదేనా అని ఒక ఎనిమిదేళ్ల పిల్లవచ్చి అడిగింది, ''ఎవరు కావాలండీ?'' ''రమణమ్మగారు ఇక్కడే ఉంటున్నారా?'' ఆ పిల్ల సంతోషంగా అంది ''మా

ఇటీవల హైదరాబాదులోని పోలీసు ట్రైనింగ్ స్కూలులో జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలలో ధ్వన్యనుకరణని ప్రదర్శించిన ప్రముఖ మిమిక్రీ కళాకారుడు శ్రీ చిల్లర సుధాకర్‌తో సి పి ఎల్ కమాండెంట్ శ్రీ పి దొతంగ, ఆం ప్ర స్పెషల్ హోం సెక్రటరీ శ్రీ వి శ్రీనివాసరావు, ఐ పి ఎస్ గార్లని చిత్రంలో చూడవచ్చు



అమ్మే! రండి!'' – ప్రక్క ద్వారం గుండా లోనికి తీసుకవెళ్లింది ఆ ఇంటిలో ఎన్నో భాగాలూ, చీలికలూ ఉన్నాయి ఒక్కొక్క భాగంలో ఒక్కొక్క సంసారం ప్రతి గదీ ఒక భాగమే పెరట్లోని ఒకప్పటి పశువులశాల ఇప్పుడు గదులక్రింద మారింది. అందులో ఒక గదిలో ఉంటోంది రమణమ్మ పిల్లలతో ఒక సంసారం వరండామీంచి, మరొకరి వంట ఇంట్లోంచే, మరొకరి పెరట్లోంచి చేరుకున్నాడా గది ''అక్కా! చూడు ఎవరో వచ్చేరు!'' అంది పిల్ల. సుగుణ గదిలోంచే బయటకు వచ్చింది చిన్న బీచిదగ్గర సుగుణకీ, ఈమెకీ చాలా బేధం ఉంది ఉన్న ఒక్క మంచి చీరా కట్టుకొని, తల దువ్వుకొని, కాస్త మేకప్ అయి అందంగా నాజూకుగా కనిపించిన ఆ సుగుణ వేరు మాసి చిరుగులుపడ్డ లంగా,వోణీ, జాకెట్ లోని ఈ పిల్లవేరు రూపే మారిపోయింది దారిద్ర్యం ముఖంలో తాండవిస్తోంది అందం దారిద్ర్యానికి శిక్ష వేస్తున్నట్టుంది దరిద్రురాలు అందంగా ఉంటే శిక్షే ఆ అందం అందరినీ ఆకర్షిస్తుంది కంచెలేని చేనులా కనిపిస్తుంది శ్రీమంతుల పిల్లల అందం ఉండవలసిన చోట ఉంచనిపిస్తుంది ఎవరూ వారి జోలికిపోరు వాళ్ళు అందంగా ఉండడం మామూలే అందం లేని పిల్ల కంచెలేని చేనులా ఉంటుందక్కడ

సుగుణ రామాన్ని చూసింది ''ఎవరు కావాలి?'' ఎవరు ఈ కుర్రాడు అని గెస్ చెయ్యడానికి ప్రయత్నిస్తూ అడిగింది

''నేను సీతారామయ్యగారి పెద్దబ్బాయిని నా పేరు రామారావు. రామం అని పిలుస్తారు నాన్నగారు రాసిన ఉత్తరం చూసుకొని వచ్చేను''

గదిలోపలినుంచి దగ్గుతో మాటలు వినిపించేయి ''మీకు బావ అవతాడమ్మా ఇలా లోపలికి రమ్మను!''


సుగుణ ఆహ్వానపూర్వకంగా నవ్వింది ''రా రామం లోపలికి'' చెప్పులు మేడ అవతల వరండాలోనే వదిలేసేడు గదిలోకి అడుగు పెట్టేడు గదిలో ఒక మూలని మంచం ఉంది ఆ మంచంమ్మీద పడుకుంది రమణమ్మ ఒంటిమీద ఎముకలూ చర్మంతప్ప ఒంట్లో రక్తంలేదు కళ్ళు పుర్రెలోకి వెళ్లిపోయేయి రామాన్నిచూసి నవ్వడానికి ప్రయత్నించి విఫలం పొందింది ఇద్దరు తమ్ముళ్ళు పుస్తకాలుముందు పడేసుకు కూర్చున్నారు. ఒకసారి రామాన్నిచూసి మళ్లీ పుస్తకాలలో మునిగిపోయేరు మరో తమ్ముడు అక్కడ లేడు

ఉన్నంతలో గదిలోని వస్తువులు ఒక క్రమ పద్ధతిలో పేర్చి ఉన్నాయి కిరసిన్ స్టవ్‌మీద నీళ్లు మరుగుతున్నాయి గోడలకి దేవుళ్ల చిరిగిన క్యాలండర్లు, మేకులకి పాత బట్టలు వ్రేలాడుతున్నాయి ఒక కుర్చీ చూపించింది సుగుణ ''అమ్మని హాస్పిటల్‌కి తీసుకవెళ్లి ఎడ్మిట్

ప్రెస్టీజ్ ఒక్కటే 100% భద్రమైనది

జి. ఆర్. ఎస్. ఒక్క ప్రెస్టీజ్‌కే కలదు గనుక





ప్రెస్టీజ్‌కి జి ఆర్ ఎస్ 100% భద్రతను ఎట్లా చేకూరుస్తుంది?

గాస్కెట్ రిలీజ్ సిస్టమ్ ఒక అద్వితీయమైన భద్రతా సాధనం అది మూతలో రబ్బర్ గాస్కెట్‌కు సరిగా పైనగల ఒక రంధ్రం ఆవిరి ఒత్తిడి అధికమైనప్పుడు జి ఆర్ ఎస్ రబ్బర్ గాస్కెట్‌ను సాగేటట్టు రంధ్రంనుంచి బయటకు విస్తరించేటట్టు చేసి ఆవిరిని క్రిందివైపునకు విడుదలచేస్తుంది అంత తేలిక అంత సులభం 100% భద్రత



అయితే అన్ని ప్రెషర్ కుక్కర్లు భద్రమైనవి కావా?

మీరు సేఫ్టీ ప్లగ్‌ను మార్చినపుడు మీకు నకిలీది లభించవచ్చు ఇది అత్యవసర సమయాలలో పనిచేయదు దురదృష్టవశాత్తు సేఫ్టీప్లగ్ నకిలీదో, అసలైనదో మీరు గుర్తించలేరు ప్రమాదాన్ని ఎందుకు కొని తెచ్చుకోవాలి జి ఆర్ ఎస్ ఎన్నడూ విఫలంకాదు అది 100% భద్రతను నిశ్చయంగా ఇస్తుంది

జి ఆర్ ఎస్ లేకుంటే ఏమౌతుంది?

నకిలీ సేఫ్టీ ప్లగ్‌లు పనిచేయకపోవచ్చు వెయిట్ వాల్వ్‌లోని రంధ్రాలు పూడుకుపోవచ్చు ఒకవేళ ఆవిరి ఒత్తిడి ఎక్కువైపోతే, తక్షణం దానిని విడుదల చేయగల, వైఫల్యంలేని భద్రతా విధానం మీకు కావాలి అందుకే జి ఆర్ ఎస్ రూపొందించ బడింది మీ ప్రెషర్ కుక్కర్‌ను భద్రమైనదిగానేకాదు, అత్యంత భద్రమైనదిగానేకాదు 100% భద్రతకలదానిగా చేసేందుకు



సొమ్ము ఆదా. మన్నిక మరియు సర్వీస్- ప్రెస్టీజ్ విధానం!

ఎక్కువ వంటకానికి స్థలాన్ని సమకూర్చి, సమయాన్ని ఇంధనాన్ని ఆదా చేయడంలో మీకు తోడ్పడదానికి అనువుగా క్రొత్త ప్రెస్టీజ్‌కి చక్కగా అమర్చబడిన పైమూత కలదు హెవీగేజ్ అల్యూమినియంతో నిర్మించబడిన క్రొత్త ప్రెస్టీజ్ పెక్కు సంవత్సరాలపాటు పనిచేస్తుంది కాగా, దేశమంతటా నెలకొల్పబడిన ప్రెస్టీజ్‌వారి విక్రయానంతర సర్వీసు కేంద్రాల ఫలితంగా సమర్థమైన సర్వీసు లభించగలదని మీరు రూఢిగా నమ్మవచ్చు

క్రొత్త ప్రెస్టీజ్

ప్రతి కుటుంబానికి కావలసిన సైజులలో లభ్యమౌతుంది.

TTK తయారీ.

MAA(S) TTP 1B TEL 84

చెయ్యాలి పదిలోపున బెడ్ దొరికింది '' మిగిలినది రమణమ్మ చెప్పింది ''మీ నాన్న నాకు అన్న వరసవతాడు, ఎప్పుడో చూసుకున్నాం పదేళ్లయి ఉంటుందిచూసి అంతరూ మమ్మల్ని మరిచిపోయేరు దిక్కూ మొక్కూ లేక పడి ఉన్నాం అతనికా ఉద్యోగం పోయింది ఎక్కడ తిరుగుతున్నారో ఏం చేస్తున్నారో, ఇంటికి రావడం, పిల్లల్ని చూడడమే మానీసేరు నాపని గడియో క్షణమో అన్నట్టుంది '' అంటూ తన చరిత్ర అంతా చెప్పక వెళ్లింది రమణమ్మ ఈమధ్యని మరుగుతున్న నీళ్లలో 'టీ'గుండ వేసి, దించి, కొద్దిగా పాలు కలిపి, 'టీ' చేసి తల్లికీ, రామానికీ ఇచ్చింది సుగుణ పిల్లల చూపులబట్టి ఉదయం కాని, నిన్న రాత్రికాని వాళ్ళు ఏమీ తినలేదని గ్రహించేడు రామం ''ఈ 'టీ' మీరు తాగండి నేను 'టీ' 'కాఫీ'లు తాగను'' అని గ్లాసు సుగుణకి అందించేడు రామం ''మరేం తాగుతారు బావగారు ? మజ్జిగ పుచ్చు కుంటారా ?'' నవ్వుతూ అడిగింది సుగుణ ఈ పరిస్థితులలో నవ్వు తెచ్చుకోగలుగుతోంది సుగుణ చాలా ధైర్యమున్న మనిషి అన్నీఉన్నా, ప్రతి సమస్యకీ అధైర్యపడే మనుష్యులకీ ఈమెకీ ఎంత బేధం, అనుకున్నాడు రామం

''ఇయ్యండి బాగా తేట వేసి ఉప్పు వేసి '' అంకమ్మ దగ్గర తీసుకున్న యాభై రూపాయలూ జేబులోంచి తీసి రమణమ్మకిచ్చేడు రామం ''నాన్నగారు ఇవి మీకిమ్మన్నారు ఇంకా ఏ సహాయమన్నా కావలిస్తే కనుక్కోమన్నారు ''

రమణమ్మ కళ్ల వెంబడి జలజలా కన్నీళ్లు కారెయి ''అన్నకి నమస్కారాలు చెప్పు రామం వీలుంటే నేను పోయేలోపున ఒక్కసారి వచ్చి చూడమను ఈ పిల్లల గతేమిటవుతుందో నాకు తెలీదు ఇక్కడ ఎక్కడుంటున్నావ్ ?'' రామం చెప్పేడు ''ఎక్కడ తింటున్నావ్ ? హోటల్లోనా ?'' రామం ఇబ్బందిగా సుగుణకేసి చూసేడు సుగుణ అంది వెంటనే ''ఔనమ్మా'' ''మేం ఉండగా హోటలు మెతుకు లెందుకురా నీకు ? ఏదో మాతోనే ఉన్నది తిందువు'' అన్నది అభిమానంగా రమణమ్మ

''మా పరీక్షలు సోమవారం నించీ చదువు వల్ల టయిము దొరక్కపోవచ్చు రోజూరావడానికి నేనిప్పుడు హాస్పిటల్‌కి వస్తాను మీతో'' రామం అన్నాడు

సుగుణ ఆలోచనలో పడింది రావొద్దంటే రామం నొచ్చుకుంటాడు వస్తే పాల్‌కి పరిచయం చెయ్యాలి పాల్‌ని చూస్తే ఏమను కుంటాడో ? ''నీ చదువు ముందు చూసుకో'' సుగుణ అంది

తను హాస్పిటల్‌కి రావడం సుగుణకి ఇష్టం లేదని గ్రహించేడు రామం ''అడ్మిట్ చెయ్యడం తెలుసునా ?''

''మాకు తెలిసిన ఉకాయన ఉన్నాడు

ఉదయ సంధ్య

అక్కడ అతనక్కడుంటాడు '' సుగుణ చెప్పింది

''నాన్నగారికి ఏం రాయను ?''

''నాన్నకి రాయి రామం ఒక్కసారి వీలుంటే చూసి పొమ్మని నేపోతే పిల్లలగతేమవు తుంది ? సుగుణ కెవరూ దిక్కూ మొక్కూ ? ఆడకూతురు ఒక్కర్తీ అన్నీ చూసుకోవల్సి వస్తోంది ''

''అలాగే రాస్తాను నేను బులుసు శాస్త్రి గారి ఇంట్లో ఉంటున్నాను ఏమన్నా జరూరు పడితే అక్కడికి కబురు చెయ్యండి '' రామం లేచేడు రమణమ్మ దగ్గరికి వెళ్లి ఆమె చేతులు అందుకొని చెప్పేడు ''వెళ్లొస్తానత్తా ! బెంగ పెట్టుకోకు నీ ఆరోగ్యం వేగం బాగు పడుతుంది ''

''నీ నోటి చల్లగా వస్తూ ఉండు పిల్లలిక్కడే ఉంటారు '' రమణమ్మ మళ్లా కన్నీళ్లు

రామం బయటకొచ్చేడు వీధి గుమ్మం వరకూ సుగుణా తక్కిన పిల్లలూ వచ్చేరు రామం అడిగేడు ''నన్ను మళ్లా ఎప్పుడు రమ్మంటారు ?''


''నీ పరీక్షలయ్యేక !'' సుగుణ అన్నది చిరునవ్వుతో

* * *

ప్రపంచంలో స్వర్గం అన్నదే ఉంటే అది ఇదే అన్న సామెత 'నేపిల్సు' నగరం గురించి ఉంది ప్రపంచంలో నరకమన్నదే ఉంటే అది ఇదే అనే సామెత మనదేశంలోని ఎన్నో పట్నాలకీ, ఆ పట్నాలలోని హాస్పిటళ్లకీ వర్తిస్తుంది విశాఖ పట్నం, కె జీ హెచ్ కి కూడా వర్తిస్తుంది హాస్పిటల్ నీట్‌గా ఉండవచ్చు అన్ని పరికరాలూ ఉండవచ్చు ఎంతో అరితేరిన డాక్టర్లు, నర్సులు ఉండవచ్చు, మోస్ట్ అప్‌టు డేట్ ఆపరేషన్ థియేటర్లు ఉండొచ్చు విలన్ చాలా నీట్‌గా ఉంటాడు, చాలా ఖరీదైన బట్టలు వేసుకుంటాడు చిరునవ్వునవ్వుతాడు కాని అంతే ఇదీనూ అన్నీ ఉంటాయి కాని మనస్సులో ఉంటుంది విషం, మెదడులో ఉంటుంది అవినీతి గుండెలో ఉండదు మానవత కళ్లలో ఉండదు కరుణ ఆ సంపర్కం ఏర్పడితే ఆ విషం మన కెక్కుతుంది ఆ గాలికి ఊపిరి ఆడదు మంటల మధ్య ఉన్నట్టుంటుంది

బెడ్ దొరకడం అన్నది కలలోని మాట బెడ్ దొరకడానికి పలుకుబడికాని, డబ్బుకాని ఖర్చుపెట్టాలి రోజుల తరబడి సత్రవులలో పడిగాపులు పడి ఉండాలి పేషెంట్లు, వాళ్ల బంధువులూ బెడ్ దొరికి పేషెంటు దానిమీద పడుక్కోపెట్టేసరికి స్వీపెంజరూ, వార్డుబాయి, దగ్గర్నించి, తదితర వర్గాలవరకూ ఎవరికి చెల్లించవల్సింది వాళ్లకి చెల్లించాలి ఇక్కడ మరి ఏ పలుకుబడీ వర్తించదు పేషెంటు బెడ్‌మీద పడుకున్నాక వాడిని చూడడానికెవరూ రారు. ఎవరో దూరంనించే చూసి పోతూ ఉంటారు ఈ ఆగంతకుడు ఎవరా అని ఆ నర్సుని పట్టుకొని పదిసార్లు బతిమిలాడితే ఆవిడవచ్చి పేషెంటు టెంపరేచరు తీసుకొని వెళిపోతుంది అదే మొదటి ట్రీట్‌మెంటు మందు ఇచ్చినట్టే అందరూ ఆనందిస్తారు ఎప్పుడో సాయంత్రం కాని మర్నాడు ఉదయం కాని ఒక కుర్రడాక్టరు (హవుస్ సర్జను) వచ్చి స్టెతస్కోపుతో గుండె చూసి, ఏవో నాలుగు ప్రశ్నలువేసి, కాగితంమ్మీద జీర్ణం మందు రాసి వెళిపోతాడు ఆ జీర్ణం మందు తాగగానే అజీర్తి వస్తుంది టేబ్లెట్లు, ఇంజక్షన్లు ఆ పేషెంటు ఒంటికి ఎక్కడానికి మరికొంతకాలం పడుతుంది స్పెషలిస్టు కాని, సీనియర్ డాక్టర్‌కాని వచ్చి పేషెంటుని చూసేసరికి పేషెంటు రోగం ముదురుతుంది ముదురుతేకాని వారు రారు రోగం ఎంత ముదిరి సీనియరూ, కాంప్లికేటెడూ అయితే అంత సీనియరూ, స్పెషలిస్టు డాక్టర్లూ ఎటెండవుతారు అందుకు రోగం ముదరాలి ఆవకాయ జాడీలో ఊరినట్టు, రోగం శరీరంలో ఊరాలి ముదిరేకకాని పేషెంటుని చూడవల్సిన అవసరంలేదు అంతవరకూ వాళ్ళు హోటల్లో హాలిడేకి ఉన్నట్టు ఉండొచ్చు వార్డులోకివచ్చి చూసేది వార్డుబాయే నర్సు ఎపుడో వచ్చి కుశల ప్రశ్నలు వేస్తుంది, పేషెంటు యమ లోకంలో మరిగే నూనెలోకి తొయ్యగా పాపాత్ముడు కేకలువేసి ఏడ్చినట్టు ఏడవగా ఏడవగా ఒకరోజు యూరిన్ పరీక్ష మరొక రోజు మ్యూల్ పరీక్ష మరోరోజు రక్తం పరీక్ష ఇంకోరోజు బ్లడ్‌ప్రెషర్ తియ్యడం. ఇలా రోజులు దొర్లిపోతూ ఉంటాయి ఇదంతా ట్రీట్‌మెంటే, అనుకుంటారు పేషెంటూ అతడి బంధువర్గం ఈ మధ్యని రోగం చక్కగా ఊరుతూ ఉంటుంది

ట్రీట్‌మెంటు ఆరంభం అయ్యేసరికి పేషెంటు క్రింద బంధువులకి కొన్ని వందలు ఖర్చు, వాళ్లు ఉండడానికి మరికొన్ని వందల ఖర్చూ అవుతుంది ట్రీట్‌మెంటు అప్పటికింకా సీనియర్ డాక్టర్ లెవెల్‌కి వెళ్లదు ఆ లెవెల్‌కి వెళ్లేసరికి పేషెంటు బంధువులకి తాజ్‌మహల్ లాటి అందమైన హాస్పిటలు నరకంలోని శిక్షలమలుజరిపే గదిలా ఉంటుంది. ''ఆపరేషన్ చేస్తామన్నారు ?'' అన్న వార్త తెలుస్తే అమృతం తెచ్చి ఇస్తామన్నారంత మంచి వార్తగా వినిపిస్తుంది కాని ఆపరేషను అలా వాయిదా పడుతూనే ఉంటుంది రక్తం చాలదు బ్లడ్ ప్రెషర్ ఎక్కువుంది మరో ఎక్స్ రే తియ్యాలి మళ్లా ఖర్చు ఆలస్యం ఆఖరికి ఆపరేషను రక్తం బుడ్డికి ఇంత ఎవరిస్తారు రక్తం ? రిక్షావాళ్లూ ముష్టివాళ్లూ.. రక్తం దానం చేసే స్పెషలిస్టులున్నారు వాళ్లని



డాక్టర్ సలహాలు

డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

యస్. వి. ఆర్. - జగిత్యాల

మా బాబుకి 4 నెలలు ఆరోగ్యంగా వుండేవాడు ఒక దినము రక్తము పడుతూ 15 విరోచనాలు అయినవి వెంటనే డాక్టరుకి చూపిస్తే కడుపులో ఎడమవైపు ప్రేగుమీద ప్రేగు తిరగబడినదని, వెంటనే ఆపరేషన్ చేయాలి అని అన్నారు హైదరాబాద్ నీలోఫర్ హాస్పటల్లో ఆపరేషన్ చేసాక కులాసాగా వున్నాడు ఈ విధముగా రావటానికి కారణమేమిటి, ఇకముందు తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియ జేయండి

★ దీనిని ''ఇంటుససెప్షన్'' అని అంటారు అధిక కదలికల వల్ల, ఎక్కువ విరేచనాలవటం మూలంగా పటుత్వం తగ్గినా చిన్న ప్రేగులోని ఒక భాగం మరొక భాగంలోకి చొచ్చుకొని పోవడమే ఈ రోగ కారణం విరేచనాలు అయినప్పుడు వెంటనే చికిత్స చేయించటం మినహా పెద్దగా ముందు జాగ్రత్తలేవీ ఈ రోగానికిగాను లేవు

కె. ఎస్. — ఆర్మూరు

నా వయస్సు 18 సంవత్సరములు మూడు సంవత్సరములనుండి నా చను గుబ్బలు ఎత్తుగా వున్నవి ?

★ యుక్తవయస్కులలో హార్మోనుల ప్రభావం వల్ల ఇలా తాత్కాలిక మార్పులు జరగటం సహజమే ! ప్రత్యేక చికిత్స అనవసరం

కె. ఎస్. జి. — సూళ్ళూర్ పేట

విరిగిన ఎముక అతకటానికి ఎంతకాలం పడుతుంది ?

★ మామూలుగా ఆరు వారాల కాలం పడుతుంది

కె. ఎస్. కె. ఎమ్. — విజయవాడ

నా వయస్సు 30 సంవత్సరములు నేను నా ఏడవ సంవత్సరము నుండి ఫిట్సుతో అవస్థపడుతున్నాను కాని 6 నెలలు నుండి కొంచము తగ్గినవి ఎప్పుడైనా రెండు నిముషముల పాటు ఒళ్ళు తెలియని పరిస్థితిగా వుంటోంది. ఆ సమయంలో నేను ఏమి మాట్లాడుతున్నానో, ఏ పని చేస్తున్నానో నాకు అస్సలు తెలియదు ఆ సమయంలో చేతిలో ఏదైనా వస్తువులు వున్నచో వదిలివేయటం జరుగుతోంది

★ మీరు నిపుణులైన న్యూరాలజిస్టులకి చూపించుకొని వారి సలహా ప్రకారం గార్డినాల్, ఎప్టాయిన్ మొదలయిన మందులను వాడ వలసి ఉంటుంది పై లక్షణాలు ఉన్నవారు డ్రైవింగ్ మొదలయిన పనులు చేయకూడదు

కె. ఆర్. — లక్ష్మీనారాయణపురం

నాకు, మా చెల్లెలుకి 6 నెలలనుండి రోల్డుగోల్డువిగాని, ఫాన్సీవి గాని చెవులకు పెట్టుకుంటే పడట్లేదు విపరీతమైన దురద, వాపు, నీరు కారటం జరుగుతోంది చిన్నప్పటినుండి ఫాన్సీవి, రోల్డుగోల్డువే పెట్టుకునేవాళ్ళము అప్పుడు బాగానే వుండేవి

★ ఆభరణాల పైపూతకి వాడిన రసాయనిక ద్రవ్యాలు చర్మంలో అలర్జీ వంటివి కలిగించటమే అందుకు ముఖ్య కారణం చిన్నప్పుడు మీరు వాడిన వాటి పైపూతవల్ల అలర్జీ ఏర్పడి ఉండదు

పుండు పడినచోట సోఫ్రామైసిన్ స్కిన్ ఆయింట్మెంటు వాడండి మరీ ఎక్కువగా ఉంటే కెనలాగ్-ఎస్ ఆయింట్మెంట్ వాడండి

కె. పి. ఆర్. — మంగళగిరి

కేన్సర్ వంశపారంపర్యంగా వస్తుందా ?

★ అలా అనటానికి ఆధారాలేవీ లేవు ★

ముందునుంచీ రిజర్వు చేసుకోవాలి ఎడ్వాన్సు వంద ఇచ్చుకోవాలి అవసరం పడకపోతే అడ్వాన్సు వాపసు రాదు బ్లెడ్ బేంక్ ఉంది రక్తం సరసమైన ధరకి దొరుకుతుంది కాని అది కాగితంమ్మీదే మూడింతలూ నాలుగింతలూ ధర చెల్లించుకోవాలి

ఆపరేషను అయి పేషెంటు వార్డుకొస్తాడు పేషెంటు బల్లమీద ప్రాణాలు వదలకుండా చూసుకుంటారు సర్జను అతని ఫీజు పుచ్చుకుంటాడు అది వేరే సంగతి ఆపరేషన్ ఈజ్ సక్సెస్ఫుల్ బట్ బట్ బట్ బట్

ది పేషెంట్ డైడ్ పేషంట్ చచ్చి పోతాడు ఆఖరికి చస్తే థియేటర్లోంచి బయటికి వస్తూ చస్తాడు లేదా వార్డులో చస్తాడు లేదా డిశ్చార్జి అయ్యేక ఇంటికి వెళ్లగానే చస్తాడు చావడం మాత్రం చస్తాడు ఆ పేషెంటు చచ్చిపోగానే బంధువులంతా ఏడవరు వాళ్ల మనసులలో పేషెంటు ఏనాడో చచ్చిపోయే ఉంటాడు కాని ఇవాళ ప్రాణాలు బొందెలోంచి పోయేయి కొన్ని వేలు ఖర్చయేయి ప్రతిరోజూ మానవలోకంనించి నరకానికీ, అక్కడ నించి మానవలోకానికీ ప్రయాణం మరి చెయ్యి క్కర్లేదు వాళ్ల మనస్సులలో చెప్పలేని రిలీఫు ! కె జీ హెచ్ లో చచ్చేడంటే ఆ పేషెంటుకి ఒక స్టేటసు అక్కడ చచ్చేడంటే మరెక్కడా బతికి ఉండడు అన్న సత్యం అందరూ నమ్ముతారు అదే డబ్బూ, కాలం, ప్రయాసా ఖర్చుపెడితే ఇంటిదగ్గరే పేషెంటు బాగుపడునని చెప్తే నవ్వుతారందరూ చచ్చేక

పేషెంటు వార్డులో-చస్తే మార్చురీలో పడేస్తారు మార్చురీలో ఉంచినందుకు స్ట్రెచ్చర్ బేరర్లకి డబ్బు శవాన్ని మీకిచ్చినందుకు శవ గుమాస్తాకి డబ్బు శవాన్ని స్మశానానికి తీసుక వెళ్లడానికి శవ వాహకులకి డబ్బు కాల్చడానికి కర్రలకి డబ్బు కాల్చే కర్మలకి డబ్బు దానాలకి తద్దినాలకీ డబ్బు

సుగుణ తల్లిని రిక్షాలో కూర్చోపెట్టి ఆ రోజు ఉదయం కే జీ హెచ్ ముఖద్వారం దగ్గర నిల్చొని పాల్ కోసం వెతికింది పాల్ ఉన్నాడు చిరునవ్వు నవ్వుతూ ముందుకు వచ్చేడు బరువు తగ్గినట్టు నిట్టూర్చింది సుగుణ తల్లిని రిక్షాలోంచి దించి హాస్పిటల్ వేపు నడిచింది- పాల్ రెండో ప్రక్కని నడవగా

ఇంకా అది స్టేజ్ వన్ అని తెలీదు సుగుణకి బెడ్ దొరకగానే రోగం నయమయి పోదని ఆమె కంఠకన్నా తెలీదు కానీ పాల్ ప్రక్కనుండగా ఎంతో ధైర్యంగా ఉంది పాల్కి ఎందరో నర్సులు తెలుసు చాలామంది క్రిష్టియన్లు నవ్వుతూ పలకరించేరు ఆ విధంగా సుగుణకి చాలా బెడద తప్పింది

బెడ్మీద పడుక్కోపెట్టే సరికి డాక్టర్లు వచ్చి పరీక్ష చేసేరు పాల్ అంకుల్ వాళ్లతో కూడా ఉన్నాడు చెస్ట్ స్పెషలిస్టు చూసేడు ఏవో టెస్టులు కాగితంమ్మీద రాసేడు డైట్ కూడా రాసేడు అందరూ స్పెషల్ కేర్ తీసుకున్నారు సుగుణ పాల్కి తన కృతజ్ఞత చెప్పుకుంది కళ్లతో

(ఇంకా వుంది)

శిలా విగ్రహం

మహేష్



ముగ్గురుమూర్ఖులు

'ఇందిరాగాంధీ' అంటూ చంచ(లావు వెళ్లే సరికి చిదంబరం చూడామణితో యేదో చెబుతున్నాడు

'ఇందిరాగాంధీ యింత బాధ్యతా రహితంగా (ప్రవర్తిస్తుందని నేనెప్పుడూ అనుకోలేదు' అని నిరాశను వెలిబుచ్చాడు చిదంబరం

''ఇంతకీ యిప్పుడేమైందని' (ప్రశ్నించాడు చంచ(లావు

''ఏమైందేమిటి ? మొట్టమొదటి (ప్రధాన మం(త్రి నె(హ్రూ 'ఆరాం హరామ్ హై' అనే నినాదాన్ని యిచ్చాడు తరువాత శా(స్త్రి అధికారం లోనికి రాగానే 'జై జవాన్ జై కిసాన్' నినాదాన్ని యిచ్చాడు ఇందిరాగాంధీ యింతవరకు తన నినాదాన్ని యివ్వకపోవడం చాలా విచారించవలసిన విషయం 'లూప్ యాజ్ ది ఓన్లీ హోప్' వంటి యేదో ఒక వినాదాన్ని దేశానికి అందించాలి గాని (ప్రధాన మం(త్రిణి అయిన తరువాత ఊరుకో కూడదు'' అని సమాధానం యిచ్చాడు చిదంబరం

''అవునవును అటువంటి నినాదంవల్ల చాలా ఉపయోగం కూడా ఉంది ఆమె మురాకు చెందిన వాళ్లంతా ఆ నినాదంతోనే ఒకరినొకరు అభినందించుకోవచ్చును ఆ నినాదాన్ని గట్టిగా అరచేవాళ్లంతా తన మురా వాళ్లేనని నినాదాన్ని యిచ్చిన ఆసామీ గుర్తించడానికి అవకాశం కూడా ఉంది ''

''ఏదైనా పదవిలోనికి రాగానే వెంటనే చేయవలసినవి రెండు పనులు ఉన్నాయి ఒకటి యేదో ఒక నినాదాన్ని గట్టిగా యివ్వడం, రెండవవి తన శిలావి(గహాన్ని స్థాపించుకోవడం. ఈ రెండింటిలో యేమా(త్రం అ(శద్ధ చూపించినా, అది అధికార దుర్వినియోగమే అవుతుంది'' అని తేల్చేశాడు చూడామణి

''శిలావి(గహం అనగానే యీ మధ్యన జరిగిన సంగతి ఒకటి నాకు గుర్తుకు వచ్చింది'' అని అన్నాడు చంచ(లావు

''ఏమిటా సంగతి ? '' అని చిదంబరం, చూడామణి ఒకేసారి (ప్రశ్నించగా చంచ(లావు చెప్పడం (ప్రారంభించాడు

''ఒక ఊళ్లో ముదరయ్య అనే ఆసామీ ఉన్నాడు. అతను యెన్నో సంవత్సరాలు కృషిచేసి చివరకు మున్సిపల్ ఛైర్మన్ కాగలిగాడు వెంటనే ముదరయ్య తన ఆంతరంగికులతో యిలాగ అన్నాడు—

''నేను యెన్నో సంవత్సరాలుగా మీ అందరకు సేవ చేస్తున్నాను ఇప్పుడు మున్సిపల్ ఛైర్మన్‌గా కూడా యెన్నిక అయ్యాను అందు చేత నా శిలా వి(గహాన్ని స్థాపించకపోవడం మన (గ్రామానికే చిన్నతనంగా ఉంది నాయకుల్ని గౌరవించడం మన ఊరికి తెలియదు అనే అపఖ్యాతి కూడా వస్తుంది కాబట్టి మీరందరూ కలిసి నా శిలా వి(గహాన్ని స్థాపిస్తే బాగా ఉంటుంది'' అని తన కోరికను వెలిబుచ్చాడు ముదరయ్య

ముదరయ్య చెప్పింది చాలా సబబుగా ఉందని అందరూ అంగీకరించారు అయితే దానికి కావలసిన డబ్బు యెక్కడి నుంచి వస్తుందని వారికి సందేహం కలిగింది

దానికి ముదరయ్య యిలాగ అన్నాడు.

''ముందుగా మీరందరూ ముదరయ్య శిలా వి(గహస్థాపక సంఘంగా యేర్పడి ఊళ్లో చందాలు వసూలు చేయండి నేను యింకా అయిదేళ్లపాటు అధికారంలో ఉంటానని అందరకూ తెలుసును కాబట్టి చందాలు సులువుగానే వసూలు అవుతాయి ఒకానొకవేళ వసూలైన డబ్బు చాలకపోతే యేదో ఒకటి చేయవచ్చును ''

వెంటనే అక్కడ చేరిన, ముదరయ్య (శేయస్సును కోరేవారూ, ముదరయ్య ద్వారా తమ (శేయస్సును కోరుకొనేవారూ ఒక సంఘంగా యేర్పాడ్డారు శిలా వి(గహాన్ని యెక్కడ స్థాపించడం అనే సందేహం తరువాత వచ్చింది ఒక్కొక్కరు ఒక్కొక్క స్థలాన్ని సూచించారు కాని ఆఖరుకు ఆ ఊళ్లో మూడు సినిమాహాళ్లు ఉన్న నాలుగు రోడ్ల జంక్షనులో శిలా వి(గహాన్ని నిలబెట్టి దానికి 'ముదరయ్య వెన్యూ' అని పేరు పెట్టడానికి అందరూ అంగీకరించారు

ముదరయ్య శిలావి(గహ స్థాపక సంఘం వారు ఒకనాడు చందాలు వసూలు చేయడానికి బయల్దేరారు మొట్టమొదట వారు ఒక సినిమా

హాలు యజమాని వద్దకు వెళ్లారు ఆయనకు తమ ఆశయాన్ని వివరించి, ఉదారంగా చందా యివ్వమని కోరారు

'చందా యివ్వడానికి నాకు యేమీ అభ్యంతరం లేదు మా సినిమాహాలు తరపున నేను రెండువందల రూపాయలు చందా యిస్తాను అయితే దీనికి ఒక షరతు ఉంది మీరు స్థాపించబోయే శిలావిగ్రహం మా సినిమాహాలుకు వెళ్లమని చెబుతున్నట్లుగా చేయి మా హాలు వైపుకు చూపిస్తుండాలి' అని తన షరతును వెల్లడించాడు సినిమాహాలు యజమాని

'సరే మీరు చెప్పిన విషయాన్ని గురించి ఆలోచిస్తామ'ని చెప్పి సంఘ సభ్యులు రెండవ సినిమాహాలు యజమాని వద్దకు వెళ్లారు మొదటి సినిమాహాలు యజమాని విధించిన షరతు సంగతి రెండవ సినిమాహాలు యజమానికి తెలిసింది అందుచేత అతను కూడా అదే షరతు విధించాడు మూడవ సినిమాహాలు యజమాని కూడా అదేమాట అన్నాడు

ఈ షరతులతో శిలావిగ్రహ స్థాపక సంఘం వారికి తల తిరిగిపోయింది

'పోనీ రెండు సినిమాహాళ్ల వైపు రెండు చేతులు చాపినట్లుగా విగ్రహాన్ని పెట్టవచ్చును కాని మూడవ హాలు మా[illegible] యెలాగా' అని అన్నాడు ఒక సభ్యుడు

మన ముదరయ్య చిన్నప్పుడు భరతనాట్యం నేర్చు కొన్నాడట గదా ! అందుచేత కృష్ణుని కాళీయమర్దన పోజులో కాలు యెత్తి మూడవ సినిమాహాలు వైపు చూపించవచ్చునని సలహా యిచ్చాడు మరో సభ్యుడు

'కాలు సినిమాహాలు వైపు చూపించకూడదు అలాగ కాలు చూపించితే మా సినిమాహాలుకు వెళ్లినవారిని తంతాననే అర్థం వస్తుంది కాబట్టి మాకు కాలు యెంతమాత్రం పనికిరాదు కుడిచెయ్యే మాకు కావాలి' అని ఖచ్చితంగా చెప్పాడు మూడవ సినిమాహాలు యజమాని

మిగిలిన యిద్దరూ కూడా తమకు కుడిచెయ్యే కావాలన్నారు ఈ పరిస్థితిలో యేమి చేయాలో సంఘం వారికి తెలియలేదు. మనిషికి మూడు కుడిచేతులు యెలాగ వస్తాయి? మూడు యెడం చేతులు కూడా ఉండాలి గదా !

'ఒకానొకవేళ విగ్రహానికి అలాగ ఆరు చేతులు ఉన్నట్లయితే అది త్రినాథస్వామి విగ్రహం అని ప్రజలు అనుకొనే ప్రమాదం ఉంది అందులోనూ మూడు దిక్కులనూ మూడు కుడిచేతులు చూపిస్తుంటే మూడు యెడంచేతుల మాటేమిటి?' అని తన సందేహాన్ని వెలిబుచ్చాడు మరొక సభ్యుడు

'పోనీ, కుడిచేతిని వేలం వేద్దాం ఆ వేలంలో యే సినిమాహాలు యజమాని యెక్కువ పాట పాడతాడో ఆ హాలువైపే కుడిచేతిని ఉంచుదాం' అని తన సలహాను యిచ్చాడు [illegible]

'అలాగ చేయడంలో ఒక ప్రమాదం ఉంది మనదేశంలో ప్రతి విషయానికి ప్రతిరోజూ ఆందోళన జరుగుతూనే ఉంటుంది అలాంటప్పుడు మిగిలిన సినీమాహాలు యజమానులిద్దరూ యేదో ఒక ఆందోళన సందర్భంలో విగ్రహాన్ని బద్దలు కొట్టించేయడానికి అవకాశం ఉంది అందుచేత అందరకూ యిష్టం అయేటట్లుగానే విగ్రహం ఉండాలిగాని యెవరికీ కష్టాన్ని కలిగించకూడదు' అని స్పష్టంగా అన్నాడు ముదరయ్య

అప్పుడు ముదరయ్య శిలావిగ్రహ స్థాపక సంఘంవారు యీ సమస్యను పరిష్కరించడానికి ఒక ఉపసంఘాన్ని నియమించారు ఆ ఉపసంఘం వారు సినిమాహాలు యజమానులతో సంప్రదించి యీ దిగువ సూచనలను చేశారు

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
1968 మే 17
సంచిక నుంచి

1 శిలా విగ్రహానికి రెండు చేతుల మాత్రమే ఉండాలి

2 కుడిచెయ్యిచాపి అటువైపు వెళ్ళమన్నట్లుగా సంజ్ఞ చేస్తుండాలి

3 యెడమ చెయ్యి మామూలుగానే ఉండాలి

4 శిలా విగ్రహాన్ని ఒక వేదికమీద స్థాపించాలి

5 ఆ వేదిక భూమికి అంటుకొని ఉండకూడదు

6 ఆ వేదికను యెటువైపుకు కావలిస్తే అటువైపుకు తిప్పడానికి వీలుగా దిగువన చక్రాలు ఉండాలి

7 ఆ వేదికను ఎవరూ తిప్పకుండా భూమికి గొండీలు బిగించి దానికి ఆరు తాళాలు వేయాలి

8 అందులో మూడుతాళాలు మూడు సినిమాహాలు యజమానుల దగ్గర ఉండాలి మిగిలిన మూడు తాళాలు సంఘ సభ్యుల దగ్గర ఉండాలి

9 శిలా విగ్రహం ఒక్కొక్క నెలలో ఒక్కొక్క సినిమాహాలు వైపు చెయ్యి చూపిస్తుండాలి

10 ప్రతినెలా ఫస్టు తారీఖున సినిమాహాలు యజమానులు, సంఘసభ్యులు సమావేశమై తాళాలను తీసి విగ్రహం తాలూకు దిక్కులను మారుస్తుండాలి

11 మొట్ట మొదటి నెల యే సినిమాహాలు వైపుకు చెయ్యి చూపించేదీ లాటరీ ద్వారా తేల్చుకోవాలి

ఈ సూచనలు చాలా బాగున్నాయని ముదరయ్యతో సహా అందరూ అంగీకరించారు ఈ సూచనల ప్రకారమే విగ్రహాన్ని స్థాపించారు ''

'ఇప్పటికే చాలా ఆలస్యమైంద'ని చూడామణి లేవగానే మిగిలిన యిద్దరూ అతన్ని అనుసరించారు ★

సీరియల్

కర్మయోగి

డా॥ కె.వి. కృష్ణకుమారి

(గత సంచిక తరువాయి)

పసివాడికి పాలు పట్టించడానికి ఇంటికి తీసుకు వెళ్ళిన నారాయణ ఒక నిర్ణయంతో తిరిగి వచ్చాడు

లంకంత ఇంట్లో—ఒంటరితనాన్ని దూరం చేసుకుంటూ—భయంకర నిశ్శబ్దాన్ని ఉపయోగించుకుంటూ—జ్ఞాపకాలకూ అనుభూతులకూ సమాధిచేస్తూ—అతీతమైన వ్యక్తిత్వానికి ప్రాణం పోస్తూ — నిశ్శబ్దంగా — నిర్లిప్తంగా వ్రాసుకుంటున్నాడు కృష్ణారావు

నారాయణ కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి

ఎటువంటి ఇల్లు ఏ విధంగా ఐపోయింది

ఎలా వుండవల్సిన మనిషి ఎలా వున్నాడు —

అసలు కృష్ణారావులాంటి మనిషికి రావల్సిన కష్టాలేనా ఇవి ?—

రాదగ్గ కష్టాలా ఇవి ?

అనుక్షణం భగవంతుడ్నే నమ్ముకున్న కృష్ణారావుండవల్సింది ఇంత దీనస్థితిలోనా ?

తనలాంటి వాడుండేది ఇంత నిశ్చింతలోనా ?

ఏమిటన్యాయం ?

ఎక్కడుందీ దర్మం ?—

"రా నారయణా—"

కృష్ణారావు ఆదరంగా పిలుస్తుంటే చప్పున కళ్ళు తుడుచుకున్నాడు నారాయణ

ఈ మధ్య కావాలనే కృష్ణకి సన్నిహితంగా వుంటున్నాడు — సన్నిహితంగా రావాలనే ప్రయత్నిస్తున్నాడు

"రా—వంశీని తేలేదెందుకు ? నిద్రపోతున్నాడా ?—"

"ఆ విషయం మాట్లాడదామనే వచ్చాను "

చిన్నగా అన్నాడు నారాయణ

"ఏమిటది ?—"

వ్రాస్తున్నది వదిలి శాంతంగా అడిగాడు

"ఆ పసివాడ్ని నువ్వెలాగూ పెంచలేవు అసలు నిన్ను చూసే దిక్కేలేదిక్కడ అటువంటప్పుడు ఆ పాలుత్రాగేవాడ్ని పెంచడమంటే మాటలు కాదు నువ్వు వొప్పుకుంటే — నేనూ కల్యాణీ—బాబుని పెంచుకుంటాం— మాకెలాగూ పిల్లలు లేరు— వాడి బాధ్యతను తీసుకుని— నీకు నేను చేసిన అన్యాయానికి కాస్తైనా ప్రాయశ్చిత్తం చేసుకుంటాను "

నారాయణ కనుకొలికుల్లో నీళ్ళు మెరుస్తున్నాయి.

కల్మషం కడుక్కుపోయిన ఆ మనసులో ఆత్మీయతే కన్పిస్తోంది

"చెప్పు కృష్ణ —"

కృష్ణారావు పెదాలమీద ఎప్పటి చిరునవ్వే

"నేను భరించాల్సిన బాధ్యతను చేతకాని వాడిలా నీకేలా అప్పగించగలను నారాయణా — నేను పెంచుకున్న బతుకును— మరొకర్ని మొయ్యమంటం న్యాయమేనా ?"

ఇటువంటి సమాధానం వస్తుందని తెల్సు నారాయణకి

అందుకే పట్టువిడువ దల్చుకోలేదు

"ఏ బాధ్యతను — మా బాధ్యతగా అనుకుంటున్నామే గానీ- అదొక బరువుగా అనుకోటం లేదు— నువ్వే ఆలోచించు కృష్ణ— వంశీ— బొత్తిగా రోజుల పసివాడు కంటికి రెప్పలా కాపాడుకోవాలి వాడ్ని ఇటువంటి పరిస్థితుల్లో— ఈ స్థితిలో వున్న నీకిది సాధ్యమేనా ?— నిన్ను గురించిన శ్రద్ధ నీకే లేదు ఎప్పుడు తింటావో— ఏది తింటావో— ఎలా తింటావో కూడా అర్థం కావటం లేదు ఆ వ్రాతల్లో ధ్యానంలో — ఈ లోకంలోనే వుండవు నువ్వు— ఎంత చేస్తే ఆ పసివాడు పెద్దవాడవుతాడు ? నేనూ కల్యాణీ — బాగా ఆలోచించుకునే ఈ నిర్ణయానికి వచ్చాము "

ఆలోచల్లో పడిన కృష్ణారావుని అనునయంగా చూశాడు

" పెంచుకోటమంటే దత్తత కాదు వాడి ఆలనాపాలనా చూస్తూ వుంటాము నువ్వు నిశ్చలంగా వ్రాసుకోవాలన్న— నిశ్చింత కావాలి కదా — వాడీ రెండిళ్ళలోనూ పెరుగుతూ వుంటాడు కాదనకు కృష్ణ—నన్నీ విధంగానైనా, చేసిన పాపాలకు ప్రాయశ్చిత్తం చేసుకోనివ్వు నాకీ అవకాశం ఇవ్వవా ?"

చేతులు పట్టుకుని కన్నీటితో అర్థిస్తున్నాడు నారాయణ

కాదనలేకపోయాడు కృష్ణ

* * *

"మా మేనత్త తలచెడి మరో ఆధారం లేకుండా— దిక్కులేక ఇంటికొచ్చిందిరా— మంచి ఆవిడ చిన్నతనం నుంచీ కూడా పరమ భక్తురాలు— మా ఇంట్లో వుంచుకోవచ్చు కానీ ఇక్కడ నీ దగ్గర వుంటేనే—నిన్ను కనిపెట్టుకుని వుంటుంది నీ సంగతి నాకు తెల్సు కదరా — వ్రాస్తూ వ్రాస్తూనే— ఇంకో లోకంలోకి వెళ్ళిపోతావ్ ఇంట్లో ఏ దొంగపడి దోచుకున్నా చూసే దిక్కు వుండదు అదీకాక — ఎంతలా చిక్కిపోయావో చూడూ— మనిషి బ్రతికున్నంత కాలమైనా— ఆరోగ్యం చూసుకోవాలా? నీ కోసం కాకపోయినా నీ లక్ష్యం కోసమైనా —"


నారాయణ ఒక స్థిర నిశ్చయంతోనే వచ్చాడు ఈసారి కూడా

అనుకున్నది కాకుండా వెళ్ళడు

తను మరొకరికి ఈ విధంగా కూడా భారమవటం ఇష్టం లేకపోయినా— అభిమానాన్ని పెంచుకుని అడుగుతున్న నారాయణకు బదులు చెప్పలేకపోతున్నాడు

"ఆవిడని ఉద్దరించటానికి కాదు కృష్ణ ఆవిడ నిన్నేదో ఉద్దరించాలనీ కాదు మా ఇంట్లో తల దాచుకునేది ఇక్కడే వుంటుంది కనిపెట్టు

జరిగిన కథ — 19 : కృష్ణారావు, పద్మినిల వివాహం జరిగిన కొద్ది గంటలకే పద్మిని తల్లి యశోదమ్మ మరణిస్తుంది పద్మిని, కృష్ణప్రియల రాకతో తులశమ్మగారింట్లో చైతన్యం వస్తుంది శోభనం నాటి రాత్రి మూర్ఛ వచ్చి పడిపోయిన పద్మినికి సేవలు చేసి అనునయిస్తాడు కృష్ణ పద్మిని మంటల్లోపడి మరణిస్తుంది కృష్ణ, కృష్ణప్రియల వివాహం జరిగిపోతుంది కృష్ణప్రియ గర్భవతి అవుతుంది గోదావరి పుష్కరాలకు వెళ్ళిన సరోజినమ్మ, తులశమ్మ, లక్ష్మిల శవాలు తిరిగివస్తాయి కృష్ణ, కృష్ణప్రియలకు సత్యవతి పుడుతుంది ఆ పిల్లకు వయసుకు మించిన ఆలోచనలు, అనుమానాలు వస్తుంటాయి వాటిని తన తండ్రితో చెప్పి తీర్చుకొంటుంది శ్రీహరిగారితో పూరీ జగన్నాథం వెళ్ళిన సత్యవతి అక్కడ ఆ జగన్నాథుడిని చూస్తూనే ప్రాణాలు విడుస్తుంది కృష్ణప్రియ కొడుకుని కని చనిపోతుంది



కున్నందుకు ఇంత తిండి తింటుంది ఇంటిని కనిపెట్టుకుండే మనిషంటూ వుండాలి అందులో వంశీ కూడా— బాగా అలవాటయ్యాడావిడ దగ్గర వాడిక్కడకు వచ్చినా— మా ఇంట్లో వున్నా— నువ్వు నిశ్చింతగానే వుండొచ్చు బహుశా ఇంతకు తప్ప నిన్ను కోరదగ్గవి మరేమీ వుండవనుకుంటా— కాదనకురా —''

మరో మాటకి ఆస్కారం లేకుండా వెళ్ళిపోయాడు నారాయణ

లలితమ్మ — బాధ్యతాయుతంగా ఆ ఇంట్లో అడుగుపెట్టింది

* * *

కృష్ణారావు 'శ్రీకృష్ణతత్వ' రచన ఇప్పుడు యదేచ్ఛగా సాగుతోంది

బంధనారహితమైన స్థానము, నిశ్చలమైన జ్యోతిలా అతని హృదయంలో వెలుగుతోంది — ఆ వెలుగును పదిమందికీ పంచాలనీ ఆశయం — ఏకైక లక్ష్యంగా అతనికి అమిత బలాన్ని అందిస్తోంది

ఇప్పుడు కృష్ణారావు ప్రవర్తన అందరికీ ఆశ్చర్యాన్ని కల్గిస్తోంది

అతని వ్యక్తిత్వం విస్మయాల్ని చేస్తోంది

''ఇదెలా సాధ్యం ? అందరూ కళ్ళముందే వెళ్ళిపోయారే — ఆ దిగులు కాస్తకూడా లేదే ఈ మనిషిలో —''

''అసలితను మనిషా ? ఏ మనిషైనా ఇలా ప్రవర్తించగలడా ?''

సుఖదుఃఖాలకు దూరంగా — భవబంధాలకు అతీతంగా ఇంత విరాగిలా జీవితాన్ని గడపటం సాధ్యమా ? తన వాళ్ళు వెళ్ళిపోయారే ! ఆ మనిషిలో విచారమే లేదెందుకని ? ఎప్పటిలాగే వుండగలుగుతున్నాడెలా ?

ఈ సందేహాలు — కృష్ణారావు విన్నాడు.

సమాధానంగా నవ్వాడు ఆదే నవ్వు — మిన్ను విరిగిపడ్డా చెలించని నవ్వు

''దయచేసి చెప్పండి మీవాళ్ళు గుర్తుకు రారా — వాళ్ల జ్ఞాపకాలు పిచ్చివాడిని చెయ్యటం లేదా ? లేదంటే అది ఎలాగో చెప్పకూడదా ?''

అంతకన్నా కృష్ణారావుకు కావల్సిందేముంది ?

''నా వాళ్ళా— గుర్తుకువస్తారా ? ఎందుకు రావాలి ? అసలు నాదంటూ ఏముంది ? ఈ దేహం నాదా ? ఈ ఇల్లు నాదా ? నాదే ఐతే శాస్వతాలు కావా ? ఈ పరిసరాలూ — ఈ బంధాలూ — ఇహంలో కల్పించుకున్న సర్వం కేవలం మోహం భార్యా, పుత్రులు, తల్లీ, తండ్రీ, బంధువులూ, నాదని మోస్తున్న ఈ శరీరమూ నాదా ? 'నాది' అన్న భావమే కదా మనిషిచేత సర్వ పాపాలనూ చేయిస్తోంది — ఈ స్వార్థమే లేకపోతే — సర్వం భగవన్మయమేగానీ, మిగతావన్నీ అనిత్యయములన్న భావాన్నే పెంచుకుంటూపోతే లోకానికి తావెక్కడిది ? సకల పాపాలకూ ఆధారమెక్కడనుంచి వస్తుంది ? కేవలం మాయచేత కర్మవశాత్తు— ఈ శరీరంలో బంధింపవడ్డానన్న భావం అజ్ఞానాన్ని దూరం చెయ్యదా ? ఎముకలతో — మాంసంతో చెయ్యబడ్డ ఈ శరీరం నాదికాదన్న భావం — తనమీద తనకే మోహాన్ని కల్గించక విరక్తిని పెంచే భావన— ఇతరుల గురించి ఏ విధమైన బాధను పెంచుకుంటుంది ? ఎందుకు పెంచుకోవాలి ?''

''మరి ఇన్నీ తెలిసీ — సంసారం ఎందుకు చెయ్యటం ? బాధ్యతలు ఎందుకు పెంచుకోటం ? వాటికోసం ఎందుకు శ్రమపడటం ?''

కృష్ణారావు నిశ్చలంగా చూశాడు

''సంసారం చెయ్యటం కేవలం ధర్మాన్ని నిర్వర్తించటంకోసమే ఇతరుల్ని ధర్మబద్ధులను చెయ్యటంకోసమే — ఫలాపేక్ష లేకుండా కర్మలను చెయ్యటం ఉత్తమ లక్షణం మనసులో — సర్వాన్నీ పరిత్యజించికూడా — ధర్మం కోసం సంసారం చెయ్యాలి మనసులో ఆవేశాన్నీ — కోరికల్నీ చంపుకునికూడా — తను దేనికీ కర్మను కానని తెల్సుకునికూడా — కేవలం పైకి నటించాలి కర్మగా విధిని నిర్వర్తిస్తున్నట్టు కన్పించాలి — కేవలం నటన అంతే —''

''స్వజనంమీద నటన చూపిన వాళ్ళు— ఇతరులమీదా చూపే అవకాశం వుంది కదా— ఇది నటనే అవుతుంది గానీ యదార్థం ఎలా అవుతుంది ?—''

కృష్ణారావు కళ్ళల్లో వాత్సల్యం తొణికేది

''స్వజనం— పరజనమనే— బేధం ఎక్కడుంది ?— స్వజనంగా కన్పించే వాళ్ళతో— ప్రవర్తించే తీరు కర్తవ్యంగా కన్పించినా— కర్త తనే అన్పించినా— కర్త తను కాదన్న భావంతో బాటు— మనసు విశాలమౌతుంది 'వీళ్ళు స్వజనమనుకోటం' మనసును కుంచింప జేస్తుంది. సంకుచిత తత్వాన్ని పెంచుతుంది

కర్మయోగి

అన్నింటా సమానతను చూడగలిగేదీ— అందరూ నావారనే భావాన్ని పెంచేదీ— కర్తృత్వాభిమానాన్ని పరిత్యజించి— సంసార బంధాన్ని ఆమోదించినప్పుడే ఈ శరీరం తనది కాదని తెల్సి—తనదేలా ఏ విధంగా నటన చేస్తున్నామో అదే విధంగా అందరిలో వుండే ఆ భగవదాత్మను గురించి కూడా— తనలోని దైవత్వాన్ని చూడ గలిగి కూడా— పైకి వేరువేరన్న భావాన్ని వ్యక్తం చేస్తున్నా— ఈ సమత్వ భావం— 'నాది' అన్న భావాన్ని— మనసులోనే నశింపజేస్తుంది దుఃఖానికి అతీతంగనూ—లక్ష్యానికి చేరువగానూ వుంచుతుంది—''

కొందరికి అర్థమయ్యీ— మరి కొందరికి అర్థమవకా- మొత్తానికి మౌనంగానే వినేవారందరూ

''కృష్ణా— మనతో బాంధవ్యాన్ని పెంచుకున్నవాళ్ళు మనముందే కళ్ళుమూస్తుంటే ఆ బాధను తట్టుకోటం సామాన్యులకు చేతనౌతుందా ? అన్నిటికన్నా భరించలేనిది— ఆత్మీయుల మరణమంటాను—''

నారాయణ సమాధానం కోసం ఎదురు చూస్తున్నాడు

''అంతా విని నువ్వీ ప్రశ్న అడుగుతావనుకోలేదు ఈ అడగటం కేవలం నా నుంచి సమాధానాన్ని రాబట్టటానికే అనుకుంటున్నాను అవును అన్నిటికన్నా భరించలేనిది ఆత్మీయుల మరణమే కానీ— అది శాశ్వతం కాదు ఆ గాయాన్ని కాలం మాన్పివేస్తుంది ఇది సహజం ఎటువంటి దుర్బలుడైనా— కాలంచేత ఊరడింపబడతాడు ఓదార్పు నందుకుంటాడు మామూలు స్థితికి రాగలుగుతాడు అప్పుడు ఆలోచించాలి— మన మెందుకు బాధ పడ్డాం ? ఎందుకు బాధ పడాలి ? అందరం చేరుకొనే గమ్యమొక్కటే— అంటే స్మశానం కాదు నిరాకారుడైన ఆ దైవంలోకి తుచ్ఛమైన ఈ శరీరాన్ని వదిలి— అనంతమూ— అమరమూ ఐన ఆ దైవత్వంలోకి— రేపు మనం వెళ్ళబోయే చోటికి— విధివశాన, కర్మకు బద్ధుడు ఒకడు ఇవాళే వెళ్ళాడని— బాధ పడటం— మతి పోగొట్టుకోవటం—మనం చెయ్యాల్సిన విధులను చెయ్యలేక పోవటం మంచిదా ?''

చూసిన కొద్దీ మాట్లాడినకొద్దీ— సరికొత్తగా కన్పించేవాడు కృష్ణారావు

ఎంతటి పరిచయస్థులకైనా అపరిచితంగానే అన్పించేవాడు

ఎంతటి అపరిచితులైనా ఆత్మీయతను పంచేవాడు

తను తనుగా మిగిలిపోయినా—తను అందరి కోసం వున్నానన్న బావన అందరికీ అదించేవాడు

అందుకే వయోబేధం లేకుండా ఆత్మీయుడయాడందరికీ

ఎదుటివారి బాధను చూసి తమ బాధను మరిచిపోయేవారున్నారు— వారి బాధల్ని అధికం చేసి తాము ఆనందాన్ని పంచుకునేవారున్నారు

పగవారి కష్టాలతో- తాము సుఖాల్ని కొనుక్కొంటూ—

తమవారనే భవనానికి దూరంగా—స్వార్థాన్ని పెంచుకుంటూపోయే ప్రబుద్ధులే అధికంగా వున్న ఈ రోజుల్లో —

మాట మంచితనంతో— స్వార్థమెరుగని అంతరంగంతో— తన శ్రమతో ఇతరులకు ఫలాన్నందించాలనీ—

ఒక మంచిమాటతో ఎటుటివారి మనోవేదనను పోగొట్టాలనీ -- ఆశించేవారెవరు ? కృష్ణారావులా నిలబడగలిగే వారెవరు ?

* * *

వంశీ కృష్ణ పెద్దవాడవుతున్నాడు

రెండిళ్ళల్లోనూ అరమరికలు లేకుండా పెరుగుతున్నాడు

నారాయణా, కల్యాణి దగ్గర—చనువుతో అల్లరి చేసేవాడు గారాబం సుతిసేవాడు స్వేచ్ఛగా వుండేవాడు—

కానీ—కృష్ణారావు దగ్గర చనువు పెరగలేదు

బెరుకు పోలేదు

పంతనంలో పాలు ఎట్టటం తప్ప—ఊహ తెల్సినప్పట్నుంచీ వంశీని ఆకట్టుకోలేకపోయింది లలితమ్మ

ఎక్కువకాలం నారాయణ ఇంట్లోనే గడిపినా—తన ఇంటికి రాగానే విచిత్ర స్పందన కలిగేది తన తండ్రిమీద గౌరవభావం పెరిగేది ఏకాకిగా వున్న ఆయనకి దగ్గర అవాలన్నా అవలేక పోయాడు వంశీ అలాగని ఆయన్ని చూడకుండా వుండటం కూడా సాధ్యమయేది కాదు

ఏకాగ్రతతో ఒక లక్ష్యంతో వ్రాసుకుంటూ పోయే తండ్రి లక్ష్యమేమిటో అర్థమయేది కాదు

ఆ వ్రాతలవల్ల ప్రయోజనమేమిటో ఆలోచించే వయసు కాదు

ఐనా అతను అర్థం చేసుకున్నంత వరకూ— తండ్రి మామూలు మనిషికాదు ఆయన్లో ఏదో వుంది అందుకే అందరూ అంత గౌరవిస్తారు అందుకే అంత ప్రత్యేకతతో చూస్తారు ఎవరేం చేసినా క్షమించగల మనసుంది క్షమిస్తాడు.

* * *

వంశీ స్కూల్ ఫైనల్ ఫస్ట్ న పాసయాడు

రిజల్ట్స్ తెలియగానే--ముందుగా తండ్రికి చెప్ప కాళ్ళకు దణ్ణం పెట్టాడు

తండ్రినుంచి ఎంతో ఆనందాన్ని ఆశించాడు. తన కొడుకు ప్రయోజకుడౌతున్నాడంటే— ఎంతో గర్వం చూడగలననుకున్నాడు. తన్మయత్వంతో తనని కౌగిలించుకుని సినిమాలోలా ఆనంద భాష్పాలు రాలుస్తాడనుకున్నాడు.

తలెత్తి చూసి నిర్విణ్ణుడయాడు

కృష్ణారావు పెదాలమీద చిరునవ్వే మెరుస్తోంది

ఆ కళ్ళల్లో ఆనందమే తొణుకుతోంది —

ఐనా—వంశీకి అదంత క్రొత్తగా అంత ప్రాముఖ్యమున్నట్టుగా అన్పించలేదు

''మంచిది నాయనా—ప్రతీక్లాసూ నువ్విలాగే క్లాసులో పాసవాలి—''

ఈ మాత్రాన్ని మాత్రమే ఆశించలేదు వంశీకృష్ణ

నారాయణ ఇంట్లో పండగ చేసుకున్నారు వంశీని ఆకాశానికి ఎత్తేరు అతని భవిష్యత్ మీద ఊహాగానాలు చేశారు వంశీకన్నా ఎక్కువగా సంతోషపడినట్టు కన్పించారు

వంశీకి తృప్తి కలిగింది అనుకున్న ఆదరణ లభించింది కోరుకున్న గౌరవాన్ని అందుకోగలిగాడు

తెలివీ — డబ్బు — సరసతీ పుష్కలంగా వున్నాయి వీటిని వృధా చేసుకోటం మంచిది కాదని గ్రహించాడు

ఇటీవల చైతన్యసేవ (హైదరాబాదు) వారు జరిపిన ''హోటల్ పరిశ్రమ — సాంఘిక ప్రయోజనం'' గోష్ఠిలో అధ్యక్షులు శ్రీ పోతుకూచి సాంబశివరావు ప్రసంగిస్తున్న దృశ్యం శ్రీయుతులు వై బాలకోటయ్య, విఠల్‌పాయ్, దామోదరం, మునుస్వామి, బి టి ఎల్ ఎన్ చౌదరి, టి.ఎస్. రామారావుగార్లని కూడా చిత్రంలో చూడవచ్చు.



మీ పంటలకు కావలసిన పోషణ అందుతోందా?

జై కిసాన్ సంపూర్ణ 19:19:19

జై కిసాన్ యూరియా 46.4% నత్రజని



ఏ ఇతర ఎరువు కన్నా హెచ్చు పోషక పదార్థములు కలవి!

* జైకిసాన్ సంపూర్ణ 19:19:19
  పోషక పదార్థములు 1:1:1 పాళ్లలో గల సంకీర్ణ ఎరువులలోకెల్లా మిన్నయైనది.
* నైట్రేట్-నత్రజని గల ఎరువులతో పోల్చితే, సంపూర్ణలోని నత్రజని ఏమీ వృధాపోదు.
* సంపూర్ణలోని పోషక పదార్థములన్నీ నీటిలో కరుగుతాయి.
* అందువలన పంటలపై దీని పనితనం తొందరగా కనబడుతుంది.
* జైకిసాన్ యూరియా 46.4%లో నత్రజని ఎంతో ఎక్కువ, బైయూరెట్ తక్కువ.
  అందుచేత ఇది అన్ని రకాలుగా వేయడానికి, పంటపై పిచికారి చేయడానికి సురక్షితమైనది
* అతి తెల్లనిది, అతి శుద్ధమైనది, అతి శక్తివంతమైనది.



జై కిసాన్ ఎరువులు

అత్యధిక దిగుబడి కోసం అత్యధిక పోషణ.

JAI KISAAN

జువారి అగ్రో కెమికల్స్ లిమిటెడ్, గోవా

ప్రాంతీయ విక్రయ కార్యాలయాలు: సికింద్రాబాద్, విజయవాడ, బెంగుళూరు, హుబ్లి, నాగపూర్, పూనా, జువారి నగర్.

LINTAS.ZUA.106-2315 TL

పట్టుదలతో — లక్ష్య సాధనలో—తండ్రి గుణాల్ని పుణికి పుచ్చుకున్నాడు

మొదట్నుంచీ-తనొక ప్రత్యేక పద్ధతిలో పెరిగాడు ప్రత్యేకంగా చూడబడ్డాడు ప్రత్యేకంగా గౌరవించ బడ్డాడు కూడా ఆ ప్రత్యేకతలో— ఏమాత్రం లోటు వచ్చినా సహించలేడు

ఆ ప్రత్యేకతను చివరిదాకా నిలుపుకోవాలనే తపనతోనే పట్టుదలగా చదవటం మొదలు పెట్టాడు

వంశీతో చదువుతూ సమవుజ్జీగా వుంది భవానీశంకర్ అతను శివభక్తుడుగా పేరు మోసిన సదాశివరావు పుత్రుడు ఉద్యోగరీత్యా ఈ ఊరొచ్చి రెండు మూడు సంవత్సరాలైంది విభూధి అడ్డంగా పెట్టి దర్పంగా తిరిగే సదాశివ రావు తీవ్ర పరదైవ దూషకుడు శైవ శిద్ధాంతాలనీ శైవమతాన్నీ మాత్రమే నమ్ముకున్న వాడు ఈశ్వర విభూతిని పొందటమే ముక్తి అనీ, విష్ణుభక్తి శ్రేష్టము కాదనీ శ్రీకృష్ణుడికి సరైన చరిత్ర లేదనీ చరిత్ర హీనుడ్ని పూజించటం తమకు తామే పాపాన్ని ఆహ్వానించుకోవట మనీ చెప్పేవాడు

ఆరోజు భవానీశంకర్ చాలా ఉత్సాహంగా కాలేజ్‌కి వచ్చాడు తనకు స్నేహితులనబడే వాళ్లందర్నీ తన ఇంటికి ఆహ్వానిస్తున్నాడు

"ఏమోయ్ వంశీ— నువ్వూ— మీ నాయనా శ్రీకృష్ణుడి భక్తులు కదా—అందుకే నిన్ను పిలవ లేదు రావాలనుకుంటే రా "

"ఇంతకీ ఏమిటీ విశేషం ? "

మనసు చివుక్కుమన్నా పైకి కన్పించకుండా శాంతంగా అడిగాడు

"ఇవాళ మా ఇంటికో మహాభక్తుడు వస్తున్నాడు, ఆయన సాధారణంగా ఎక్కడికీ ఎవరింటికీ రాడు మా నాన్న కూడా అంతటి భక్తుడే కదా— అందుకనే ఆయన్ని చూడాలనీ భక్తుల్ని అనుగ్రహించాలనీకూడా వస్తున్నాడు "

కర్మయోగి

శంకర్ గర్వంగా చెప్తుంటే వంశీకి అర్థం కాలేదు

"అనుగ్రహించటానికా ? అంటే ఏంచేస్తారు ? "

"అన్ని బాధలూ, జబ్బులూ, పోగొడుతాడు ఆయన మంత్రించి ఇచ్చిన ప్రసాదం తింటే చాలు ఎక్కడి జబ్బులక్కడే పారిపోతాయట ఆయిన పూజలకి శివలింగాలు కూడా ఇస్తాడు— వస్తావా ? వస్తేరా ?"


అందరితోపాటు వంశీ కూడా వెళ్లాడు

శంకర్ వాళ్లిల్లు పెళ్లివారి ఇల్లులావుంది స్వామి నిత్యానందులు తన కేర్పరిచిన సింహాసనం లాంటి ఆసనం మీద దర్పంగా కూర్చునివున్నారు ఆయన పెదాల మీద చిరునవ్వు మెరుస్తోంది సర్వజ్ఞుడిలా అందరి బాధలూ తీర్చే ఆర్తత్రాయ పరాయణుడిలా తనని చూడటానికి వచ్చిన వాళ్ల వంక జాలిగా చూస్తున్నాడు అభయహస్త మిస్తున్నట్టు మధ్య మధ్యలో అరచేతితో ఆశీర్వదిస్తున్నాడు

స్వామివారు చాలా ఖరీదుగా వున్నారు ప్రతికదలికలోనూ ఆభరణాలు తళుక్కున మెరుస్తున్నాయి ఖరీదైన సిల్కుబట్టలు సువాసనలు వెదజల్లుతున్నాయి

అక్కడకొచ్చిన భక్తపరమాణువులందరూ యధాశక్తిని కానుకలు చదివించుకుంటున్నారు కానుకలు ఇవ్వటం తీసుకోటం వాటిని గురించిన వివరాలు చదవటం ఈ కార్యక్రమం మీదే అందరూ దృష్టిని కేంద్రీకరించారు సమర్పిస్తున్నప్పుడు స్వాములవారిమొహం— సమర్పించిన కట్నం తాలూకు వివరాలు చదువుతున్నప్పుడు భక్తుల మొహాలూ పద్మాల్లా వికశిస్తున్నాయి

అంతకు ముందే స్వామివారు భక్తుల కోరికలూ కష్టాలూ వినటం వాటిని తీరుస్తానని హామీ ఇవ్వటం జరిగిపోయిందిట



భక్తులు స్వామివారిని సందేహాలు తీర్చ వలసిందిగా కోరుకుంటున్నారు

భక్తుల తరఫున సదాశివరావు సందేహాలు అడగటానికి తయారుగా వున్నాడు అతని చేతుల్లో ప్రశ్నల తాలూకు కాగితాలున్నాయి

"స్వామీ సర్వజ్ఞులు మీరు శివుడులో విష్ణువులో ఎవరు ఎక్కువో ఎలాగు చెప్పగలుగ తున్నాము "

స్వామివారు ఆదోలా నవ్వారు

అజ్ఞానిని చూసి జ్ఞాని నవ్వినట్టు నవ్వారు

"పిచ్చివాళ్ళల్లారా! ఏమిటీ ప్రశ్న జవాబు తెలియకే ప్రశ్నించారా ? కేశవునికన్నా శివుడధికుడు కాడా ! ఇందుకు నిదర్శనాలు కావాలా ? చెపుతాను వినండి — ఉదాహరణకు ఒకటి రెండు చెప్పగలనే కానీ — ఆయన అనంత లీలలనూ — శతకోటి మహత్యాలనూ చెప్పటానికి నేనెవర్ని ? నాకేం శక్తుందని ? ఐనా మీలాంటి భక్తుల అనుమానా లను పటాపంచలు చేయటానికే నాలాంటివాళ్ళు ఉన్నది లేనిచో మన జన్మము వ్యర్థము కదా —

కురుక్షేత్ర సంగ్రామమును గురించిన వివరాలు మీకందరకూ తెల్సేవుంటాయి అభిమన్యుడి చావుతో అర్జునుడు కృంగిపోయి ఆ దుఃఖంతో అభిమన్యుడి చావుకు కారణమైన సైంధవుడ్ని సూర్యుడస్తమించకముందే నాశనం చేస్తాననీ — అలా చెయ్యలేని పక్షంలో తనే ఆత్మత్యాగం చేసుకుంటాననీ ప్రతిజ్ఞ చేశాడు ఆ రాత్రి కలలో అర్జునుడికి విచిత్రమైన కల వచ్చింది అందులో అర్జునుడూ — కృష్ణుడూ — శంకరుడి దగ్గరకు వెళ్ళారు అర్జునుడు కృష్ణుడు చెప్పిన ఆనతి ప్రకారం శివుడిని ధ్యానించి పాశుపతాస్త్రం గెల్చుకున్నాడు శ్రీకృష్ణుడు శంకరుని భక్తుడని పురాణాలు ఘోషిస్తున్నాయి చక్రంతో సాధించలేననేకదా— స్వయంగా కృష్ణుడు పాశుపతాస్త్రాన్ని సంపాదించే విధానం అర్జునుడికి చెప్పింది — దానివలన ఆధిక్యత ఎవరిదో తెలియటంలేదా ?

మరొక్క దృష్టాంతరము శ్రీకృష్ణుడే అధికుడైతే ఉపపాండవుల్నీ — ఇతర పాండవుల బంధువుల్నీ కాపాడలేకపోయాడా —

అశ్వద్ధామ పరమశివుని ప్రసన్నం చేసుకుని కదూ — అందర్నీ చీల్చిచెండాడింది అసలు విషయముంకోటుంది యుద్ధం సాగుతుంటే — అన్ని అక్షౌహిణీ సేనలూ నేలకూలింది అర్జునుని ప్రతాపంవల్లకాదు శ్రీకృష్ణుని సారధ్యంవల్లా కాదు — శంకరుడు అదృశ్యుడై అర్జునుడికి ముందుండి — కాలుదు కనుక అందరినీ హతమార్చేశాడు శంకరుడ్ని నమ్మండి — సకల శుభాలూ కలుగుతాయి ఆధిక్యత ఉన్నవాడిని కొలుస్తే అధిక ఫలం కలుగుతుంది

శంకరుని ఆధిక్యత ఇంకా చెప్పాలంటే —"

వల్లభనేని శ్వేతలానా సమర్పించు శ్వేతచిత్ర ఇంటర్నేషనల్

శ్రీమతి కావాలి

"ఏమంటుంది మీసండే?"

"నాభార్య ఉద్యోగం చేయాలంటుంది"

(A)



లక్ష్మీఫిలింస్

జనార్దన్ ❀ శివశంకర్

DIMPLE

కె.వెంకట్రామరాజు
సమర్పించు



ఎ.ఆర్.ఆర్.పిక్చర్స్

ఈ తీర్పు ఇల్లాలిది

తాతినేని ప్రసాద్

నిర్మాత కె యల్ యస్ యస్ రామచంద్రరాజు

ఒక్కడొక్క క్షణం వుండాలన్పించలేదు వంశీకృష్ణకి —

వంశీలాగే ఎవరి బలవంతంమీదో వచ్చిన నారాయణ మిత్రులూ చివ్వున లేచివచ్చేశారు కారణం —

శివకేశవులకి ఆపాదించబడుతున్న బేధాన్ని చూడలేక

* * *

ఆరోజు నారాయణ బృందం మరికొందరు పెద్దల్ని తీసుకుని కృష్ణారావు దగ్గరకు వచ్చారు మామూలుగా వున్నవారు వుండగా ఆరోజు హాలంతా జనంతో కిటకిటలాడుతోంది

ఇంతకుముందు ఎక్కువ శ్రద్ధ చూపించక పోయినా ఈరోజు వంశీకృష్ణ కూడా కుతూహలం[illegible]ర్చున్నాడు

“[illegible] ఎనికట్టుకు వచ్చారు ?”

కృష్ణారావు చిరునవ్వులోనే సమ్మోహ నాస్త్రం నిక్షిప్తమై వుందేమో —

ఆ శాంత గంభీర స్వరంలోనే మత్తులాంటి మహత్తు వుందేమో — మాట్లాడలేకపోయా రెవ్వరూ —

“కృష్ణా — వ్యక్తిపూజ మంచిదా ?”

అంత సూటిగా అడిగే చనువును నారాయణే సాధించగలిగాడు

“కాదు అతను మహా భక్తుడైతే తప్ప”

“మహాభక్తుడైతే —”

“భగవంతుడు తనకుమించిన గొప్పతనాన్ని భక్తుడికి ఆపాదించాడు కనుక”

“భక్తుడు కాకపోతే వ్యక్తిపూజ దోషం కదూ”

“అవును —”

ధృఢంగా అన్నాడు కృష్ణారావు

“ధనధాన్యాలకూ—కానుకలకూ కట్నాలకూ ఆశపడేవాడూ — కేవలం వేషంతోనే మనుషుల్ని మోసం చేసేవాడూ — శిక్షార్హుడేకదూ”

“అవునూ —”

వాళ్ళెందుకొచ్చారో — ఎందుకిలా అడుగుతున్నారో అర్థం కావటంలేదు కృష్ణారావుకి

“శివకేశవుల మధ్యే బేధభావం చూపించే వాడినేమనాలి ?”

“అజ్ఞాని”

“అటువంటి అజ్ఞానిని పూజించేవారూ ?”

ఈసారి పరమేశ్వరశర్మ టక్కున జవాబు చెప్పాడు

“మూర్ఖులు —”

“నారాయణా — ఏమిటిదంతా ? — ఎవరి గురించీ ఉపోద్ఘాతం ?”

సమాధానం చెప్పటానికి కాస్త ఆవేశ పడ్డాడు నారాయణ

“కృష్ణా — పూర్వం నిన్ను నవ్వులపాలు చెయ్యాలని అనేక విధాల పిచ్చి ప్రశ్నలు వేసి — నేనే నవ్వులపాలయాను మురళీగానం ఆలాపించిన

కర్మయోగి

కొద్దీ తన్మయత్వం కలుగుతుంది అలాగే నువ్వు చెప్తున్నకొద్దీ నువ్వు చెప్పింది వింటున్న కొద్దీ — తన్మయత్వంలాంటిది కలుగుతుంది నీతో ఇన్నాళ్ళూ ఇంత సన్నిహితంగా వున్నామేమో పూవు సువాసన దారాని కంటినట్టు మాకేదో మిమిడి జ్ఞానం కలిగింది అందువల్లే స్వామి నిత్యానందుల్ని హర్షించలేకపోతున్నాం”

ఆయన గురించి కృష్ణారావుకూడా విని వున్నాడు

అందుకే ఇంకేమీ వ్యాఖ్యానం చెయ్య లేదు

“కృష్ణా — అభిమన్యుడు మృతి చెందాక, సైంధవుడ్ని చంపే ప్రయత్నంలో అర్జునుడు కృంగిపోయివుండగా శ్రీకృష్ణుడు — అతనికి శంకరునిచేత పాశుపతాస్త్రం ఇప్పించాడు ఎందుకు”

నారాయణ ఎందుకడుగుతున్నాడో సందర్భం అర్థమైంది కృష్ణారావుకి

“చక్రముతో ఎందుకు చంపలేకపోయా డని కదూ అడుగుతున్నావు — చెప్తాను విను — ఎవరు ఎవరిచేత ఏ సమయంలో ఏ విధంగా మృతి చెందవల్సి వుంటుందో ఆ విధంగా జరిగి తీరుతుంది సైంధవుడి మరణం అర్జునుని చేతిలోవుంది అతని తండ్రి తన కొడుకువల్ల చావాల్సివుంది అందుకే తను పూజించే శంకరుడిదగ్గరకు తీసుకువెళ్ళాడు”

పరమేశ్వర శర్మగారు ఆశ్చర్యంగా అడిగారు

“శ్రీకృష్ణుడు,శంకరుడ్ని పూజించేవాడా ?”

“అవును అలాగే శంకరుడి ఇష్టదైవం శ్రీహరి అసలు శంకరుడెవరు ? శ్రీహరి ఎవరు ? ఇద్దరూ ఒకరుకాదా — ఇద్దరి తత్వం ఒకటే కాదా ? భక్తులకోసం వివిధ పేర్లతో భక్తులు కల్పించుకుని ఉపాసించే వివిధ ఆకృతులతో వారి వారిని తరింపజెయ్యటానికే ఆ భగవంతుడు

“శ్రామికుడు”

వాడి బతుకును
నువ్వు ఆదుకుంటే
నీ పాలిట వాడు
పర్వతాల పసిడి మంచు—
వాడి బతుకుతో
నువ్వు ఆడుకుంటే
నీ పాలిట వాడు
పదునెక్కిన కత్తి అంచు—

— వీరపల్లె వీణావాణి

వివిధాకృతులని దాల్చాడుగానీ భగవంతుడొక్కడే కాదా — ఒకరిలోనే బేధ భావాలా ?”

“ఉపపాండవుల్ని—మిగిలినవారినీ అశ్వద్ధామ ఈశ్వరానుగ్రహంవల్లేకదా చంపింది మరి విష్ణుడు ఎందుకాపలేకపోయాడు ? ఈశ్వరుడే అశ్వద్ధామలో ఎందుకు ప్రవేశించాడు ?”

తలపండిన ఒక పెద్దమనిషి ఆరాటంతో అడుగుతున్నాడు

జవాబు అతనికి తెలియదనిపించదు ఎవరో కవ్వించగా పంతం మీద అడుగుతున్నట్టుంది

ఏనాడూ ఇటువంటి చర్చలలో పాల్గొని వంశీకృష్ణకి తన కళ్ళముందేదో అద్భుతం జరుగుతున్నట్టుంది ఎవరినీ ఏ మాత్రం నిందించక—సర్వదేవతా సమానత్వాన్ని బోధిస్తున్న తండ్రి సామాన్యుడిలా కన్పించటం లేదు

కృష్ణారావులో ఆవేశం కానీ—తొందరపాటు కానీ చూద్దామన్నా కన్పించటం లేదు

“మళ్ళీ అడిగినదే అడుగుతున్నారు పాండవుల్ని శ్రీకృష్ణుడు రక్షించాడు ఉప పాండవుల్ని శంకరుడు అశ్వద్ధామ ద్వారా నాశనం చేశాడు అంతే కదా— ఆయువు వున్న వాళ్ళని భగవంతుడు సురక్షిత ప్రదేశానికి జేర్చాడు ఆయువు లేనివారు శిబిరంలోనే మిలిగిపోయారు

“నిమిత్త మాత్రం భవసవ్యసాచిన్ అన్న భగవంతుని వాక్యం మర్చిపోకూడదు— నిమిత్త మాత్రుడుగా అశ్వద్ధామ నిలిచాడు అతని కళ్ళ ముందు విష్ణురూపం నిలిచింది చెలించక శంకరుడ్ని ప్రార్థించాడు అందుకని— ఆ భగవంతుడే శంకరుని రూపంలో సాక్షాత్కరించాడు— ఆయువు మూడిన వాళ్ళని సంహరించటం భగవంతుని పని— ఆ సర్వేశ్వరుడే మృత్యువుగా— అశ్వద్ధామని ఒక ఆయుధంగా చేసుకున్నాడంతే— ఇక్కడ కృష్ణుడు ఎందుకులేడు ?— శంకరుడెందుకు వున్నాడన్నది ప్రశ్నకాదు భగవంతుడే రెండు రూపాలు దాల్చాడు— అవసరమైతే ఎన్ని రూపాలైనా దాల్చగలడు

ఏకత్వాన్ని భిన్నం చెయ్యటం తగదు

భగవంతుని రూపాలనే బేధభావంతో చూడటం— దానిని అమాయకుల మీద ప్రయోగించి— వారి మనసుల్ని తప్పుదార్లు పట్టించటం తగని పని—”

కృష్ణారావు గొంతులో జీర కన్పించింది

“రావుగారూ — తమరు ప్రజలకి చెప్ప కూడదా ? వేషాలు వేసుకుని దొంగ భక్తిని చూపించే వాళ్ళని ప్రోత్సహించటం తప్పుని వాళ్ళు తెల్సుకుంటారు కదా —”

ఎవరో బాధగా అన్నారు

“ఏదో ఒకచోట కూర్చుని చెప్పినంత మాత్రాన తగిన ప్రయోజనం వుండదు శర్మ గారూ — నా భావాలనూ — భగవంతుడనుగ్రహించిన ఈ కొద్దిపాటి శక్తినీ— సాధ్యమైనంతవరకూ అందరి పరం చెయ్యాలనే నా తపన— అందుకే ఈ కృషి”

బరువుగా నిట్టూర్చాడు కృష్ణారావు

*   *   *

వంశీకృష్ణకు ఇంటర్‌లో ఫస్ట్‌క్లాసు వచ్చింది

డాక్టర్ కావాలన్న అతని కోరికను కృష్ణారావు సంతోషంగా అంగీకరించాడు

అర్హత మెడిసన్‌లో సీటు తెప్పించింది

విశాఖపట్నం వెళ్ళబోతున్న వంశీకి ఎన్నో విధల జాగ్రత్తలు చెప్పారు నారాయణ దంపతులు

కన్నకొడుకే దూరంగా వెళ్ళిపోతున్నట్టు కళ్ళనీళ్ళు పెట్టుకుంది కల్యాణి వంశీ వెళ్ళే రోజున కల్యాణీ, లలితమ్మ హైరాణ పడుతూ పిండివంటలు చేసి డబ్బాల్లో పేర్చారు ఊర గాయలు చిన్న చిన్న జాడీల్లో సర్ది ప్రయాణానికి ఏర్పాట్లు చేశారు

తను అనుకున్నది సాధించాడు

డాక్టర్ కాబోతున్నాడు గర్వంగా వుంది వంశీకి

అన్నివిధాలా అర్హతలున్నవాడు, వంశీకి డాక్టర్ కోర్సులో సీటొచ్చిందంటే చాలామంది సంతోషించారు

ఇంట్లో ఎక్కువకాలం గడపలేకపోతున్నా— తండ్రి దగ్గర అంత చనువులేకపోయినా తీరా వెళ్ళే రోజున బాధ అన్పించింది వంశీకి

ఒకరి జోలికి రాకుండా ఎప్పుడూ ఏదో వ్రాసుకుంటూ-వంటరి జీవితానికి అలవాటు పడిపోయిన తండ్రిని చూస్తే జాలివేసింది.

అన్నీ వుండీ—ఏమీ లేనివాడిలా—

తనువుండీ ఎవ్వరూ లేనివాడిలా—సాధువులా, విరాగిలా వుండే తండ్రికి తను లేకపోయినా లోటు వుండదు కానీ తనకే ఏదో లోటుగా వుంది

వెళ్ళబోతూ—కాళ్ళకు నమస్కరిస్తుంటే—

దాదాపు తనంతగా ఎదిగిన కొడుకుని మనసారా ఆశీర్వదించాడు కృష్ణారావు

"ఆరోగ్యం జాగ్రత్త నాన్నగారూ—"

ఇంకేమనాలో తోచలేదు వంశీకి

"నీ ఆరోగ్యం చూసుకో బాబూ—నాకేం— ఇంటిపట్టున వుండేవాడిని"

ఇంత చిన్న వయసులోనే—శారీరకంగా బాగా ఎదిగాడు వంశీ తెల్లగా పొడుగ్గా బలంగా— అందంగా హుందాగా కన్పిస్తున్న అతడ్ని చూస్తుంటే—వంశోద్ధారకుడి కోసం కలవరించిన తల్లి గుర్తుకు వచ్చింది పద్మిని గుర్తుకు వచ్చింది కృష్ణప్రియా గుర్తుకు వస్తోంది

"చాలా దూరంకదా నాన్నగారూ అందులో కష్టమైన కోర్సుకూడా తరచుగా రావటానికి వీలుండకపోవచ్చు"

"ఫరవాలేదు నాయనా — పట్టుదలగా చదువు నీ లక్ష్యం సాధించు"

ఎందుకో వంశీకి గుండె బరువుగా అన్పించింది

*   *   *

మన చేతిలో లేనిదీ—రెప్పపాటుతో మనల్ని ముందుకు నడిపించేదీ—కాలం భవిష్యత్తును నిర్ణయించగలిగే శక్తి విధికే వుంది విధికీ— కాలగమనానికీ వున్న అనుబంధం—సంబంధం— అనూహ్యమైంది అతి బలవత్తరమైంది

ఒక ప్రణాళిక ప్రకారం లక్ష్యాన్ని రూపొందించి దానిని చివరిదాకా సాధించే అదృష్టం అందరికీ అందుబాటులో వుండదు

మనిషివేసే ప్రతి అడుగూ విధి ప్రేరితమై వుంటుంది

ప్రతి సంఘటనా—దాని తాలూకు ప్రభావం విధి చేత నిర్దేశింపబడే వుంటుంది ఈ సత్యాన్ని తెల్సుకోలేక — కర్తృత్వాన్ని తనమీదో— మరెవరి మీదో ఆపాదించి బాధపడటం — విధిని దూషించటం—అజ్ఞానానికి చిహ్నం

ఆ రోజు వంశీ దగ్గర్నుంచి ఉత్తరం వచ్చింది చదువుకని వెళ్ళాక చాలా తక్కువసార్లు ఇక్కడకు వచ్చాడు

మానసికంగా కూడా పరిణితి చెందిన వంశీ తన బాగోగుల్ని తను చూసుకునే స్థితికి వచ్చాడు

తన జీవితాన్ని తనే మల్చుకుంటున్నాడు

వంశీ వ్రాసిన ఉత్తరం చదువుతూ— అలాగే వుండిపోయాడు కృష్ణారావు

విషయమర్థమైనా ఎంతోసేపటికి మామూలు స్థితికి రాగలిగాడు

తీవ్ర సంఘర్షణకు సమాధానం చెప్పుకుంటూ సమాధానపర్చుకుంటూ నిశ్చలంగా వుండిపోయిన కృష్ణారావుని పలకరించే ధైర్యం లేనట్టు నిలబడ్డాడు అప్పుడే వచ్చిన నారాయణ

"ఉత్తరం చూశావా?—"

అంత గంభీరంగా కృష్ణారావుని ఎప్పుడూ చూడలేదు నారాయణ

అందుకే జంకుతూనే వంశీ వ్రాసిన ఉత్తరం అందుకున్నాడు

"చదువు —"

నారాయణ పైకి చదవబోతుంటే వారించాడు


"నేను చదివాను"

ఒకసారి కృష్ణారావుని చూసి చదవటాని కుపక్రమించాడు నారాయణ

అది వంశీ వ్రాసిన ఉత్తరంలా లేదు ఎదురుగా నిలబడి మాట్లాడుతున్నట్టే వుంది

"నాన్నగారికి, నమస్కారాలు క్షేమం అక్కడ మీరు క్షేమంగా వున్నారని తలుస్తాను నేను పరీక్షలు బాగా వ్రాశాను తప్పకుండా పాసవగలననే నమ్మకం నాకుంది నాన్నగారూ — ఒక ముఖ్య విషయం మీకు వ్రాయాలి ఎలాగూ నేను వస్తున్నాను కానీ నాకంటే ముందే ఈ ఉత్తరం మీకందాలి కారణం ఊహించగలరను కుంటాను మీముందు నిలబడి చేసినదీ — జరిగినదీ చెప్పే ధైర్యం నాకు లేదు అదీగాక అందరి ఎదుటా మిమ్మల్ని చిన్నబుచ్చటం మీరు మానసికంగా కృంగిపోయి చులకనవటం నాకు ఇష్టంలేదు అందుకే ఆ విధంగా కూడా మీరు నిల్చదొక్కుకోవాలనే వ్రాస్తున్నాను

నాన్నగారూ చిన్నతనంనుంచీ మీ దగ్గర నాకు చనువులేని మాట నిజమే అందుకని ఈ సంఘటనవల్ల భక్తి గౌరవాలు కూడా లేవనుకో వద్దు మీరు అందర్లాంటివారూ కారు నేను మామూలు మనిషిని అందుకే మీకు దగ్గర కాలేకపోయినా మిమ్మల్ని చూసి గర్వించేవాడిని నా తప్పును కప్పిపుచ్చటానికి ఇలా వ్రాయటం లేదు అసలు తప్పు చేశాననే భావనే నాకు లేదు కారణం మీ తరంకీ మా తరంకీ వున్న అంతరం మీ మనసూ — నా మనసూ ఆలోచించే తీరులో వున్న వైవిధ్యం కానీ ఒకటి మాత్రం ఏకీభవి స్తోంది అదే సర్వజన సమానత్వం అందులో



కూడా కాస్త భేదముందేమో అందర్లోనూ భగవంతుడున్నాడనీ – అందరివీ శరీరాలు వేరు కానీ ఆత్మలు ఒకటేననీ మీ విశ్వాసం ఐతే తరం తెచ్చిన మార్పువల్ల నేను మరో విధంగా ఆలోచిస్తున్నాను ఒక్క ఆత్మలే కావు, ఈ శరీరాలూ – అందులో వున్న రక్తమాంసాలూ కూడా వేరుకావు ఒకటేనని ఈ శరీరం కూలిపోగానే ఆత్మలు ఏకమై భగవంతునిలో కల్సిపోతాయంటారు మీరు ఈ శరీరాలు కూలకుండానే మనసులు కలుపుకుని – కుల రాహిత్యంతో ఏకమవాలంటాను నేను శరీరానికి కులమతాలున్నాయనీ – ఆత్మ స్వచ్ఛమైందనీ– దైవస్వరూపమనీ అంటారు మీరు ఈ శరీరాని కుద్దేశింపబడ్డ కులాలూ–మతాలూ–మిధ్యలనీ– మానవ నిర్మితాలనీ అంటాను నేను భగవంతునిలో బేధాలు లేవని ఏకత్వ సాధనకోసం శ్రమించారు మీరు అటువంటివి– మనుష్యుల్లో బేధాలు వుంచటం బేధ భావంతో చూడటం అమానుషమన్న భావంతో ఆ బేధాన్ని స్వల్పంగా తొలగించటానికి కృషి చేశాను

నాన్నగారూ – నన్ను నేను సమర్థించుకోటానికి మీతో పోల్చుకోటంలేదు నేను నమ్మిన సూత్రానికి కట్టుబడి – మీతో పోల్చుకుని సంతోషిస్తున్నాను

నాన్నగారూ – అసలు విషయానికొస్తున్నాను పీటర్‌పాల్‌గారు మా ప్రొఫెసర్ ఆయన కూతురు మేరీ నా క్లాస్‌మేట్ మొదట్నుంచీ – ఇప్పటిదాకా కాలేజీలో కల్సి చదివాము ఒకర్నొకరం అర్థం చేసుకున్నాము ఒకర్ని విడిచి బ్రతంలేని స్థితికి వచ్చాము ఇద్దరం కల్సి తిరగటంతో కాలేజీలో కాస్త అలజడి కలిగింది నేను తిరగటమేగానీ – మేరీని వివాహం చేసుకోవనే ఉద్దేశ్యంతో వున్నారు అందరూ కారణం నా కులం అందరికీ తెల్సిన మన సాంప్రదాయం పీటర్‌పాల్‌గారు నన్ను పిల్చి అడిగారు మందలించారు మీరు మా పెళ్లికి వొప్పుకోరనుకుంటున్నాను అలాగే – మేము ఒకర్నివిడిచి ఒకళ్ళ వుండలేము కూడా –

అందుకే నాన్నగారూ ధైర్యం చేశాను మీరెలాగూ వొప్పుకోరు కనుక– ఆ తరువాత వొప్పిస్తాననే భరోసాతో– మేరీని పెళ్ళి చేసుకున్నాను ఈ విషయం అంకుల్‌కి కూడా తెలియనివ్వలేదు ఇప్పుడే ఆయనకీ ఉత్తరం వ్రాస్తున్నాను మీ సంగతి పూర్తిగా తెల్సుకున్న మేరీ నాన్నగారికి ఒక భయంకూడా పట్టుకుంది ఈ పెళ్లి ఇష్టంలేని మీరు– అంత ఆస్తినీ– కోపంతో ఏ ధర్మ సంస్థలకో – దేవాలయాలకో వ్రాస్తారోనని ఎందుకంటే–ఎంతో గారాబంగా పెరిగిన మేరీ అత్తవారింట్లో లేమి వుండకూడదని తండ్రిగా ఆయన బాధ నాన్నగారూ– ఆస్తికోసం నేనలా వ్రాయటంలేదు– మీకు ఎవరేం చేసినా కోపం రాదని బాగా తెల్సిన నేను వాళ్ళని సమాధానపర్చలేక పోతున్నాను రేపు నాతో వాళ్ళు కూడా వస్తున్నారు వాళ్ళు ఆస్తి విషయాలడిగినా– మీరు మనసును బాధ పెట్టుకోకుండా వుండాలనే మీకు ఇవన్నీ కూడా వ్రాస్తున్నాను నాన్నగారూ– మన ఇంట్లోనే ఒక తరానికీ– ఒక తరానికి– బేధాలంటూ ఏర్పడ్డాయి ఇది సరిక్రొత్త తరం మీరు హర్షించని మార్పు ఐనా సహృదయంతో అర్థం చేసుకుంటారనే నమ్మకం నాకుంది మీకు జీవితంమీద ఎటువంటి ఆశలూ లేవు కోరికలనలే లేవు అందుకే నా ముచ్చటను తీర్చగలరనీ మీ కోడల్ని హృదయపూర్వకంగా ఆహ్వానించగలరనీ నమ్ముతున్నాను

మంగళవారం మధ్యాహ్నం అందరం అక్కడుంటాము– మీ తీర్పుకోసం ముందుగా అంకుల్ వాళ్ళింటికి వెళ్ళి – వాళ్ళతో వస్తాము

తప్పులుంటే– తప్పులు చేస్తే క్షమించటం మీ కలవాటు

అదే నా ధైర్యం

ప్రేమతో
వంశీ

ఉత్తరం పూర్తిచేసి తల దించుకున్నాడు నారాయణ

చేతులు కంపిస్తున్నాయి గుండెల్లో మంచు గడ్డకట్టుకుంటున్నట్టుంది

ఎంతో సేపటిగ్గానీ తెప్పరిల్లలేకపోయాడు

''నన్ను క్షమించు కృష్ణా– పెంపకం నీదే అయుంటే– ఇలా జరిగి వుండేదే కాదు– తప్పు నాది కూడా వుంది–''

'' ''

''నిప్పును కడిగే వంశం– ఈ రోజు వర్ణ సంకరమౌతోంది– నీ మనసెలావుందో అర్థం చేసుకోగలను– అందుకే– నీ తీర్పెలావున్నా, వాడిని పెంచిన పాపానికి నేనూ తల వంచే తీరుతాను–''

'' ''

''నీకిలా జరుగుతుందని తెలియదు కృష్ణా! ఒక్కగా నొక్కడని అపురూపంగా పెంచాం ఏదడిగితే అది ఇచ్చాం అతను పంతాలన్నీ తీర్చుకునేవాడు కానీ– ఇలా– వంశ ప్రతిష్టను కూడా చూడకుండా ప్రవర్తిస్తాడనుకోలేదు ''

'' ''


''కృష్ణా– ఏమిటాలోచన ? వాళ్ళొచ్చేది రేపే, ఏమాలోచించావు ?– నీ నిర్ణయం ఏమిటి ?–''

గద్గదంగా అడుగుతున్నాడు నారాయణ

''ముందు వాళ్ళను రానివ్వు–''

మరో మాటకు ఆస్కారం లేనట్టు కృష్ణారావు గొంతు ఖంగుమంది

[ఇంకా వుంది]



శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం

జగత్ప్రసిద్ధి బడసిన సకలకళా సారస్వత నిలయం శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయం ఏడుకొండలవాని ప్రాభవం వల్ల శోభాయమానంగా వెలుగొందుతున్న తిరుపతి పురంలో మణి కిరీటం ఈ విశ్వ విద్యాలయం! విద్యాకేంద్రంగా విద్వత్ క్షేత్రంగా విశిష్టతను అలరించుకొని తిరుపతి విరాజిల్లడానికి ఎందరో మహానుభావుల కృషి తాలుకూ నేపథ్యం ఎంతగానో ఉంది అంతకుమించి వేంకటాచలపతి అభయ హస్తముంది దేవునిపైన నమ్మకం లేనివారు కూడ దేవుని పేరిట వస్తున్న సొమ్మును విద్యకోసం ఖర్చు పెట్టడాన్ని వ్యతిరేకించరు విద్యపరంగా తిరుమల తిరుపతి దేవస్థానం వారు తీసుకొంటున్న చర్యలను ఎవరైనా కొనియాడుతారు

త్వరలో మూడుపదులు నిండుతున్న ఈ విశ్వవిద్యాలయం అఖిల భారత స్థాయిలో అనూహ్యమైన స్థాయికి రావడం సామాన్యమైన విషయం కాదు విశ్వవిఖ్యాతి పొందడానికి నిరంతర పరిశ్రమే మూల కారణమని చెప్పక తప్పదు ప్రగతి పథంలో ఎన్నో మైలు రాళ్ళను దాటుకొంటూ సుదీర్ఘంగా పయనిస్తున ఈ విశ్వ విద్యాలయం ఏర్పడడానికి ముఖ్యకారకునిగా ఒకప్పటి మన రాష్ట్ర ముఖ్యమంత్రి లోక్‌సభ స్పీకర్ దేశాధినేత అయిన శ్రీ నీలం సంజీవ రెడ్డి గారిని పేర్కొంటారు ఆ గౌరవ చిహ్నంగానే విశ్వ విద్యాలయ పరిపాలనా భవనానికి ఆయన పేరు ఉంచడం జరిగింది మహామహుల అంకిత సేవాదక్షతే కళ్ళముందు కదలాడే భారతీ నిలయమైనది

విశ్వ విద్యాలయం సంకేతమే ఎంతో ఉదాత్తమైనది ఎంబ్లెమ్‌లోని శంఖం కర్తవ్యబోధ చేస్తుంది పద్మం లక్ష్యాన్ని నిర్ణయిస్తుంది ఏడుకొండలూ దాటుకొని వెళ్ళవలసిన కష్టతరమైతే పద్మానికి అటువైపున ఇటువైపున ఉన్న ఏనుగులు చెక్కు చెదరని ధైర్యసాహసాలకు ప్రతిబింబాలౌతాయి సమ్యజ్ఞత సాధనే జ్ఞాన సముపార్జన అన్న అర్థవంతమైన ఇంగిత జ్ఞానాన్ని ఎంబ్లెమ్ స్పష్టపరుస్తుంది అక్షరజ్ఞానం మాత్రమే చదువు కాదు ఆత్మ విమర్శనము అంతరాత్మ పరిశోధనము అనేవి కూడ ఉండాలని సంకేతం ప్రబోధిస్తుంది సంస్కరించుకోవడం మన చేతుల్లోనే అని గుర్తించి అందుకు అనుగుణ్యంగా స్పందించవలసి ఉంది సంకేతంలోని ఐరావత మేరుపర్వతాలు ఆకార పుష్టి నైవేద్య నిష్ఠ లాంటి మూర్ఖ కుంభాలు కాకూడదు

సప్తగిరీశుని పాదాల ముంగిట వెలసిన విశ్వ విద్యాలయం వనలేని ప్రకృతి అందాలను ఆభరణాలుగా చేసుకొని అత్యంత రమణీయంగా ముగ్ధమోహనంగా మధుర మనోహరంగా జగజ్జేగీయమానంగా వికసిస్తూ ఉంటుంది గురుకులంలా భాసిస్తుంది అధునాతనమైన కట్టడాలు సాంకేతిక వైదుష్యమంతా కలబోసి నిర్మించిన భవనాలు ముందుచూపుతో రూపొందించిన క్రోటన్ మొక్కలు అంబరాన్ని చుంబించే యూకలిప్టస్ చెట్లు సూక్తులతో సామెతలతో కనిపించే రాతిఫలకాలు అత్యంత శాస్త్రవంతంగా ఏర్పరచిన ప్రయోగశాలలు సాహిత్య సౌరభాల గుబాళించే పరిశోధనా భాండాగారాలు తడివినంతనే చరిత్ర చెప్పగల కంప్యూటరైజింగ్ యంత్రాలు ఆయురారోగ్య సంపత్తిని పెంచే క్రీడావనులు— ఒకటనేమిటి ఇలా ఎన్నో కానవచ్చి నేత్రపర్వం చేస్తాయి హృదయంలో నందన వనాన్ని ప్రతిష్ఠిస్తాయి మరో ప్రపంచంలోకి కొనిపోయిన భ్రమను కలిగించి చిత్తవిభ్రుతినీ చిత్తశాంతిని మహాహ్లాదంగా అందించితీరుతాయి కాకలుతీరిన కళాభిజ్ఞత అణువణువులోనూ సాక్షాత్కరిస్తుంది


నవీన ప్రపంచానికి కావలసినదంతా విశ్వ విద్యాలయం గుప్పిటలోనే ఉంది శాస్త్రం సాహిత్యం చరిత్ర గణితం తాండవమాడుతాయి బోధనలో కాని పరిశోధనలో కాని వేరుతున్న ఎత్తులు మార్గదర్శకంగా ఉన్నాయి సాంకేతిక శేముషి వినుతికెక్కుతోంది విశ్వకీర్తిని ఆపాదించుకొంటోంది సంగీతం నృత్యం చిత్రకళ శిల్పకళ, కవిత్వం విమర్శ రకరకాలుగా పలువిధాలుగా పండిత పామరులను రంజింప చేసేవిధంగా పరిఢవిల్లుతున్నాయి ఇంకా యింకా ఉరవడిస్తూ ఉంటాయి వైద్యం వ్యవసాయం న్యాయం తత్త్వం దశదిశలా వెలుగుతున్నాయి ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని నేటి సమాజానికి కావలసిన జీవ రసాయనిక శాస్త్రాన్ని వ్యాపార నిర్వాహక శాస్త్రాన్ని కంప్యూటరైజింగ్ టెక్నాలజీని ప్రపంచ సంబంధాల శాస్త్రాన్ని విస రింపజేస్తోంది ఈ యూనివర్శిటీ! ఎన్నో విదేశీభాషా ప్రాభవాలకు మళ్ళీప్రాణం పోస్తున్నది పరిశోధనా ప్రత్యయంగా సరికొత్త ఉడుపులు తొడుగుతున్నదికూడ ఈ యూనివర్శిటీయే!

పరిపాలనా వ్యవహారం వికేంద్రీకరించబడినది కావలి కడప కర్నూలు పట్టణాలలో విస్తరణ కేంద్రాలు ఏర్పడినాయి చిత్తూరు మదనపల్లి వంటి ప్రాంతాలలో విస్తరణకేంద్రాల ఏర్పాటుకు యోచనలు పరిశీలనలో తిరుగాడుతున్నాయి కార్యనిర్వహణ భారం పెరిగేకొద్దీ పరిపాలనా దక్షత బయటపడుతుంది ఈ విషయంలో ఈ విశ్వవిద్యాలయం ఇంకా పురోగమించవలసి ఉంది

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ప్రామాణికం కాగలదని ఆశిద్దాము ★



శ్రీ నీలం సంజీవరెడ్డి భవన్ దీనిపేరు విశ్వవిద్యాలయ పరిపాలనంతా ఇక్కడే నిబిడీకృతిమై ఉంది



★★ సాంకేతిక వైదుష్యానికి దర్పణం ఈ ఆడిటోరియం ఇలాంటి భవనం ఏ భారతీయ విశ్వవిద్యాలయానికీ లేకపోవడం విశేషం!

హైదరాబాద్ నోట్‌బుక్

తిరుమల రామచంద్ర

కుమారి జొన్నలగడ్డ అనూరాధ

సహజత సరళత, సుకుమారత లాలిత్యం పాత్రత్వం అభినయకల్పనా పాండిత్యం — వీటన్నిటి సమాహారం కుమారి జొన్నలగడ్డ అనూరాధ కూచిపూడి నృత్యం ఇటీవల (గడచిన మే నెల 29న) త్యాగరాజ సదనంలో ఆమె నృత్యం చూచినప్పుడు ఐదు సంవత్సరాల క్రితం భరతాచార్యులు డాక్టర్ నటరాజ రామకృష్ణ ఆమెను ఈ బాలనర్తకి భారత దేశంలోని ఉత్తమ నర్తకీమణులలో ఒకతె కావడం మాత్రమే కాక విశ్వవిఖ్యాతి పొందగల మహానటిగా రూపొందగలదనడంలో నాకు సంపూర్ణ విశ్వాస మున్నది అని ఆశీర్వదించడం స్ఫురించి డాక్టర్ రామకృష్ణ మాటలు నిక్కమైనందుకు ఆశ్చర్యపడకుండా ఉండలేకపోయాను అంతర్జాతీయ బాలల సంవత్సరంలో (1979) రాష్ట్ర బాలల అకాడెమీ నిర్వహించిన నృత్య స్పర్ధలో ఆమె ప్రథమురాలుగా గెలుపొందడమూ నాకు తెలుసు అనూరాధ నాలుగేళ్ల చిరుత ప్రాయంనాడే నాట్యంపట్ల ఆసక్తి చూపింది వేదాంతం జగన్నాథ శర్మ చింతా రాధాకృష్ణమూర్తి వెంపటి చినసత్యం శోభానాయుడు వంటి భరత కళాప్రపూర్ణులకు అంతేవాసిని అయ్యే భాగ్యం ఆమెకు కలిగింది 1976 లో గుంటూరు బాలానంద కేంద్రం 1977లో హైదరాబాద్‌లో జరిగిన 12వ అఖిలభారత సంగీత నాట్య స్పర్ధ ఆ సంవత్సరమే రాజమండ్రి కళాజ్యోతి రాష్ట్ర బాలల అకాడెమీ 1979లో అంతర్జాతీయ బాలల సంవత్సరంలో రాష్ట్ర బాలల అకాడెమీ నిర్వహించిన నృత్యపు పోటీలలో ఆమె రాష్ట్ర ప్రథమురాలుగా వచ్చింది ఆమె అభినయ ప్రతిభను గుర్తించిన ఆంధ్రప్రదేశ్ నృత్య అకాడెమీ అభినయంలో ప్రత్యేక శిక్షణ కోసం 1981లో ఎంపిక చేసింది ఆమె మండపేట వాస్తవ్యురాలు శ్రీమతి దుగ్గిరాల జగదంబ వద్ద ప్రత్యేక శిక్షణ పొందింది అనూరాధ 1978లో సంక్రాంతినాడు తొలిసారిగా మూడుగంటల సుదీర్ఘ నాట్య ప్రదర్శనం చేసి ప్రేక్షకుల మెప్పుపొందింది అప్పటి నుంచి అనుభూతితో సౌకుమార్య విశేషంతో లాలిత్య సంపదతో నృత్యం ప్రదర్శిస్తూ ప్రేక్షకులను ఓలలాడిస్తూనేవుంది కూచిపూడి ఆర్ట్ ఎకాడెమీ విద్యార్థినిగా తన నాట్యాచార్యురాలు కుమారి శోభానాయుడుతోపాటు దేశంలోని వివిధ నగరాలలో నాట్య యాత్ర జరిపింది ఎన్నియాడ్‌లోను ప్రతిష్ఠాకరమైన ప్రదర్శనలు జరిపింది శ్రీకృష్ణ పారిజాతంలో ఆమె నిర్వహించిన నారదపాత్ర కన్నుల పండువు కూచిపూడిలో సిద్ధహస్తురాలయిన ఆమె భరతనాట్య పద్ధతిలోను పాండిత్యం సంపాదించి స్వాతి తిరునాళ్ భావయామి రఘురామం కీర్తనను అత్యద్భుతంగా అభినయించింది ఎన్నో గొప్ప పదవులను త్రోసిపుచ్చి కూచిపూడి నాట్య వ్యాప్తి కోసం జీవితాన్నే మీదుకట్టిన నృత్య చూడామణి కుమారి శోభానాయుడు మంచి మనసు, ఆశీస్సు అనూరాధ ఇంత త్వరిత గతిని నాట్యరంగంలో ఘన విజయాలు సాధించడానికి కారణం ఇకమీద ఆమె విశ్వవిఖ్యాతి గడించగలదనడంలో సందేహం లేదు త్యాగరాజ గానసభలో ఆనాడు అనూరాధ అభినయ ప్రతిభకు ముగ్ధులు కానివారుండరు ఆమె అభినయించిన అష్టపది రానే హరిమిహ విహిత విలాసం నారాయణతీర్థుల వ్యత్యస్త పాదారవింద తరంగం అన్నమాచార్యుల కులుకక నడవరో కొమ్మలార కీర్తన ధర్మపురి సుబ్బారావుగారి పరులన్న మాట నమ్మవద్దు ప్రాణనాయకా జావళి దశావతారాలు తిల్లానా — ఒక్కటేమిటి అన్నిరసకందాయాలే ముఖ్యంగా తిల్లానా గొప్పగా ఉంది తిల్లానా పదం తరానా అనే హిందీ పద తద్భవం రాగస్వరకల్పన అని అర్థం కూచిపూడి సంప్రదాయంలో అత్యంత సుందరమైన హస్త పాద విన్యాసాలకు సుమధుర రాగస్వరకల్పనకు పరాకాష్ఠ అయిన ఈ తిల్లానను సుకుమారి అయిన అనూరాధ అభినయించి అలసిపోయిందేమో అనుకున్నాను తిల్లానాలో నర్తకికి మాత్రమే కాదు పక్క వాద్యకారులకు నట్టువాంగకర్తకు ప్రేక్షకులకు కూడ ఊపిరాడదు దాని సత్వరగతి అలాంటిది ఇది కదిలే అందం ఎగురిడే అందం దాని గతిని అందుకోడానికి ప్రేక్షకుడు చాలా జాగరూకుడుగా ఉండాలి కూచిపూడి పళ్లెం నృత్యం అంత గొప్పదనుకోను రాజస్థానీయ గుజరాతీలు, పళ్లెం మీద అడుగులు వేస్తూ తల మీద ఐదారు కలశాలు రెండు అరచేతుల మీద మూడు నాలుగు కలశాలు పెట్టుకొని అభినయిస్తారు డాక్టరు నటరాజ రామకృష్ణ అన్నట్లు కూచిపూడి విశిష్టత ఇతర నృత్యాల కన్నా దానిని భిన్నగా చేసే లక్షణం లాలిత్యం అది అనూరాధకు పూర్తిగా అబ్బింది కుమారి అనూరాధకు మహోజ్జ్వల భవిష్యత్తు ఉంది ఆమెకూ ఆమె నృత్య వికాసానికి దోహదం చేస్తున్న ఆమె జనకులు శ్రీ లక్ష్మీనారాయణను ఆమె జననిని మనసారా అభినందిస్తున్నాను అనూరాధ సోనాల్ మాన్‌సింగ్‌లాగ సకల నృత్య రీతులలోను నిపుణురాలు కావాలని కోరుకుంటున్నాను

కుమారి జొన్నలగడ్డ అనూరాధ
(వ్యత్యస్త పాదారవింద)



ఉపశ్రుతి


త్రిలింగదేశం అంటే ఏమిటి బాబూ ? —అనడిగారు పంతులుగారు మూడు లింగాలు— స్త్రీలింగం, పుంలింగం నపుంసకలింగం— ఉండే దేశమండీ— అన్నాడు విద్యార్థి. కొత్త నిర్వచన మిచ్చావోయ్—అన్నారు పంతులుగారు. మెడికల్ జ్యూరిస్‌ప్రూడెన్స్‌లో వ్రాశారండి ఆంధ్రప్రదేశ్‌లో కొజ్జాల సంఖ్య ఎక్కువని — అన్నాడు విద్యార్థి. పంతులుగారు ఏమంటారు పాపం ! ★

భారతి

సాహిత్య
మాసపత్రిక

తెనుగువారి
సంస్కృతికి
ప్రతిబింబం

విడి పత్రిక: రూ. 4/-



అవీ ఇవీ అన్నీ

ప్రియం వెంకటేశం శుభచరిత రాగమాలిక

కలియుగ అధినాయకుడైన శ్రీ వెంకటేశ్వరుని జీవిత చరిత్రను శుభచరిత రాగమాలికగా మానవతా ఆర్ట్సు వారు మనోజ్ఞా ఫిలింస్ పేరిట 'ప్రియం వెంకటేశం' కేసెట్ విడుదల చేశారు.

ఓంకార నాదంతో మొదలై 'ఓం నారాయణాయ విద్మహే–వాసుదేవాయ ధీమహి–' అంటూ నారాయణ మంత్రంతో కేసెట్ ప్రారంభమవుతుంది.

'వైకుంఠవాసుడె–శ్రీ తిరుమలేశుడు' అనే పాట కూర్పు, 'ద్వాపరి యుగమున కోరిక తీరక' పాట 'నల్లనయ్య చల్లనయ్య' పాట చాలా బాగున్నాయి సాహిత్యం, సంగీతం రెండు సమపాళ్లలో విరిసిన మరోపాట 'అంత విభుని చేరె సిరి ముదము తోడ' అన్నది

శ్రీ ఎం ఎస్. మణి సమర్పణలో (శ్రీ ఎం. ఆర్ రాజాజీ రచన) వెలువరించిన ఈ రాగమాలికకు డా॥ భరద్వాజ సంగీతం సమకూర్చగా శ్రీమతి స్వయంప్రభ, శ్రీమతి సుధా భరద్వాజ, శ్రీ గోపి, శ్రీ షహీద్‌బాబు, శ్రీ అమరేంద్ర గానం చేశారు

చిత్రశిల్పి శ్రీ కళాభాస్కర్, శబ్దగ్రాహకులు శ్రీ ఆనంద్, శ్రీ సుధాకర్ సౌజన్యంతో, శ్రీ సౌమిత్రి, శ్రీ శివ, శ్రీ వీరగణేష్‌ల నిర్మాణ నిర్వహణలో వెలువరించిన 'శ్రీ ప్రియం వెంకటేశం రాగమాలిక' కేసెట్ భక్తులకి వీనుల విందే

ప్రియం ఏసుచరితం మధురరాగ ప్రవంతి

ఏసుక్రీస్తు చరిత్రను కూడా గేయ రూపంలో కేసెట్‌గా వెలువరించారు పై సంస్థ వారు 'కరుణామయుని పవిత్రగాథ' అన్నచరణం 'కడలి అంచుసనుమించి', తన దైవం పిలుపులో' అన్న చరణాల సంగీతం, సాహిత్యాలు చక్కగా ఉన్నాయి.

మానవతా ఆర్ట్సువారి మనోజ్ఞా ఫిలింస్ సమర్పించిన 'ప్రియం ఏసుచరితం' కేసెట్‌కు శ్రీ ఎం. ఆర్. రాజాజీ రచన చేయగా శ్రీమతి ఆర్. జి. బిల్‌మోరియా, శ్రీమతి కె స్వయంప్రభ గానం చేశారు. శ్రీ ఎం. వినాయక్‌కుమార్ సంగీతం సమకూర్చారు.



ఇటీవల ఏలూరులోని ప్రముఖ సాంస్కృతిక సంస్థ 'ఎఫా' (ఎలైట్‌ఫోరం ఆఫ్ ఫైన్ ఆర్ట్స్) వారు నిర్వహించిన కార్యక్రమంలో మేజిక్ ప్రదర్శిస్తున్న ప్రొఫెసర్ బి. వి పట్టాభిరామ్

"నర్తనశాల" ఆవిష్కరణ

సుప్రసిద్ధ కవి డా॥ వక్కలంక లక్ష్మీపతి రావు రచించిన "నర్తనశాల" అనే రూపకాన్ని విశాఖనగర మేయర్ ఎన్ ఎస్ ఎన్ రెడ్డి ఇటీవల ఆవిష్కరించారు


విశాఖ సారస్వత వేదిక ఆధ్వర్యంలో శ్రీకృష్ణాశ్రమంలో జరిగిన సాహితీ కార్యక్రమానికి ఆచార్య దివాకర్ల రామమూర్తి అధ్యక్షత వహించారు. కవిగారు తన నర్తనశాలను శ్రీ గణపతిరాజు అచ్యుతరామరాజుగారికి అంకితం చేశారు సభకు ముఖ్య అతిథిగా ప్రాచార్య డా॥ ఎస్ వి. జోగారావు విచ్చేశారు శ్రీయుతులు కొండముది శ్రీరామచంద్రమూర్తి, వెలిచేటి సుబ్రహ్మణ్యం, రంగాభట్ల గున్నేశ్వర శర్మ, టి సత్యనారాయణ, సి సీతారామమూర్తి నర్తనశాల రచనా విశిష్టతను ప్రశంసిస్తూ ప్రసంగించారు


వీరభారతాది మహాకావ్యాలు రచించి, విమర్శకుడుగా, పరిశోధకుడుగా పేరొందిన కొనసీమ కోకిల డా॥ లక్ష్మీపతిరావుగారిని విశాఖ నగర సాహితీ మహాసంస్థలు "సాహిత్య కళా సాగర" బిరుదముతో సత్కరించాయి శ్రీ పాటిలు తిమ్మారెడ్డి వందన సమర్పణ చేశారు ★

Printed and Published by S Nageswara Rao at the Andhra Patrika Press, Mallikarjuna Rao Street, Gandhinagar, Vijayawada-3, Editor S Radhakrishna

అసలైన తెలుపు ఏమిటో... ప్రపంచానికి చూపండి

డెట్





ఉత్తమం... ఉత్తమం... తెలుపులో సర్వోత్తమం!

డెట్ మీకు అందిస్తుంది ఎంతో ఎక్కువ దీని క్రొత్త రేపర్ ఎంతో అందమైనది. ఆకర్షణీయమైనది తీసి చూడండి, లోపల మరో ఆశ్చర్యం — ఉల్లాసకరమైన మనమోహక పరిమళం అంతేకాదు, డెట్‌లో నిండి వున్నది ఎంతో ఎక్కువ తెలుపు శక్తి మరి రండి, డెట్ ప్రపంచంలో అడుగిడండి. స్వయంగా చూడండి, అందరికీ చూపండి డెట్ తెలుపు అసలైన తెలుపు!

Shilpi DM 9A/84 Tel